సంపుటి 6, సంచిక 15

ఫిబ్రవరి 1-15, 2026

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



ఇ-కాపీ కోసం

# సుసంపన్న భారతం

## సాధికార రైతన్నలు

ఆటుపోట్లను తట్టుకొని నిలబడుతున్న వ్యవసాయ రంగం ఆత్మనిర్భర భారత్‌కు మూలస్తంభంగా ఉంది. సాధికారులైన రైతన్నలు సొంత సంపదను పెంచుకోవడమే కాదు...దేశంలో ఆహార భద్రతకు, గ్రామీణాభివృద్ధికి, ఆర్థిక సుస్థిరతకు కూడా దోహదపడుతున్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ

**ఫిబ్రవరి 11వ తేదీన ఆయన వర్ధంతి సందర్భంగా జాతి నివాళి**

# అంత్యోదయ పథ నిర్దేశకుడు

*"सर्वजन हिताय-सर्वजन सुखाय", అనే సిద్ధాంతాన్ని మొక్క వోని పట్టుదలతో జీవితం అంతా పాటించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 1916 సెప్టెంబర్ 25వ తేదీన జన్మించి 1968 ఫిబ్రవరి 11వ తేదీన మరణించారు. తన ఆలోచనలు, అంకిత భావంతో భారత రాజకీయాల్లో అనితర సాధ్యమైన ఆదర్శాలను ఆయన స్థాపించారు. ఆయన ఆచరించిన సమగ్ర మానవతావాద సిద్ధాంతం భారతదేశ సమస్యలకే కాకుండా యావత్ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు చూపింది. ఆయన కల అంత్యోదయ. సమాజంలో చిట్టచివరి వరుసలో నిలిచిన "చిట్టచివరి వ్యక్తి" పేదవులపై కూడా చిరునవ్వు వికసించడమే దేశ పురోగతికి అసలైన కొలమానం అన్నది దాని అర్థం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంత్యోదయను మరింతగా విస్తరించి సంతృప్త స్థాయి కవరేజిని ప్రతిపాదించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలకు అనుగుణంగా వరుసలో చిట్టచివరి వ్యక్తిని కూడా చేరడం, అందరికీ న్యాయం అందించడమే గత 11 సంవత్సరాలుగా సాగుతున్న ప్రయాణంలోని ప్రధానాంశం....*

> **పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని మేం ఆయనకు హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నాం. దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక తత్వవేత్త ఆయన. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతి కూడా ప్రధానమే అన్న ఆయన సిద్ధాంతమే శక్తిమంతమైన జాతిని నిర్మించే దిశగా మేం సాగిస్తున్న కృషికి స్ఫూర్తి. ఆయన త్యాగనిరతి; ప్రగతి, ఐక్యతల కోసం ఆయన పాటించిన ఆదర్శాలే మా సంఘటిత ప్రయాణంలో ఎల్లప్పుడూ మార్గదర్శక శక్తిగా ఉంటాయి.**
>
> **నరేంద్ర మోదీ**
> *ప్రధానమంత్రి*



# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 6, సంచిక 15 | ఫిబ్రవరి 1-15, 2026

## సంపాదకులు
**ధీరేంద్ర ఓఝా**
**ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,**
**పత్రికా సమాచార కార్యాలయం,**
**న్యూఢిల్లీ**

## సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
**సంతోష్ కుమార్**


సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
**పవన్ కుమార్**

## అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
**అఖిలేష్ కుమార్**
**చందన్ కుమార్ చౌదరి**

## లాంగ్వేజ్ ఎడిటర్లు
**సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)**
**రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)**
**నదీమ్ అహ్మద్ (ఉర్దూ)**

## సీనియర్ డిజైనర్
**ఫూల్ చంద్ తివారీ**


## డిజైనర్స్
**అభయ్ గుప్తా**
**సత్యమ్ సింగ్**

13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx
'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

# లోపలి పేజీల్లో...




**ముఖపత్ర కథనం**

**వ్యవసాయం, రైతు సంక్షేమం**

అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో రైతులది కీలక పాత్ర కావడం వల్ల విత్తనాల నుంచి మార్కెట్ వరకు అన్ని స్థాయిల్లోనూ వారి సంక్షేమమే ప్రభుత్వ అగ్రప్రాధాన్యంగా మారింది. అందుకే వివిధ ప్రణాళికలు, విధానాలు, కార్యక్రమాల ద్వారా విత్తనాలు వేసే సమయంలోను..దానికి ముందు, వెనుక కూడా రైతులకు ప్రభుత్వం మద్దతు అందిస్తోంది. |**14-27**

**పిఎం ప్రత్యేక వ్యాసం**




సోమనాథ్ ఆలయంపై తొలి దాడి జరిగిన 1,000వ వార్షికోత్సవం రోజున సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ప్రారంభం అవుతోంది.
|**8-11**

**పిఎం ప్రత్యేక వ్యాసం**

**కాశీ-తమిళ సంగమం: ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ శక్తిమంతమైన చిహ్నం**



కాశీ-తమిళ సంగమం, దాని సాంస్కృతిక ప్రాధాన్యంపై పిఎం మోదీ వ్యాసం చదవండి.
|**54-56**


**సంక్షిప్త సమాచారం** |**4-5**

**వ్యక్తిత్వం : తిల్కా మాఝీ**
సంతాల్ తిరుగుబాటు యోధుడు |**6**

**బ్రిక్స్ : ప్రపంచ దక్షిణ ప్రాంతానికి బలమైన వాణి**
బ్రిక్స్ 2026 వెబ్‌సైట్, థీమ్, లోగో ఆవిష్కారం |**7**

**వినాశం కాని సోమ్‌నాథ్, సుసంపన్న వారసత్వం**
సోమ్‌నాథ్‌పై ఇప్పటికీ ధ్వజం ఉన్నతంగా ఎగురుతోందంటున్న పిఎం మోదీ |**12-13**

**విధానం నుంచి ఇన్నోవేషన్ వరకు యువత నిర్ణయాత్మక భాగస్వామ్యం**
యంగ్ లీడర్స్ డయలాగ్ కార్యక్రమంలో పిఎం మోదీ ప్రసంగం |**28-29**

**భారత్‌పై ప్రపంచ సంస్థల "బుల్లిష్" ధోరణి**
వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సులో పిఎం మోదీ ప్రసంగం |**30-31**

**పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, భారత సోలార్ విప్లవం**
పథకానికి 2 సంవత్సరాలు : 20 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు |**32-33**

**"ఆత్మ నిర్భర్ భారత్" పట్టాలపై "వందే భారత్ ఎక్స్‌ప్రెస్"**
7.5 కోట్ల మంది పైగా ప్రయాణికులకు ప్రయోజనం |**34-36**

**సమతూకానికి చిహ్నం వాలీబాల్**
72వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన పిఎం మోదీ |**37**

**"పూర్వోదయ" మంత్ర చోదక శక్తి : పశ్చిమ బెంగాల్**
రూ.4,080 కోట్ల విలువ గల కానుకలు అందించిన పిఎం మోదీ |**38-39**

**ఆర్థిక రంగానికి, పర్యావరణానికి మధ్య సమతుల్యత సాధిస్తున్న అస్సాం**
కజిరంగకు ప్రత్యేక ప్రాజెక్టును ప్రారంభించిన పిఎం మోదీ |**40-41**

**యావత్ మానవాళి కోసం భగవాన్ బుద్ధుని జ్ఞాన సాధన**
పిప్రావా పవిత్ర అవశేషాల ప్రదర్శన ప్రారంభించిన పిఎం మోదీ |**42-43**

**భిన్నత్వాన్ని ప్రజాస్వామ్యానికి బలంగా మార్చుకున్న భారత్**
28వ కామన్వెల్త్ సిపిఎస్‌పిఓసిని ప్రారంభించిన పిఎం మోదీ |**44-45**

**జాతీయ స్టార్టప్ దినోత్సవ వేడుకలు**
స్టార్టప్ వ్యవస్థ సభ్యులతో పిఎం మోదీ ముఖాముఖి |**46-47**

**స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు చిహ్నం**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం |**48-49**

**శౌర్యం, సంస్కృతి స్ఫూర్తితో ప్రతిధ్వనించిన వందేమాతరం**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సంగ్రహావలోకనాలు |**50-53**

**సహకారం ద్వారా బలోపేతం అయిన భారత-జర్మనీ బంధం**
భారత్‌లో జర్మన్ చాన్సలర్ రెండు రోజుల పర్యటన |**57-58**



**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail :** response-nis@pib.gov.in, **RNI No. :** DELTEL/2020/78829

## సంపాదకీయం...

# అభివృద్ధి ప్రయాణానికి రూపం కల్పిస్తున్న "అన్నదాత"

**నమస్కారం,**

భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో రైతన్నలు చురుకైన, విశ్వసనీయ భాగస్వాములుగా మారారు. వారు జాతిని పోషించడమే కాకుండా అవసరమైనప్పుడు ప్రపంచానికి కూడా ఆహారం అందిస్తున్నారు. ప్రపంచంలో భారీ పరిమాణంలో బియ్యం, పప్పులు, పాలు, అనేక వ్యవసాయ ఉత్పత్తులు పండిస్తున్న దేశం భారత్. ఎన్నో సంవత్సరాల నిరంతర కఠోర శ్రమ, స్పష్టమైన విధాన నిర్దేశం ఫలితమే ఈ విజయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం భారత వ్యవసాయ రంగ సామర్థ్యానికి కొత్త దిశ కల్పించింది. విత్తనం నుంచి మార్కెట్ వరకు సాగుతున్న ఈ ప్రయాణంలో పలు ప్రపంచ సంక్షోభాలు, మహమ్మారులు, ప్రకృతి వైపరీత్యాలు ఎదురవుతున్నా తట్టుకుంటూ భారతదేశం నిలకడగా తన ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటూ వస్తోంది.

గత 11 సంవత్సరాలుగా వ్యవసాయ రంగం విషయంలో అనుసరిస్తున్న సమగ్ర విధానం రైతన్నను వ్యవస్థలో కీలక భాగస్వామిగా చేసింది. ఉత్పాదకత పునాదులు పటిష్ఠం చేయడానికి వీలుగా నేడు రైతన్నలకు అత్యున్నత నాణ్యత గల విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా క్రమం తప్పకుండా అందిస్తున్న ఆర్థిక సహాయం చిన్నకారు, సన్నకారు రైతులను సాధికారం చేస్తోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏర్పడే నష్టాల నుంచి రక్షణ కల్పిస్తోంది. రైతుల నష్టపోయే ముప్పును తగ్గించి వ్యవసాయంపై విశ్వాసాన్ని పెంచుతోంది.

వ్యవసాయ మౌలిక వసతుల నిధి ద్వారా వ్యవసాయ రంగానికి అవసరం అయిన కీలక వసతుల పటిష్ఠతపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. స్టోరేజి, శీతలీకరణ, ప్రాసెసింగ్ వసతులను విస్తరించడం వల్ల రైతన్నలు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు పొందుతున్నారు. నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ-నామ్) వంటి డిజిటల్ వేదికలు, వసతులు రైతులకు పారదర్శకమైన, విస్తృత మార్కెట్ అనుసంధానత కల్పిస్తున్నాయి. వీటి వల్ల దళారులపై రైతులు ఆధారపడటం తగ్గి వారు నేరుగా కొనుగోలుదార్లతో అనుసంధానం అవుతున్నారు.

వ్యవసాయాన్ని కేవలం ఒక సాంప్రదాయిక ఉపాధి వనరుగా కాకుండా గ్రామీణ సుసంపన్నతకు బలమైన పునాదిగా ప్రభుత్వం పరిగణిస్తోంది. పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ, చేపల పెంపకం, తేనెటీగల పరిశ్రమ, ప్రకృతి వ్యవసాయం వంటి అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను అందుబాటులోకి తెచ్చింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో నూతన శక్తిని నింపి, ఉపాధి అవకాశాలు పెంచింది.

వ్యవసాయ రంగం సాధికారమై, రైతుల సంపద పెరిగినప్పుడే అభివృద్ధి చెందిన భారత్ కల సాకారం అవుతుంది. వ్యవసాయదారుల కఠిన శ్రమ, స్పష్టమైన విధానాలు, టెక్నాలజీ అనుసంధానత ద్వారా భారత వ్యవసాయ రంగం సరికొత్త ఉత్సాహంతో ముందుకు కదులుతోంది. ఈ విశ్వాసం భారత స్వయం-సమృద్ధికి దోహదపడడమే కాకుండా ప్రపంచ ఆహార భద్రతలో భారతదేశ స్థానాన్ని పటిష్ఠం చేసింది.

ఫిబ్రవరి ఒకటో తేదీ రైతులను ఆర్థికంగా సాధికారం చేసే దిశలో తీసుకున్న ప్రధాన చర్యల్లో ఒకటైన పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ఏర్పాటును ప్రకటించిన 7వ వార్షికోత్సవం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 11 సంవత్సరాల వ్యవసాయ రంగ పరివర్తిత ప్రయాణం, రైతు సంక్షేమం ఈ సంచికలో ముఖపత్ర కథనంగా ప్రచురిస్తున్నాం.

వ్యక్తిత్వ విభాగంలో సంతాల్ తిరుగుబాటు యోధుడు తిల్కా మాఝీ జీవిత గాథ చదవండి. పిఎం సూర్య ఘర్ యోజనపై ప్రత్యేక కథనం; వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మైలురాళ్లు; సోమ్‌నాథ్, కాశీ-తమిళ సంగమంపై ప్రధానమంత్రి మోదీ ప్రత్యేక వ్యాసం ఈ సంచికలోని ఇతర ఆకర్షణలు.

ఫిబ్రవరి 11 అంత్యోదయ పథ నిర్దేశకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని జాతి నివాళి కవర్ పేజీ లోపలి కథనంగాను; 2026 ఫిబ్రవరి ఒకటో తేదీ భారత కోస్తా రక్షణ దళం 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కథనం కూడా ఈ సంచికలో భాగంగా ఉన్నాయి.


**మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.**



(ధీరేంద్ర ఓఝూ)

**హిందీ, ఇంగ్లీష్ తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్




### సమాచారం, ప్రజా చైతన్యానికి ఉపయోగకరమైన పత్రిక

ఇటీవల నేను ఒక గ్రంథాలయానికి వెళ్లిన సమయంలో న్యూ ఇండియా సమాచార్ పత్రిక చూశాను. అది చక్కటి సమాచారంతో కూడిన పత్రిక. మంచి సమాచారానికి, ప్రజా చైతన్యానికి ఉపయోగపడే పత్రిక ఇది. భారీ సంఖ్యలో పాఠకులను చేరుతోంది.

arunendu.k11@gmail.com

### సామాజిక పథకాల గురించి తెలుసుకునేందుకు మంచి మార్గం

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు దేశంలో అమలు జరుగుతున్న వివిధ సామాజిక సంక్షేమ పథకాల గురించి, ప్రధానమైన కార్యక్రమాల గురించి తెలుసుకునేందుకు చక్కని మాధ్యమం న్యూ ఇండియా సమాచార్ పత్రిక. ఇది ప్రజలను ప్రభుత్వంతో అనుసంధానం చేస్తుంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ కావాలన్న ప్రధానమంత్రి కల సాకారం చేయాలన్న సంకల్పాన్ని పటిష్ఠం చేస్తుంది.

**సౌరవ్ శర్మ**
sharmasourav1261@gmail.com

### సుస్పష్టమైన, ప్రణాళికాబద్ధమైన, తేలిగ్గా అర్థం చేసుకోదగిన పత్రిక

న్యూ ఇండియా సమాచార్ చక్కని సమాచారం అందించే మంచి పత్రిక. ప్రభుత్వ కార్యక్రమాలు, జాతీయ ప్రాధాన్యతలతో పౌరులను అనుసంధానం చేసేందుకు ఈ పత్రిక ప్రయత్నిస్తుంది. పత్రిక అందిస్తున్న సమాచారం సుస్పష్టంగాను, మంచి ప్రణాళికతో కూడినదిగాను, తేలిగ్గా అర్థం చేసుకోదగినదిగాను ఉంది. ఇందులో ప్రచురిస్తున్న వ్యాసాలు ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి సరళమైన భాషలో వివరిస్తున్నాయి. తొలిసారి చదివేవారు సంక్లిష్టమైన అంశాలను తేలిగ్గా అర్థం చేసుకోగలుగుతారు. జాతీయ స్థాయిలో అమలు జరుగుతున్న కార్యక్రమాల గురించి పాఠకులు చక్కని సమాచారం పొందగలుగుతారు. దేశ పురోగతి, ప్రభుత్వ సేవపై ప్రచురించే వ్యాసాలు పత్రిక లక్ష్యాన్ని స్పష్టంగా నిర్వచిస్తాయి.

**ఎ.మైలసామి**
myilsamia@gmail.com

### న్యూ ఇండియా సమాచార్ వర్ధిల్లుతుంది

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదివే అవకాశం నాకు వచ్చింది. చక్కని సమాచారం అందించిన సంచిక ఇది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చిత్రకారుడు నందాలాల్ బోస్ గురించి చక్కని వ్యాసం ప్రచురించారు. రాజ్యాంగంలోని ప్రతీ విభాగంలోనూ ఆయన చిత్రాలు గీశారన్న విషయం తెలిసి నా గుండె గర్వంతో ఉప్పొంగింది. "వందే మాతరం" రచయిత బంకిం చంద్ర ఛటర్జీపై ప్రచురించిన వ్యాసం కూడా నా హృదయాన్ని తాకింది. "సహకారం-ఆనందకరమైన సమాజ నిర్మాణం" శీర్షికతో ప్రచురించిన నివేదిక అత్యంత ప్రధానమైనది. సహకార ఉద్యమంపై ప్రచురించిన ఈ సుదీర్ఘ నివేదిక నా వంటి ఎందరో పాఠకులను చేరింది. న్యూ ఇండియా సమాచార్ ఇదే విధంగా కొనసాగాలి.

mangalprasadmaity@gmail.com

సంక్షిప్త సమాచారం

## కెవైవి ఇక రద్దు : ప్రజలకు ఎన్‌హెచ్ఏఐ పెద్ద ఊరట

భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ప్రజలకు పెద్ద ఊరట కల్పించింది. కార్లకు (కార్లు/జీప్‌లు/వ్యాన్లకు సంబంధించిన ఫాస్టాగ్) నో యువర్ వెహికల్ (కెవైవి) విధానాన్ని రద్దు చేసింది. తద్వారా పోస్ట్-యాక్టివేషన్ వేధింపులకు స్వస్తి చెప్పింది. 2026 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి జారీ చేసే ఫాస్టాగ్‌లన్నింటికీ ఇది వర్తిస్తుంది. ఇప్పటికే ఫాస్టాగ్ జారీ చేసిన కార్లకు సైతం రొటీన్‌గా జరిగే కెవైవి ఇక ఏ మాత్రం తప్పనిసరి కాదు. అయితే లూజ్ ఫాస్టాగ్‌లు, జారీలో పొరపాట్లు లేదా దుర్వినియోగం వంటి ఫిర్యాదులున్న వాటికి మాత్రం కెవైవి తప్పదు. ఇలాంటి ఫిర్యాదులేవీ లేకపోతే ప్రస్తుత ఫాస్టాగ్‌లకు కూడా కెవైవి అవసరం లేదు.

### శక్తిమంతమైన ప్రీ-యాక్టివేషన్ రక్షణలు జారీ

- **వాహన్ ఆధారిత నిర్ధారణ తప్పనిసరి:** వాహన్ డేటాబేస్‌లో వాహన వివరాలు నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు అనుమతిస్తారు.
- **యాక్టివేషన్ అనంతర నిర్ధారణ చెల్లదు:** యాక్టివేషన్ అనంతరం వాహన నిర్ధారణను అనుమతిస్తూ గతంలో ఉన్న నిబంధనను ఇప్పుడు రద్దు చేశారు.
- **అసాధారణ కేసుల్లో మాత్రమే ఆర్‌సి-ఆధారిత నిర్ధారణకు అనుమతి:** వాహన్‌లో వాహనం వివరాలు అందుబాటులో లేని కేసుల్లో మాత్రం ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులు అందుకు పూర్తి బాధ్యత వహిస్తూ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సి) ఆధారంగా వివరాలను నిర్ధారించవచ్చు.
- **ఆన్‌లైన్ ఫాస్టాగ్‌లకు కూడా వర్తింపు:** ఆన్‌లైన్ చానెళ్ల ద్వారా విక్రయించే ఫాస్టాగ్‌లను కూడా బ్యాంకులు వాహన నిర్ధారణ చేసిన తర్వాత మాత్రమే యాక్టివేట్ చేస్తారు.




## భారత జనగణన 2027 గృహాల నమోదుకు ముందు స్వయం ఎన్యూమరేషన్

భారతదేశ జనాభా లెక్కల సేకరణ 2027 గతంలో జరిగిన జనగణన కన్నా అనేక రకాలుగా భిన్నంగా ఉంటుంది. తొలి దశ జనగణనకు నోటిఫికేషన్ ఇప్పటికే జారీ చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో హౌస్ లిస్టింగ్ చేస్తారు. 2026 ఏప్రిల్ 1 నుంచి 2026 సెప్టెంబర్ 30 తేదీల మధ్య కాలంలో 30 రోజుల పాటు ఇంటి లిస్టింగ్ చేస్తారు. ప్రతీ రాష్ట్రానికి, కేంద్రపాలిత ప్రాంతానికి జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఇంటి లిస్టింగ్ కన్నా 15 రోజుల ముందు నుంచి సెల్ఫ్-ఎన్యూమరేషన్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దేశ చరిత్రలో సెల్ఫ్-ఎన్యూమరేషన్ సదుపాయం కల్పించడం ఇదే ప్రథమం. ఈ సమయంలో పౌరులు తమ కుటుంబ వివరాలు నిర్దేశిత డిజిటల్ వేదికపై నమోదు చేయాల్సి ఉంటుంది. ఇది ఎన్యూమరేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. డిజిటల్‌గా ఎన్యూమరేషన్‌ను నిర్వహిస్తున్న తొలి సెన్సస్ కూడా దేశ చరిత్రలో ఇండియా సెన్సస్ 2027 కావడం విశేషం. డేటా సేకరణ కోసం ఒక మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తారు. తద్వారా సెన్సస్ 2027 డేటా అతి తక్కువ సమయంలోనే దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుంది. అలాగే కులానికి సంబంధించిన డేటాను ఎలక్ట్రానిక్‌గా నమోదు చేసుకునేందుకు సెన్సస్ 2027 రెండో దశలో అంటే జనాభా



గణాంకాలు సేకరించే సమయంలో అనుమతించేందుకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. సెన్సస్ 2027 దేశంలో జరుగుతున్న 16వ సెన్సస్ కాగా స్వాతంత్ర్యానంతరం జరుగుతున్న 8వ సెన్సస్.

## ఎన్‌హెచ్-544జి నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు

దేశంలో ఇంజినీరింగ్ శక్తిని, అమలులో సమర్థతను చాటి చెబుతూ భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఎన్‌హెచ్-544జిలో భాగంగా ఉన్న బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో నాలుగు గిన్నిస్ రికార్డులు నమోదు చేసింది. ఎన్‌హెచ్ఏఐకి ఇది పెద్ద విజయం.

ఇంతకు ముందు భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఇంజనీరింగ్ శక్తిని, అమలులో సమర్థతను చాటి చెబుతూ ఒకటి లేదా రెండు రికార్డులు నమోదు చేసి ఉండవచ్చు గాని...6 లేన్ల జాతీయ రహదారి ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాలు చేపడుతున్న కంపెనీతో కలిసి ఒకే సారి నాలుగు ప్రపంచ రికార్డులు నెలకొల్పడం ఇదే ప్రథమం.

ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తి సమీపంలో ఎన్‌హెచ్ఏఐ 2026 జనవరి 6వ తేదీన రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులు నెలకొల్పింది. అందులో మొదటిది 28.89 లేన్ కిలోమీటర్లు లేదా 9.63 కిలోమీటర్ల నిడివి గల 3 లేన్ల వెడల్పు రోడ్డును 24 గంటల్లో నిర్మించడం ద్వారా సుదీర్ఘ బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం రికార్డును నెలకొల్పింది. అలాగే 10,655 మెట్రిక్ టన్నుల కాంక్రీట్‌ను విరామం లేకుండా 24 గంటల పాటు పోయడం ద్వారా అత్యధిక పరిమాణంలో బిటుమినస్ కాంక్రీట్ వినియోగం రికార్డు రెండోది.

ఆ తర్వాత 2026 జనవరి 11వ తేదీన మరో రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులు నమోదు చేశారు. ఎలాంటి విరామం లేకుండా 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్ వినియోగం రికార్డు ఇందులో ఒకటి. అలాగే విరామం లేకుండా 156 లేన్ కిలోమీటర్లు లేదా 52 కిలోమీటర్ల నిడివి గల 3 లేన్ల రోడ్డు నిర్మాణం మరో రికార్డు. దీన్ని సాధించడం ద్వారా గతంలో నమోదు చేసిన 84.4 లేన్ కిలోమీటర్లు లేదా 42.2 కిలోమీటర్ల నిడివి గల 2 లేన్ల వెడల్పు గల రోడ్డు నిర్మాణం రికార్డును బ్రేక్ చేసింది. బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో ప్యాకేజీ-2, ప్యాకేజీ- 3 కింద ఈ రికార్డు విజయాలు సాధించారు.

- 24 గంటల్లో 28.89 లేన్ కిలోమీటర్ల నిడివిలో నిరంతరాయంగా బిటుమినస్ కాంక్రీట్ వేసిన రికార్డు
- 24 గంటల్లో అత్యధిక పరిమాణంలో 10,655 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్ వినియోగం రికార్డు
- రికార్డు స్థాయిలో 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్ వినియోగించి రోడ్డు నిర్మించిన రికార్డు
- 156 లేన్ కిలోమీటర్ల నిరంతర రోడ్డు నిర్మాణం రికార్డు



## స్వదేశీ దర్శన్ పథకం: దశాబ్ద కాలంలో 110కి పైగా ప్రాజెక్టుల అభివృద్ధి

"అనేక మంది ప్రజల జీవితాలను సుసంపన్నం చేయగల సామర్థ్యం పర్యాటక రంగానికి ఉంది. ఇంక్రెడిబుల్ ఇండియా అనుభవాన్ని మరింత ఎక్కువ మంది ప్రజలు ఆస్వాదించేందుకు వీలుగా భారత పర్యాటక రంగ మౌలిక వసతులను కేంద్ర ప్రభుత్వం నిరంతరం మెరుగుపరుస్తూనే ఉంటుంది." గత దశాబ్ద కాలంగా పర్యాటక రంగం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటిస్తున్న నిబద్ధత ఫలితంగా స్వదేశీ దర్శన్, స్వదేశీ దర్శన్ 2.0 కింద రామాయణ, బౌద్ధ, కోస్తా, గిరిజన సర్క్యూట్లు సహా దేశంలోని వివిధ థీమాటిక్ సర్క్యూట్లలో 110 ప్రాజెక్టులు అభివృద్ధి చేశారు.



**2024 సంవత్సరంలో**
**2.057**
**కోట్ల మంది అంతర్జాతీయ పర్యాటకులను భారత్ ఆకర్షించింది. రూ.2.93 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆర్జించింది.**

## నాణ్యమైన ప్రజారోగ్య సంరక్షణలో పెద్ద అడుగు




కేంద్ర ప్రభుత్వం దేశంలో ఆరోగ్య సంరక్షణ సేవలను నిరంతరం మెరుగుపరుస్తోంది. ఇందులో భాగంగా ఆరోగ్య కేంద్రాలను విస్తరించడమే కాదు...వాటికి ఆధునిక పరికరాలు, అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తూనే ఉంది. ఫలితంగా 2025 డిసెంబర్ 31 నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 50,373 ప్రజారోగ్య కేంద్రాలకు నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యుఏఎస్) సర్టిఫికెట్లు జారీ చేశారు. నాణ్యత, భద్రత, రోగుల ప్రాధాన్య ఆరోగ్య సంరక్షణ సేవలందించడంపై ప్రభుత్వానికి గల చెక్కు చెదరని కట్టుబాటుకు ఇది నిదర్శనం. 2015 సంవత్సరంలో ఎన్‌క్యుఏఎస్ కార్యక్రమం ప్రారంభమయ్యే నాటికి ఈ సర్టిఫికెట్ గల ఆరోగ్య కేంద్రాల సంఖ్య కేవలం 10 ఉండగా 2025 డిసెంబర్ నాటికి వాటి సంఖ్య 50,373కి చేరింది. ఒక్క దశాబ్ది కాలంలోనే ఎంత వేగవంతమైన పురోగతి చోటు చేసుకుందో తెలియడానికి ఇదే నిదర్శనం. వాటిలో 48,663 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలుండగా 1,710 సెకండరీ కేర్ కేంద్రాలున్నాయి.





# సంతాల్ తిరుగుబాటు యోధుడు

***1857 తిరుగుబాటు కన్నా 80 సంవత్సరాల ముందుగానే సంతాల్ గిరిజన నాయకుడు తిల్కా మాఝీ కేవలం విల్లులు, బాణాలతో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడు. ఆయన గిరిజన ప్రజలను ఒక సైన్యంగా సంఘటితపరిచి 1784లో ప్రఖ్యాతమైన సంతాల్ తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. తన తెగ ప్రజలతో కలిసి బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ ఖజానాపై దాడి చేశాడు. అందుకు ఆయనను ఉరి తీశారు. ఆయన బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాటంలో అసాధారణ సాహసం ప్రదర్శించడమే కాదు...స్వాతంత్ర్యం కోసం పోరాడేలా జాతి యావత్తుకు స్ఫూర్తిని అందించాడు.***

**జననం : ఫిబ్రవరి 11, 1750 | మరణం : జనవరి 13, 1785**

భారతదేశ గతం, వర్తమానం, భవిష్యత్తు మూడూ గిరిజన తెగలు లేకుండా సంపూర్ణం కావు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రతీ అడుగు, దేశ చరిత్రలో ప్రతీ పుట గిరిజనుల సాహస గాథలతో నిండి ఉన్నాయి. అలాంటి అసమాన యోధుల్లో ఒకరు తిల్కా మాఝీ. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ దురాగతాలకు వ్యతిరేకంగా ఆయన పోరాడాడు. విదేశీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఢంకా మోగించాడు. బ్రిటిషర్లపై తిరుగుబాటు అనే స్వరమే వినిపించని రోజుల్లో ఆయన ఇదంతా చేశాడు. 1857 తిరుగుబాటు కన్నా చాలా ముందుగానే అంటే 1784లో ఆయన నాయకత్వంలోనే "దామిన్ సత్యాగ్రహం" జరిగింది. బ్రిటిషర్లు వీలైన అన్ని మార్గాల్లోనూ తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ భరతమాతను సంకెళ్లలో చెరబడుతున్న రోజుల్లోనే ఈ తరహా తిరుగుబాటు చోటు చేసుకోవడం విశేషం.

1750 ఫిబ్రవరి 11వ తేదీన బిహార్‌లోని భాగల్పూర్ జిల్లాకు చెందిన సుల్తాన్‌గంజ్‌లో సంతాల్ కుటుంబంలో జన్మించిన తిల్కా మాఝీ బ్రిటిష్ పాలకులకు అనేక ఇబ్బందులు కల్పించడమే కాదు...వారికి కంటి మీద కునుకు లేకుండా చేశారు. మాఝీ అసలు పేరు జబ్రా పహాడియా. బ్రిటిషర్లే ఆయనకు "తిల్కా" అని నామకరణం చేశారని చెబుతూ ఉంటారు. ఒక సందర్భంలో బ్రిటిష్ అధికారి ఒకరు ఎర్రగా, అత్యంత రౌద్రంగా ఉన్న మాఝీ కళ్లు చూశాడట. పహాడియా భాషలో "తిల్కా" అంటే ఎర్రని కళ్లతో, కోపంగా కనిపించే వ్యక్తి అని అర్థం. ఆ రకంగా అభియోగపత్రాల్లో ఇదే ఆయన గుర్తింపుగా మారింది. తదుపరి దశలో "తిల్కా" పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. బ్రిటిషర్ల పాలనకు వ్యతిరేకంగా తిరుగులేని సుదీర్ఘ పోరాటం సాగించిన తిల్కా మాఝీ ఎన్నడూ వారికి లొంగిపోలేదు. ఎన్నడూ వారికి తల వంచడం గాని, భయపడడం గాని చేయలేదు. ఆయన బ్రిటిషర్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు పిలుపు ఇవ్వడమే కాదు...వడ్డీ వ్యాపారులు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రచారోద్యమం నిర్వహించారు. 1778లో పహాడియాలతో కలిసి ఆయన రామ్‌గఢ్ శిబిరాన్ని బ్రిటిషర్ల చెర నుంచి విముక్తం చేశారు. 1784లో రాజ్‌మహల్ మెజిస్ట్రేట్ క్లెవ్‌లాండ్‌ను హత్య చేశారు. అప్పటి నుంచి బ్రిటిషర్లు ఆయన కోసం నిరంతరాయంగా వేటాడి చిట్టచివరికి అరెస్టు చేయగలిగారు. అరెస్టు అనంతరం ఒక గుర్రానికి కట్టి ఆయనను భాగల్పూర్ వరకు ఈడ్చుకు వెళ్లారు. 1785 జనవరి 13వ తేదీన భాగల్పూర్ నగరంలోని ఒక పెద్ద కూడలిలో మర్రిచెట్టుకి వేలాడదీసి ఉరి వేశారు. ఈ కారణంగానే తిల్కా మాఝీని కూడా స్వాతంత్ర్య యోధుడుగా గుర్తించారు. ఆయనకు గుర్తుగానే భాగల్పూర్ విశ్వవిద్యాలయానికి తిల్కా మాఝీ భాగల్పూర్ విశ్వవిద్యాలయంగా పేరు పెట్టారు. ప్రఖ్యాత బెంగాలీ రచయిత్రి మహాశ్వేతా దేవి ఆయన జీవితం, తిరుగుబాటు ఆధారంగా "షల్గిరెర్ డకే" పేరిట ఒక నవల రాశారు. ఆ తర్వాత దాని హిందీ అనువాదం "షల్గిరా కీ పుకార్ పర్" పేరిట ప్రచురితమయింది. 2023 అక్టోబర్ 29వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో తిల్కా మాఝీని గుర్తు చేశారు. భారతదేశానికి ఎందరో గిరిజన యోధుల వారసత్వం ఉన్నదని ఆయన అన్నారు. ఈ భారత భూభాగం నుంచే తిల్కా మాఝీ వంటి వారు అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటానికి ఎలుగెత్తి పిలుపు ఇచ్చారన్నారు. 2025 ఫిబ్రవరి 24వ తేదీన బిహార్‌లోని భాగల్పూర్‌లో అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ఈ భూమికి వికసిత్ భారత్ పట్ల విశ్వాసం, వారసత్వం, సామర్థ్యం ఉన్నదని ఆయన చెప్పారు. ఇది తిల్కా మాఝీ ప్రాణత్యాగం చేసిన ప్రదేశం మాత్రమే కాదు..సిల్క్ సిటీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తిల్కా మాఝీకి గౌరవ నివాళి అర్పించారు.

BRICS
INDIA 2026

# బ్రిక్స్

## ప్రపంచ దక్షిణ ప్రాంత బలమైన స్వరం

**భారత్ అధ్యక్షతన బ్రిక్స్ 2026**

*జి-20 వంటి ప్రభావవంతమైన సంస్థలు కావచ్చు లేదా 2026 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఇంటర్నేషనల్ ఐడియా) చైర్మన్ పదవి కావచ్చు...గత దశాబ్ద కాలంగా ప్రపంచంలో తన స్థానాన్ని భారత్ పటిష్ఠం చేసుకుంది. ఇప్పుడు భారత కిరీటంలో మరో కలికి తురాయి చేరబోతోంది. 2026 సంవత్సరంలో బ్రిక్స్ సదస్సుకు భారత్ అధ్యక్షత వహించబోతోంది. ఈ నేపథ్యంలో విదేశీ ప్రతినిధుల సమక్షంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ "బ్రిక్స్ 2026" వెబ్‌సైట్, థీమ్, లోగోను విడుదల చేశారు.*

జి–20 వంటి ప్రభావవంతమైన సంస్థలు కావచ్చు లేదా 2026 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఇంటర్నేషనల్ ఐడియా) చైర్మన్ పదవి కావచ్చు...గత దశాబ్ది కాలంగా ప్రపంచంలో తన స్థానాన్ని భారత్ పటిష్ఠం చేసుకుంది. ఇప్పుడు భారత కిరీటంలో మరో కలికి తురాయి చేరబోతోంది. 2026 సంవత్సరంలో బ్రిక్స్ సదస్సుకు భారత్ అధ్యక్షత వహించబోతోంది. ఈ నేపథ్యంలో విదేశీ ప్రతినిధుల సమక్షంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ "బ్రిక్స్ 2026" వెబ్‌సైట్, థీమ్, లోగోను విడుదల చేశారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక, అభివృద్ధి సంబంధిత అంశాల కీలక సహకార వేదిక బ్రిక్స్. ప్రపంచ దక్షిణ ప్రాంతానికి చెందిన సంఘటిత స్వరాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది. ప్రపంచ జనాభాలో సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్ ప్రపంచ జిడిపిలో 40% వాటా అందిస్తోంది. "స్థితిస్థాపకత, ఇన్నోవేషన్, సహకారం, సుస్థిరత" భారతదేశం నాయకత్వంలో నిర్వహించబోతున్న బ్రిక్స్ 2026 ప్రధాన థీమ్. బ్రిక్స్ 2026 అధికారిక వెబ్‌సైట్ btovd2026.gov.inను విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ జనవరి 13వ తేదీన ప్రారంభించారు. ప్రపంచ దక్షిణ ప్రాంత సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సదస్సు దృష్టి సారిస్తుంది. ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించని వైఖరి, బాధ్యతాయుతమైన ఏఐ ఇన్నోవేషన్ వంటి అంశాలపై ఈ సదస్సులో విస్తృత చర్చలు జరుగుతాయి. ప్రపంచంలోని 11 ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థలను బ్రిక్స్ ఒకే వేదిక పైకి తెస్తుంది. బ్రిక్స్ వ్యవస్థాపక దేశాల్లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా కాగా సౌదీ అరేబియా, యుఏఇ, ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియాలను కొత్తగా చేర్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకంలో భారత్ "మానవత ప్రథమం", "ప్రజలే ప్రధానం" వైఖరితో బ్రిక్స్ సారథ్యాన్ని చేపడుతోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ చెప్పారు. బ్రిక్స్ దేశాల మధ్య సహకారంతోనే ఉమ్మడి సవాళ్లను సమతూకంగా, సమ్మిళితంగా ఎదుర్కొనడం సాధ్యం అనే విశ్వాసాన్ని ఈ ఏడాది సదస్సు థీమ్ ప్రతిబింబిస్తుంది. అందరి ప్రయోజనం కోసం సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడం, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడం, సుస్థిర అభివృద్ధికి భరోసా ఇవ్వడం వంటి అంశాల ప్రాధాన్యతను ఈ థీమ్ ప్రధానంగా నొక్కి చెబుతుంది.


### బ్రిక్స్ 4 మూల స్తంభాలు

- **స్థితి స్థాపకత:** ప్రపంచ సరఫరా వ్యవస్థ, ఆరోగ్యం, వాతావరణ రిస్కుల పరిష్కారానికి సామర్థ్యాలు బలోపేతం చేయడం
- **ఇన్నోవేషన్:** సర్వీస్ డెలివరీ, అభివృద్ధి కోసం డిపిఐ, ఫిన్‌టెక్, ఏఐ, మేధో భాగస్వామ్యానికి ప్రోత్సాహం
- **సహకారం:** పాలసీ, ఫైనాన్స్, వాణిజ్యం, పాలనా సంస్కరణలు, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై బ్రిక్స్ దేశాల మధ్య సమన్వయం పటిష్ఠత
- **సుస్థిరత:** వాతావరణ సమస్యల, గ్రీన్ ఫైనాన్స్, ఇంధన పరివర్తన, సుస్థిరాభివృద్ధిని వేగవంతం చేయడం



# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

## 1,000 సంవత్సరాల చెక్కు చెదరని విశ్వాసం (1026-2026)



నరేంద్ర మోదీ
*ప్రధానమంత్రి*

*సోమనాథ దేవాలయంపై తొలి దాడి జరిగి 2026 సంవత్సరం నాటికి 1000 సంవత్సరాలు పూర్తవుతోంది. శతాబ్దాలుగా అనేక దాడులు జరిగినా తట్టుకుని నిలిచిన అచంచలమైన భారతీయ స్ఫూర్తికి నిలువెత్తు చిహ్నం సోమనాథ దేవాలయం. సోమనాథ కేవలం ఒక దేవాలయ గాథ కాదు... జాతి సంస్కృతి, నాగరికతను కాపాడుకునేందుకు పోరాడిన పలువురు భరతమాత పుత్రులు, పుత్రికల అసమాన  సాహస గాథ. సోమనాథ దేవాలయంపై 1026 సంవత్సరంలో జరిగిన తొలి దాడికి 1000 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలోనే 1951 సంవత్సరంలో అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో  పునర్నిర్మించిన సోమనాథ దేవాలయ ప్రారంభోత్సవ 75వ వార్షికోత్సవ వేడుకలు కూడా మనం నిర్వహించుకోవడం విశేషం. ఈ సందర్భాలను పురస్కరించుకుని ఈ జనవరిలో సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్ (సోమనాథ ఆత్మగౌరవ వేడుక) ప్రారంభించుకున్నాం. ఈ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ప్రత్యేక వ్యాసం ఇక్కడ ప్రచురిస్తున్నాం.*

సోమనాథ్...ఆ పేరు వింటేనే చాలు మన హృదయాలు, మనసు గర్వంతో ఉప్పొంగుతాయి. భారతదేశ ఆత్మకు శాశ్వత ప్రకటన ఇది. ఈ భారీ దేవాలయం పశ్చిమ కోస్తాలోని గుజరాత్‌లో ప్రభాస్ పటాన్ అనే ప్రాంతంలో ఉంది. ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలను ప్రస్తావిస్తుంది. ఆ స్తోత్రం "सौराष्ट्रे सोमनाथं च..", అంటూ ప్రారంభం అవుతుంది. తొలి జ్యోతిర్లింగంగా సోమ్‌నాథ్‌కు గల ఆధ్యాత్మిక, నాగరిక ప్రాధాన్యతకు ఇది చిహ్నం. సోమనాథ్ జ్యోతిర్లింగం గురించి ఈ విధమైన ప్రశస్తి ఉంది.

**सोमलिङ्गं नरो दृष्ट्वा सर्वपापैः प्रमुच्यते।
लभते फलं मनोवाञ्छितं मृतः स्वर्गं समाश्रयेत्॥**

సోమనాథ దేవాలయానికి 2026 సంవత్సరం అత్యంత విశిష్టమైనది. మహిమాన్వితమైన ఈ దేవాలయంపై ముష్కరుల తొలి దాడి జరిగి 1,000 సంవత్సరాలు పూర్తవుతోంది. భారతీయ విశ్వాసం, నాగరికత చిహ్నం అయిన ఈ దేవాలయాన్ని విధ్వంసం చేయాలన్న లక్ష్యంతో 1026 సంవత్సరంలో ఘజనీ మహమ్మద్ దీనిపై దౌర్జన్యకరంగా, పాశవికమైన దాడి చేశాడు.

ఆ దాడి జరిగి 1,000 సంవత్సరాలైనప్పటికీ సోమనాథ వైభవాన్ని పునరుద్ధరించేందుకు జరిగిన అనేక ప్రయత్నాల ఫలితంగా ఆ మహిమాన్విత ఆలయం నేటికీ సమున్నతంగా నిలిచి ఉంది. అలాగే దేవాలయ పునర్నిర్మాణం జరిగిన 75వ సంవత్సరం కావడం కూడా

> సోమనాథ శివలింగాన్ని చూస్తే చాలు...మనిషి తాను చేసిన పాపాల నుంచి విముక్తి పొందుతాడు. న్యాయబద్ధమైన ఆకాంక్షలు తీరుతాయి. మరణానంతరం స్వర్గప్రాప్తి కలుగుతుంది.

*ప్రధానమంత్రి రాసిన వ్యాసం చదవడం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి*



*సోమనాథ వైభవాన్ని పునరుద్ధరించేందుకు జరిగిన ఎన్నో ప్రయత్నాల మూలంగా ఈ మహిమాన్విత దేవాలయం పూర్వ వైభవంతో మనందరి కళ్ల ముందు నిలిచి ఉంది. అలాంటి ప్రధాన ఘట్టాల్లో ఒకటి 2026 సంవత్సరం నాటికి ఈ దేవాలయ పునరుద్ధరణ 75వ వార్షికోత్సవం. పునర్నిర్మించిన ఈ ఆలయ ద్వారాలు 1951 మే 11వ తేదీన వైభవంగా జరిగిన ఒక కార్యక్రమంలో అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.*

2026 సంవత్సర ప్రత్యేకం. 1951 సంవత్సరంలో మే 11వ తేదీన జరిగిన ఒక కార్యక్రమంలో పునర్నిర్మించిన ఈ దేవాలయ ద్వారాలను అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

1026 సంవత్సరంలో అంటే వెయ్యి సంవత్సరాల క్రితం జరిగిన తొలి దాడిలో నగర ప్రజలపై ముష్కరులు చేసిన దౌర్జన్యకాండ, దేవాలయానికి చేసిన విధ్వంసం అన్నీ చారిత్రక గ్రంథాల్లో విపులంగా వివరించారు. ఆ సంఘటనలు చదివినప్పుడల్లా మన హృదయాల్లో ప్రకంపనలు ఏర్పడతాయి. నాటి విషాదం, క్రూరత్వం ప్రతీ ఒక్క వాక్యంలోనూ ప్రతిబింబిస్తాయి. ఆ విషాదం కాలంతో పాటు చెరిగిపోకుండా మన మనసులపై చిరస్థాయిగా నిలిచి ఉంది. భారతదేశం పైన, ప్రజల పైన దాని ప్రభావం ఎంతగా ఉందో మనం ఊహించుకోవచ్చు. సోమనాథ్‌కు అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. పైగా ఆ దేవాలయం కోస్తా తీరంలో ఉన్నందు వల్ల సమాజానికి ఆర్థిక శక్తిగా కూడా అది నిలిచింది. సముద్ర వ్యాపారులు, నావికులు ఈ దేవాలయ వైభవ కథనాలను సుదూర ప్రాంతాలకు వ్యాపింపచేసి విస్తృత ప్రచారం కల్పించారు.

అవును, ముష్కరుల దాడి జరిగిన వేల సంవత్సరాల తర్వాత కూడా సోమనాథ ఆలయ కథనం ఒక విధ్వంస చరిత్రగా కాకుండా కోట్లాది మంది భరతమాత ముద్దు బిడ్డల అనిర్వచనీయమైన సాహసానికి గుర్తుగా నిలిచి ఉండడం పట్ల నేను గర్వపడుతున్నానని ఎలాంటి సంకోచం లేకుండా చాటి చెప్పగలుగుతున్నాను.

వెయ్యి సంవత్సరాల క్రితం అంటే 1026 సంవత్సరంలో మధ్యయుగ కాలం నాటి ఈ పాశవిక దాడి తదుపరి కాలంలో ముష్కరులు ఈ దేవాలయంపై పదే పదే దాడులు చేయడానికి "స్ఫూర్తి"గా నిలిచింది. మన ప్రజలను, సంస్కృతిని బానిసత్వంలోకి నెట్టడానికి ఆరంభం అది. ఈ ఆలయంపై దాడి జరిగిన ప్రతీ సారి ఆడ, మగ తేడా లేకుండా ఎందరో ఆ దాడుల నుంచి దేవాలయాన్ని రక్షించే ప్రయత్నంలో ప్రాణత్యాగాలు చేశారు. తరం తర్వాత తరం ప్రతీ సందర్భంలోనూ మన సమున్నత నాగరికత వారసులైన ప్రజలు దేవాలయాన్ని పునర్నిర్మించి దాని వైభవాన్ని పునరుజ్జీవింపచేశారు. ప్రజలందరూ సోమనాథ దేవాలయంలో పూజలు నిర్వహించుకునేందుకు ఎంతగానో పాటు పడిన అహల్యాబాయి హోల్కర్ వంటి వారు ఈ నేలపై జన్మించడం గర్వకారణం.

1890 దశకంలో స్వామి వివేకానంద సోమనాథ దేవాలయాన్ని సందర్శించారు. ఆ అనుభవం ఆయనను కదిలించివేసింది. 1897 సంవత్సరంలో చెన్నైలో జరిగిన ఒక ఉపన్యాసంలో ఆయన తన భావాలను పంచుకుంటూ "దక్షిణ భారతదేశానికి చెందిన అనేక పురాతన దేవాలయాలు, గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం వంటివి పురాతన విజ్ఞానాన్ని మనకు బోధిస్తాయి. జాతి చరిత్రపై పుస్తకాల్లో నిక్షిప్తమైన సమాచారాన్ని మించిన లోతైన అవగాహన కల్పిస్తాయి. ఈ దేవాలయాలు వందలాది దాడులను ఎదుర్కొని, వందలాది పునరుజ్జీవాలు సాధించిన తీరును వివరిస్తాయి. ఇవి నిరంతరాయంగా విధ్వంసకాండ ఎదుర్కొన్నప్పటికీ అంతే వేగంగా పునరుజ్జీవం పొంది అంతకన్నా బలంగా నిలిచాయి. శిథిలాల నుంచి పునరుజ్జీవం పొందాయి. అదే జాతీయతా ఆలోచనా దృక్పథం. జాతీయ జీవనంలోని శక్తి. దాన్ని అనుసరించినట్టయితే జీవన ప్రవాహంలో భాగస్వాములై వెలుగులు విరజిమ్ముతారు. వదిలివేసినట్టయితే మీరు మరణించినట్టే. మీరు ఆ జీవన ప్రవాహం నుంచి బయటకు వస్తే ఆ క్షణంలో మరణమే ఏకైక ఫలితం, విధ్వంసమే ఏకైక పర్యవసానం అవుతుంది" అన్నారు.

స్వాతంత్ర్యానంతరం సోమనాథ దేవాలయ పునర్నిర్మాణ బాధ్యత సమర్థుడైన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేతుల్లోకి వెళ్లింది. 1947 సంవత్సరం దీపావళి సమయంలో ఆ దేవాలయాన్ని సందర్శించిన ఆయన ఎంతో చలించిపోయి దాన్ని పునర్నిర్మించనున్నట్టు ప్రకటించారు. చిట్టచివరికి 1951 మే 11వ తేదీన మహిమాన్వితమైన సోమనాథ దేవాలయ ద్వారాలు ప్రజల కోసం తెరిచారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఆ చారిత్రక ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు సర్దార్ సాహిబ్ జీవించి లేరు. కాని ఆయన సమున్నత కల మాత్రం జాతి ముందు సమున్నతంగా, సాకారంగా నిలిచి ఉంది. అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మాత్రం ఈ కార్యక్రమం పట్ల ఏ మాత్రం ఉత్సాహం ప్రదర్శించలేదు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ రాష్ట్రపతి గాని, మంత్రులు గాని పాల్గొనడాన్ని ఆయన ఇష్టపడలేదు. ఈ సంఘటన భారతదేశంపై చెడు అభిప్రాయం కలిగించిందని ఆయన వ్యాఖ్యానించారు. అయినా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దృఢంగా నిలిచారు. మిగిలినదంతా చరిత్రే. సర్దార్ పటేల్‌కు ఈ వ్యవహారంలో ఎంతో అండగా నిలిచిన కె. ఎం.మున్షీ గురించి చెప్పకుండా సోమనాథ ప్రస్తావన పూర్తి కాదు. "సోమనాథ : కాలాతీతమైన ఆలయం" పేరిట ఆయన రచించిన పుస్తకం సహా ఈ ఆలయానికి సంబంధించిన ఆయన రచనలు ఎంతో సమాచారభరితంగాను, విజ్ఞానదాయకంగాను ఉన్నాయి.







*వేలాది సంవత్సరాల తర్వాత కూడా సోమనాథ తీరంలోని సముద్రం పూర్వ కాలం నాటి తీవ్రతతోనే గర్జిస్తూ ఉంటుంది. సోమనాథ తీరాన్ని తాకే అలలు ఒక కథను చెబుతాయి. ఏది ఏమైనప్పటికీ ఈ అలల వలెనే ఈ ఆలయం కూడా పదే పదే నవ జీవం పొందుతూనే ఉంటుంది.*

మున్షీజీ పుస్తకానికి పెట్టిన పేరు వలెనే మనం ఆత్మ, ఆలోచనల శాశ్వతత్వంపై అపార విశ్వాసం గల నాగరికులం అనడంలో సందేహం లేదు. భగవద్గీతలో "నైనం ఛిందంతి శస్త్రాణి" అని చెప్పినట్టుగానే ఆత్మకు వినాశం అనేది లేదు అని మనం ప్రగాఢంగా విశ్వసిస్తాం. మన నాగరికతకు చెందిన చిరస్మరణీయ స్ఫూర్తికి ఎన్నో అవరోధాలు, పోరాటాలు ఎదుర్కొని మహోజ్వలంగా మన ముందు నిలిచిన సోమనాథ్‌ను మించిన ఉదాహరణ లేదు.

అదే స్ఫూర్తితో నేడు మన దేశం శతాబ్దాల దాడులు, వలస పాలకుల దోపిడీ అన్నింటినీ తట్టుకుని ప్రపంచ వృద్ధికి వెలుగుల దివ్వెగా నిలవగలిగింది. మనం అనుసరిస్తున్న విలువ ఆధారిత వ్యవస్థలు, మన ప్రజల కట్టుబాటు కారణంగానే నేడు భారతదేశం ప్రపంచ దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మనుగడ సాగిస్తోంది. నేడు ప్రపంచం యావత్తు భారతదేశం వైపు ఎంతో ఆశగా చూస్తోంది. నవ్య ఆలోచనా దృక్పథం గల మన యువతపై పెట్టుబడికి చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మన కళలు, సంస్కృతి, సంగీతం, పండుగలు ప్రపంచ స్థాయికి విస్తరించగలుగుతున్నాయి. యోగా, ఆయుర్వేదం ప్రపంచంపై ప్రభావం చూపుతూ ఆరోగ్యవంతమైన జీవితానికి ఉత్తేజంగా నిలుస్తున్నాయి. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక కీలక సవాళ్లకు పరిష్కారాలు భారతదేశం నుంచే వస్తున్నాయి.

కాలానికి ఆద్యంతాలు లేనట్టుగానే సోమనాథ్ విభిన్న రంగాలకు చెందిన ప్రజలను ఒక్కటిగా నిలుపుతోంది. శతాబ్దాల క్రితం గౌరవ జైన సన్యాసి కలికాల్ సర్వజ్ఞ హేమచంద్రాచార్య సోమనాథ్ సందర్శించారు. అక్కడ ప్రార్థనలు జరిపిన అనంతరం "ఎవరిలో జనన మరణ చక్రానికి సంబంధించిన బీజాలు నశించిపోయాయో, ఎవరిలో రాగద్వేషాలు తొలగిపోయాయో అలాంటి అతీతునకు నమస్కారం" అన్న భావంతో కూడిన ఒక శ్లోకం నుడివారు. నేడు సోమనాథ్ మనిషి ఆలోచనల్లోను, ఆత్మలోను నిలిచి ఉన్న భావాలను తట్టిలేపే సామర్థ్యం కలిగి ఉంది.

1026 సంవత్సరంలో సోమనాథ్‌పై తొలి దాడి జరిగిన వెయ్యి సంవత్సరాల తర్వాత కూడా సోమనాథ్ తీరంలోని సముద్రం నాటి తీవ్రతతోనే గర్జిస్తూ ఉంటుంది. ఆ తీరాన్ని తాకిపోయే అలలు ఒక కథను చెబుతాయి. ఏది ఏమైనా ఆ అలల వలెనే ఈ ఆలయం కూడా పదే పదే నవజీవనం పొందుతూనే ఉన్నాయి.

విధ్వంసకులు నేడు గాలిలో ధూళిగా మారిపోయారు. వారి పేర్లు విధ్వంసానికి మారుపేరుగా నిలిచిపోయాయి. 1026 నాటి దాడులను తట్టుకుని సోమనాథ్ కాలాతీత శక్తిగా వెలుగొందుతూ శాశ్వత స్ఫూర్తికి చిహ్నంగా మన ముందు నిలిచి ఉంటే ఆ దాడులకు పాల్పడిన విధ్వంసకులు మాత్రం చరిత్ర పుటల్లో కేవల ప్రస్తావనగా మారిపోయారు. సోమనాథ్ ఆశల గేయంగా నిలిచి ఉంటుంది. అసహనం, మత మౌఢ్యం క్షణకాలిక విధ్వంసాన్ని సృష్టించినా మంచితనంపై విశ్వాసం, కట్టుబాటు శాశ్వత కీర్తిని అందించగల శక్తి కలిగి ఉంటాయి అనే భావం ఆ గేయం ప్రతిబింబిస్తుంది.

వేయి సంవత్సరాల క్రితం తొలిసారిగా ముష్కరుల దాడికి గురై ఆ తర్వాత కూడా పదే పదే దాడులకు గురైన సోమనాథ ఆలయం మళ్లీ మళ్లీ పునరుజ్జీవం పొందుతూనే ఉన్నప్పుడు ఆ దాడులకు ముందు మన దేశానికి ఉన్న వైభవాన్ని మన సమున్నతమైన జాతి పునరుద్ధరించుకోవడం కూడా సాధ్యమే. నాగరికత అందించిన జ్ఞానమే మార్గదర్శిగా యావత్ ప్రపంచ సంక్షేమం కోసం మనం కృషి చేస్తూ శ్రీ సోమనాథుని ఆశీస్సులతో వికసిత్ భారత్ నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుదాం. ●

***జై సోమనాథ్!***

# అక్షయ సోమనాథ్ సుసంపన్న వారసత్వం

*సోమనాథ్ కేవలం ఒక పవిత్ర పుణ్యక్షేత్రం మాత్రమే కాదు... అనంత భారతీయ నాగరికత నిరంతర స్రవంతికి పథనిర్దేశం చేసే ధ్రువతార. ఆధ్యాత్మికత, అతులిత పునరుత్థాన సామర్థ్యం, ఐక్యతా త్రయం ప్రతీకగా తరతరాలకు స్ఫూర్తిప్రదాతగా నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి 11న 'సోమనాథ్ ఆత్మగౌరవ పర్వం' పేరిట గుజరాత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించిన సందర్భంగా ఈ క్షేత్ర ప్రాశస్త్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘనంగా చాటారు. సోమనాథ ఆలయంపై సగర్వంగా రెపరెపలాడే ధ్వజం భారత్ పటిష్ఠతను, స్ఫూర్తిని ప్రపంచానికి గుర్తు చేస్తున్నదని ఆయన పునరుద్ఘాటించారు.*


ఘజనీ నుంచి ఔరంగజేబు దాకా సోమనాథ్‌పై దాడి చేసిన అనేకమంది దురాక్రమణదారులు ఈ అక్షయ క్షేత్రాన్ని తమ కర్కశ కరవాలాలు శాసిస్తాయని భావించారు. కానీ, తాము ధ్వంసం చేయదలచినది సాక్షాత్తూ 'అమృత' (సోమ) క్షేత్రమనే వాస్తవం వారెవరికీ అర్థం కాలేదు. ఈ క్షేత్రం ఆదిదేవుని ఆవాసం... ఈ క్షేత్రం హాలాహల సేవనానంతర చైతన్యమూర్తి అమరత్వానికి ప్రతీక. ఇక్కడి శంకరుడు శుభంకరుడు... శక్తి ప్రదాత కాబట్టే, పావన భూమిని పాప పంకిలం చేయజూసిన ముష్కరులెందరో ఆ పవిత్రత ముందు ప్రతిసారి ఓడిపోయారు. గుజరాత్‌లో 'సోమనాథ ఆత్మగౌరవ పర్వం' కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశాన్ని ప్రస్ఫుటం చేశారు. సోమనాథ్ విధ్వంసమే ధ్యేయంగా దాడులు చేసిన నిరంకుశులు ఈనాడు చరిత్రలో కొన్ని పుటలకే పరిమితం కావడం కాలచక్రం తిప్పిన మలుపులకు ఉదాహరణగా ఆయన ఉటంకించారు. విశాల సముద్ర తీరంలో... ఆకాశాన్నంటే సోమనాథ ఆలయ శిఖరం సగర్వంగా ధర్మధ్వజాన్ని మోస్తూ గంభీరంగా నిలవడమే ఇందుకు నిదర్శనమని ప్రకటించారు. నీలాకాశంలో రెపరెపలాడే ఆలయ ధ్వజం– "చంద్రశేఖరమాశ్రయే మమ కిం కరిష్యతి వై యమః" అంటే– "చంద్రశేఖరుడిని ఆశ్రయించిన నన్ను యముడైనా ఏమీ చేయజాలడు!" అంటున్నట్లు సమున్నతంగా కనిపిస్తుంది. ఈ వారసత్వ స్ఫూర్తితోనే నేటి భారతదేశం దూసుకెళ్తోంది. సోమనాథ్లో "వారసత్వ సహిత ప్రగతి" నినాదం



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## సోమనాథ్ ఆలయం: పునరుజ్జీవనం... జాతీయ ప్రతిష్ఠవిశ్వాసాలకు శక్తిమంతమైన నిదర్శనం

- సోమనాథ్‌లో ఈ ఏడాది జనవరి 8 నుంచి 11 వరకు 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' నిర్వహించారు.
- ఆలయ రక్షణ కోసం అమరులైన వారు సహా భావితరాల సాంస్కృతిక చైతన్యానికి స్ఫూర్తినిచ్చే అసంఖ్యాక దేశ పౌరులను ఈ ఉత్సవంలో సంస్మరించారు.
- సోమనాథ్ ఆలయంపై క్రీ.శ. 1026నాటి ఘజనీ మహమ్మద్ దాడి సంఘటనకు వెయ్యేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
- సోమనాథ్ ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు శతాబ్దాలుగా ముష్కరులు పలుమార్లు ప్రయత్నించినా పునరుజ్జీవనం, విశ్వాసం, జాతీయ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీకగా ఇది నిలిచి ఉంది. ఆలయం సహా దాని పూర్వవైభవ పునరుద్ధరణలో ప్రజావళి సామూహిక సంకల్పం, కృషి ఫలించాయి.
- దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఆలయ పునరుద్ధరణ కృషికి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ నేతృత్వం వహించారు.
- ఈ పునరుద్ధరణ పథంలో కీలక ఘట్టం 1951లో ఆవిష్కృతమైంది... నాటి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ సమక్షాలన సోమనాథ్ ఆలయాన్ని అధికారికంగా పునఃప్రారంభించారు.
- ఆలయ చారిత్రక పునరుద్ధరణకు 2026తో 75 ఏళ్లు పూర్తవడంతో 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్'కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.
- ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 72 గంటలపాటు నిరంతరాయంగా 'ఓంకార జపం' నిర్వహించగా, దేశం నలుమూలల నుంచి వందలాది సాధువులు ఇందులో పాల్గొన్నారు.
- ఈ వేడుకలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనడం భారత నాగరికత అనంత స్ఫూర్తిని స్పష్టం చేసింది. సుసంపన్న భారత సాంస్కృతిక-ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణ, ప్రతిష్ఠను నిలపడంపై ఆయన నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.



## వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయ శిఖరంపై పతాకం రెపరెపలు

- ఘజనీ మహమ్మద్ 1026లో తొలిసారి సోమనాథ్లో విధ్వంసం సృష్టించి, ఇక్కడి ఆలయ ఉనికిని రూపుమాపానని భావించాడు. కానీ, కొన్నేళ్లలోనే పునర్నిర్మాణంతో ఈ క్షేత్రం పూర్వవైభవం సంతరించుకుంది.
- అటుపైన 13వ శతాబ్దం చివరన, అల్లావుద్దీన్ ఖిల్జీ సోమనాథ్‌పై దాడి చేయగా, 14వ శతాబ్దారంభంలో జునాగఢ్ రాజు సోమనాథ్ వైభవ పునరుద్ధరణకు కృషి చేశాడు.
- అదే శతాబ్దం చివరన ముజఫర్ ఖాన్ సోమనాథ్‌పై దాడి చేసినా, అది విఫలమైంది.
- అటుపైన 15వ శతాబ్దంలో సుల్తాన్ అహ్మద్ షా సోమనాథ ఆలయ అపవిత్రతకు యత్నించాడు. అదే శతాబ్దంలో అతని మనవడు సుల్తాన్ మహమూద్ బెగాడా ఆలయాన్ని ధ్వంసం చేసి, మసీదుగా మార్చేందుకు ప్రయత్నించాడు. కానీ, శివభక్తుల మొక్కవోని ప్రతిఘటనతో మరోసారి ఆలయ పునరుద్ధరణను పూర్తిచేశారు.
- అనంతరం 17, 18 శతాబ్దాలలో ఔరంగజేబు సోమనాథ ఆలయాన్ని అపవిత్రం చేస్తూ మరోసారి మసీదుగా మార్చే ప్రయత్నం చేశాడు. అయితే, అహిల్యాబాయి హోల్కర్ సరికొత్త ఆలయ నిర్మాణంతో సోమనాథ్‌కు మళ్లీ జీవం పోశారు.

> **మనదైన విశ్వాసంతో, మూలాలతో మనమంతా అనుసంధానితులమై... ఆత్మగౌరవం, అవగాహనతో వారసత్వాన్ని పరిరక్షించుకుంటే మన నాగరికత పునాదులు కూడా శక్తిమంతం కాగలవు. ఈ దిశగా రాబోయే వెయ్యేళ్ల ప్రస్థానానికి సంసిద్ధం కావడంలో గడచిన వెయ్యేళ్ల ప్రయాణం మనకు స్ఫూర్తినిస్తుంది.**
>
> **నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

నిరంతరాయంగా సాకారమవుతోంది. ఒకవైపు ఆలయ సాంస్కృతిక విస్తరణ, సోమనాథ సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన, మాధవపూర్ మేళాకు ప్రజాదరణ వంటివి మన వారసత్వాన్ని బలోపేతం చేస్తుంటే- గిర్ సింహాల పరిరక్షణ ఈ ప్రాంతంపై పర్యాటక సహజ ఆకర్షణను పెంచుతోంది. మరోవైపు ప్రభాస్ పాటన్ ప్రాంతంలో ప్రగతి కొత్త పుంతలు తొక్కుతోంది... కేశోద్ విమానాశ్రయ విస్తరణ సాగుతోంది. దీనివల్ల దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులకు నేరుగా సోమనాథ్ చేరగల సౌకర్యం సమకూరుతుందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నేటి భారత్ తన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని స్మరించుకోవడమే కాకుండా భావితరాల కోసం మౌలిక సదుపాయాలు, అనుసంధానం, సాంకేతికతలను జోడిస్తూ దాన్ని మరింత బలోపేతం చేస్తోంది.



# సంపన్న రైతాంగం ప్రగతిశీల భారతం

స్వయంసమృద్ధ భారత్‌కు వ్యవసాయమే మూలస్తంభం. కాబట్టి, అన్నదాత సంక్షేమం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో కృషి చేస్తోంది. దీనికి అనుగుణంగా ఉత్పత్తి వ్యయానికి ఒకటిన్నర రెట్లుగా కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) నిర్ణయం, రైతు ఆదాయం రెట్టింపు, 2019 ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్లో 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ప్రకటన తదితరాల ద్వారా రైతు ఆర్థిక సాధికారతపై నిబద్ధతను చాటుకుంది. ఇవన్నీ ఉత్తుత్తి హామీలు కావు... పూర్తిగా నెరవేరిన వాగ్దానాలు. దేశానికి అన్నదాతలైన రైతుల సంక్షేమం దిశగా విత్తనం నుంచి విపణి దాకా ప్రభుత్వం అన్ని విధాలుగానూ శ్రద్ధ చూపుతోంది. వికసిత భారత్ సంకల్ప సాకారంలో రైతుల పాత్ర కీలకం కావడమే ఇందుకు కారణం. వివిధ పథకాలు, విధానాలు, కార్యక్రమాల ద్వారా విత్తనం చల్లే ముందు, నారుపోసే వేళ, నాట్ల తర్వాత... ఇలా అన్ని దశల్లోనూ రైతు అండగా నిలుస్తుండటంతో దేశ ప్రగతి ప్రయాణంలో ప్రధాన భాగస్వామి అయిన రైతు సాధికారతలో నవ శకం ఆరంభమైంది...



## सुवर्ण-रौप्य-माणिक्य-वसनैरपि पूरिताः।
## तथापि प्रार्थयन्त्येव किसानान् भक्ततृष्णया।।

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఓ సందర్భంలో పఠించిన ఈ సుభాషితం ప్రకారం– "స్వర్ణరజతాలు, మణిమాణిక్యాలు, చీనీచీనాంబరాలున్నా.. ఆహారం కోసం ఎంతటివారైనా రైతుపై ఆధారపడక తప్పదు." అలాగే...

## कृषिर्धन्या कृषिर्मेध्या जन्तूनां जीवनं कृषिः

ఇది వ్యవసాయం ప్రాధాన్యాన్ని చాటే శ్లోకం– "వ్యవసాయం దివ్యమైనది... వ్యవసాయం పవిత్రమైనది...  వ్యవసాయం ప్రాణులన్నిటికీ జీవనాధారమైనది" అని ఇది వివరిస్తుంది.

### జై జవాన్... జై కిసాన్

ఈ దేశానికి రైతు ఒక మౌన యోధుడు... అంటే– ఆరుగాలం పొలాల్లో శ్రమించి జనావళికి ఆహారం సమకూర్చే రైతు యుద్ధభూమిలో సైనికుడితో సమానుడు. సైన్యానికీ ఆహారం అవసరం... రైతు దాన్ని పండించకపోతే సైనికుల శౌర్యం వృథాయే! యుద్ధ సమయాల్లో రైతు పాత్ర మరింత కీలకం అవుతుంది. ఎందుకంటే– సైనికుల మనోధైర్యాన్ని, శక్తిసామర్థ్యాలను, సహనాన్ని పెంచి పోషించేది రైతు అందించే ఆహారమే!

## आरती लिये तू किसे ढूंढता है मूरख,
## मन्दिरों, राजप्रासादों में, तहखानों में ?
## देवता कहीं सड़कों पर गिट्टी तोड़ रहे,
## देवता मिलेंगे खेतों में, खलिहानों में।

–రామ్ధారి సింగ్ దినకర్ అంటే– "మూర్ఖుడా... దైవానికి హారతివ్వడం కోసం ఎక్కడని వెదుకుతావు? దేవాలయాల్లో.. రాచభవనాల్లో..  నేలమాళిగల్లోనా? దేవతలు రోడ్లపై రాళ్లు పగలగొడుతున్నారు.. దేవతలు పొలాల్లో, పశువుల కొట్టాల్లో కనిపిస్తారు" అని అర్థం.

### సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ ఇలా అన్నారు...

"ఈ భూమిపై తలెత్తుకు నడిచే హక్కు ఎవరికైనా ఉందంటే... అది ఆహార ధాన్యాలను, సంపదను ఉత్పత్తి చేసే రైతుకే"

**ఏ దేశానికైనా రైతు ఎంత ముఖ్యమో ఈ వ్యాఖ్య స్పష్టం చేస్తోంది. రైతంటే ఆహార ప్రదాత మాత్రమే కాదు... దేశానికే వెన్నెముక. శాంతి, యుద్ధం రెండింటా దేశానికి మూలస్తంభం. దేశ రక్షణకు ఆయుధం ఒక్కటే చాలదు... నాగలి కూడా అత్యావశ్యకం. పొలంలో ధాన్యం పండించేవాడే యుద్ధంలో గెలవడానికి పునాది వేస్తాడు. కాబట్టి, సైనికులు-రైతులు ఇద్దరూ దేశ రక్షకులే. వ్యవసాయం, రైతు సంక్షేమానికి ఊతమిస్తున్నది ఈ దృక్పథమే. దేశానికి అన్నం పెట్టే రైతులే వికసిత భారత్ స్వప్న సాకారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు ప్రాధాన్యమిస్తూ అహర్నిశలూ కృషి చేస్తోంది. విత్తనం నుంచి విపణిదాకా రైతుకు అండగా నిలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన దేశ పురోగమనంలో వ్యవసాయం సదా విడదీయరాని భాగమే! ప్రధానంగా అగ్ర నాయకత్వ దార్శనికత వల్లనే ఇదంతా సాధ్యమైంది.**

**వికసిత భారత్ సాధనలో భాగంగా దేశ వ్యవసాయ రంగం కూడా పురోగమించాలి. అందుకే, సంబంధిత అంశాలన్నిటిపైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా దృష్టి సారిస్తోంది. ఉదాహరణకు||  రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఎలా కల్పించాలి? వ్యవసాయార్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గమేమిటి? దేశ అవసరాలకు అనుగుణంగా పంటలు పండించడం ఎలా? భారత్ తన అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలను ఎలా తీర్చగలదు? ఈ దేశం ప్రపంచ ఆహార భాండాగారంగా మారడం ఎలా? వాతావరణ మార్పుల సవాలును ఎదుర్కొనే మార్గమేది? తక్కువ నీటితో మరింత**



## ఆర్థిక సాధికారత

### పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

**4.09** లక్షల కోట్లకు పైగా నిధులను 21 వాయిదాలలో డీబీటీ ద్వారా రైతులకు పంపిణీ చేశారు.


- పీఎం కిసాన్ పథకం కింద 9.34 కోట్ల మందికిపైగా లబ్ధిదారులు లబ్ధి పొందారు. వారి 'ఇ-కేవైసీ' ప్రక్రియ పూర్తికాగా, మరో 42.85 లక్షల మందికి పూర్తి కావాల్సి ఉంది.
- పీఎం కిసాన్ అనేది సాగు భూమిగల రైతులకు ఉద్దేశించిన ఆదాయ మద్దతు పథకం. దీనికింద ఏటా ₹6,000 వంతున 3 సమాన వాయిదాలలో నిధులు పంపిణీ అవుతున్నాయి.

*అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ అధ్యయన ఫలితాల ప్రకారం– పీఎం కిసాన్ పథకంతో రైతులకు రుణ లభ్యత అవరోధాలు తొలిగాయి. తద్వారా వారు ఆత్మవిశ్వాసంతో రుణసాయం పొందడానికి మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు ఈ మొత్తాన్ని విద్య, వైద్య, వివాహ అవసరాల కోసం కూడా ఉపయోగించారు.*

*పీఎం కిసాన్ పథకం తోడ్పాటుతో పంట నష్టాలు లేదా అత్యవసర వైద్య పరిస్థితులలో అనధికారిక రుణాలపై ఆధారపడాల్సిన దుస్థితి తప్పడమేగాక వ్యవసాయ ఆదాయం పెరిగిందని లబ్ధిదారులైన రైతులలో 85 శాతానికి పైగా తెలిపారని నీతి ఆయోగ్ అధ్యయన నివేదిక వెల్లడించింది.*

**వ్యవసాయం - రైతు సంక్షేమ బడ్జెట్ 480 శాతం పెరుగుదల**






### పీఎం ధనధాన్య కృషి యోజన

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 అక్టోబరు 11న రూ.24,000 కోట్లతో 'ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన'ను ప్రారంభించారు.
- ఈ పథకం కింద వ్యవసాయ కమతాల దిగుబడి, సాగు వ్యవధులు, రుణ సౌలభ్యం... పారామితుల ప్రాతిపదికన దేశంలోని 100 జిల్లాలను ప్రభుత్వం ఎంపిక చేసింది.
- అలాగే 11 మంత్రిత్వ శాఖల పరిధిలోని 36 ఉప పథకాలను సమన్వయం చేస్తూ ఆకాంక్షిత జిల్లాల్లో పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.
- **లక్ష్యం:** ఎంపిక చేసిన 100 జిల్లాల్లో వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, సుస్థిర పద్ధతులకు ప్రోత్సాహం, పంట కోత అనంతర నిల్వ సదుపాయాల విస్తరణ, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, స్వల్ప-దీర్ఘకాలిక రుణ లభ్యత పెంపు.

**ఎక్కువ ధాన్యాన్ని ఎలా ఉత్పత్తి చేయగలం? హానికర రసాయనాల నుంచి భూమిని కాపాడుకోవడం ఎలా? వ్యవసాయ ఆధునికీకరణ ఎలా? శాస్త్ర-సాంకేతిక విజ్ఞాన ఫలితాలను పొలాలకు ఎలా చేర్చగలం? వంటి అనేకానేక అంశాలపై కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్లుగా కృషి చేసింది. అంటే- వికసిత భారత్‌కు మూలస్తంభంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంపై నిశితంగా దృష్టి సారించింది.**

### రైతు సాధికారతలో ఒక నవ శకం

దేశ జనాభాలో సుమారు 68 శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. జీవనోపాధి కోసం పూర్తిగా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారు. అందుకే, వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. దేశ కార్మికశక్తిలో దాదాపు 44 శాతం వ్యవసాయంతోపాటు అనుబంధ వ్యాపారాలలో ఉపాధి పొందుతున్నారు. మన ప్రగతి ప్రయాణంలో వ్యవసాయం సదా కీలక భాగమే. అయితే, కాలానుగుణ మార్పుల నడుమ వ్యవసాయ రంగానికి ప్రభుత్వ మద్దతు అత్యావశ్యకం. కానీ, దురదృష్టవశాత్తూ స్వాతంత్ర్యం

## పంట ఉత్పత్తులకు సముచిత మార్కెట్... రైతుకు గిట్టుబాటు ధర

### పీఎం కృషి ఉడాన్ పథకం



- ప్రభుత్వం 2021లో ప్రారంభించిన కృషి ఉడాన్ పథకం వల్ల అస్సాంలోని గువహటి నుంచి 'కింగ్' మిరప, బర్మీస్ ద్రాక్ష, అస్సామీ నిమ్మ'; త్రిపుర నుంచి 'పనస'; బీహార్లోని పలు జిల్లాల నుంచి 'లిచీ' వంటి ఉత్పత్తులు దేశంలోని ఇతర ప్రాంతాలకే కాకుండా ఇతర దేశాలకూ ఎగుమతి అవుతున్నాయి.
- దేశవ్యాప్తంగా 35 విమానాశ్రయాల్లో శీతల గిడ్డంగి సదుపాయం అందుబాటులో ఉంది. ఇక ఈ పథకం కింద 58 విమానాశ్రయాలను ఎంపిక చేయగా- ఈశాన్య, పర్వత, గిరిజన ప్రాంతాల్లోని 25 విమానాశ్రయాలపై ఇది ప్రధానంగా దృష్టి సారిస్తుంది.



### వ్యవసాయ ఎగుమతులు

- వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తుల ఎగుమతి పెంపుతోపాటు ప్రపంచ వాణిజ్యంలో వాటి వాటాను పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.
- 2024-25 సంవత్సరంలో రికార్డు స్థాయిలో 51.9 బిలియన్ డాలర్ల విలువైన వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తులు ఎగుమతయ్యాయి.


### ఇ-నామ్

- పంట ఉత్పత్తులపై రైతుకు మెరుగైన ధర లక్ష్యంగా 'ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్' (ఇ-నామ్)ను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ వేదిక ద్వారా ₹4.40 లక్షల కోట్లకుపైగా విలువైన వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యం నమోదైంది.
- మొత్తం మీద 1.79 కోట్ల మందికిపైగా రైతులు, 3.90 లక్షల మంది వ్యాపారులు-కమీషన్ ఏజెంట్లు సహా 4,642 రైతు ఉత్పత్తిదారు సంస్థలు ఈ వేదికలో నమోదయ్యాయి. అలాగే 2025 డిసెంబరు 31 నాటికి 27 రాష్ట్రాల్లోని 1,522 మండీలు (విపణులు) దీనికితో సంధానమయ్యాయి.

### కనీస మద్దతు ధర పెంపు

- ప్రభుత్వం 2018-19 నుంచి అన్ని నిర్దిష్ట ఖరీఫ్, రబీ, ఇతర వాణిజ్య పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. దీనివల్ల దేశవ్యాప్తంగా పంటల సగటు ఉత్పత్తి వ్యయంపై రైతులకు కనీసం 50 శాతం లాభం చేకూరుతుంది. గత దశాబ్దం ఇదే వ్యవధిలో ప్రభుత్వ ఆహార ధాన్యాల కొనుగోళ్లు 761.40 లక్షల టన్నుల నుంచి 1,175 లక్షల టన్నులకు పెరిగాయి.

**కనీస మద్దతు ధర కింద రైతులకు చెల్లింపు దాదాపు మూడు రెట్లు పెరిగింది.**







**"భారత వ్యవసాయ రంగాన్ని, గ్రామీణ సౌభాగ్యాన్ని రూపుదిద్దడంలో మహిళల పాత్ర క్రమంగా ఇనుమడిస్తోంది. పంటల సాగు, పశుపోషణ లేదా ప్రకృతి వ్యవసాయం... ఏదైనప్పటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక సారథులుగా ఎదుగుతున్నారు.**

**నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

వచ్చిన తొలినాళ్లలో వ్యవసాయ రంగానికి సముచిత ప్రాధాన్యం దక్కలేదు. వ్యవసాయంపై విస్పష్ట దార్శనికత కొరవడి, ఈ రంగం సంబంధిత వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయ రహితంగాపనిచేస్తూ వచ్చాయి. పర్యవసానంగా దేశ వ్యవసాయ రంగం కునారిల్లింది. ప్రస్తుత 21వ శతాబ్దపు భారత్ శరవేగ పురోగమనం దిశగా వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడం అవసరం. అందుకే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన 2014లో కేంద్ర ప్రభుత్వం దశలవారీ వ్యవసాయ రంగ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రైతుకు సాధికారత కల్పన, వారి ఆదాయం పెంపును అగ్ర ప్రాథమ్యాలుగా



## వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతం

### వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి

**₹1** లక్ష కోట్లతో వ్యవసాయ మౌలిక సదుపాయాల మెరుగుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక నిధిని ప్రారంభించింది. దీనికింద 3 శాతం వడ్డీతో ₹2 కోట్ల మేర ఆర్థిక సహాయంతోపాటు రుణ హామీ సదుపాయం కూడా లభిస్తుంది.

- వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద 2025 అక్టోబరు 30 నాటికి 1,34,372 ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ₹75,140 కోట్లు మంజూరు చేసింది. తద్వారా వ్యవసాయ రంగంలో ₹1.20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయి.

### ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యాగార పథకం

- సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్యాగార పథకానికి కేంద్ర మంత్రిమండలి 2023 మే 31న ఆమోద ముద్ర వేసింది. ఇందులో భాగంగా ప్రయోగాత్మక ప్రాజెక్టు కింద 11 రాష్ట్రాల్లోని 11 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) పరిధిలో గిడ్డంగుల నిర్మాణం పూర్తయింది.

**500**




**కుపైగా 'పీఏసీఎస్'లను ఈ పథకం కింద ఎంపిక చేయగా, 108 సంఘాల పరిధిలో నిర్మాణం మొదలు కాగా, 24 సంఘాల కింద పనులు ముగిసిన నేపథ్యంలో మిగిలినవాటికి 2026 డిసెంబరు దాకా గడువు నిర్దేశించారు**

### వ్యవసాయ విజ్ఞాన కేంద్రాల (కేవీకే) నెట్వర్క్ విస్తరణ

- భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నిర్వహణలోగల ఈ కేంద్రాలు రైతులకు శిక్షణ ఇవ్వడంలో ముందంజ వేశాయి.
- ఈ మేరకు 2021-22 నుంచి 2023-24 మధ్య 58.02 లక్షల మంది రైతులకు శిక్షణ ఇవ్వగా, 2024-25లో 19 లక్షల మందికి పైగా శిక్షణ పొందారు.
- ఈ కేంద్రాల్లో స్థానిక పరిస్థితులకు తగినట్లుగా ఆధునిక వ్యవసాయ శాస్త్రం, పశు సంరక్షణ, భూసారం, పంట కోత అనంతర సాంకేతికతలు.. వంటి కోర్సులలో శిక్షణ ఇస్తున్నారు.

### వాతావరణంపై కృత్రిమ మేధ ఆధారిత అంచనాలు



**3.8** **కోట్ల మందికిపైగా రైతులకు ఈ విశిష్ట కార్యక్రమం కింద 'ఎం-కిసాన్' పోర్టల్ ద్వారా నిరుడు 5 ప్రాంతీయ భాషలలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత రుతుపవన అంచనాల సమాచారం అందింది.**

నిర్దేశించుకుంది. తదనుగుణంగా గత 11 ఏళ్ల నుంచీ చారిత్రక సంస్కరణలకు వేసిన పునాదిపై ఈ అమృత కాలంలో (భారత్ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి) నవ భారత సౌధం రూపుదిద్దుకుంటుంది. ఈ సంస్కరణలలో వ్యవసాయ రంగమే కీలక స్థానంలో ఉంది. ఇక 2029 ఫిబ్రవరి 1 నాటి మధ్యంతర బడ్జెట్ ద్వారా వ్యవసాయ రంగంతోపాటు రైతు సాధికారత శకంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ మేరకు విప్లవాత్మక 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' (పీఎం-కిసాన్) పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. రైతుకు ఆర్థిక సాధికారత కల్పన సహా వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల నుంచి వారికి రక్షణనిచ్చే కీలక పథకమిది. కేంద్ర ప్రభుత్వ 'విధాన, సంకల్ప, నిర్ణయ' త్రయం ప్రభావానికి ఇదొక మచ్చుతునక. ఈ పథకాన్ని 2019 ఫిబ్రవరి 1న ప్రకటించినప్పటికీ 2018 డిసెంబరు 1 నుంచే అమలులోకి వచ్చినట్లు పరిగణించారు. దీనికింద తొలి విడతగా రూ.2000 వంతున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాకు బదిలీ చేశారు.

స్వాతంత్ర్యం తర్వాత రైతుల కోసం ప్రవేశపెట్టిన అతిపెద్ద పథకంగా ఇది పేరు పొందింది. రైతు ప్రయోజనాల దృష్ట్యా విత్తనం నుంచి విపణి దాకా అసంఖ్యాక సంస్కరణలు అమలయ్యాయి. ఫలితంగా గత 11 ఏళ్లలో దేశం నుంచి వ్యవసాయ ఎగుమతులు దాదాపు

## రైతుల జీవితాలకు భద్రత విస్తరణ

### కిసాన్ క్రెడిట్ కార్డు

- కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) పథకాన్ని ప్రభుత్వం 2019లో పశుసంవర్ధక, పాడి-మత్స్య పరిశ్రమలకూ వర్తింపజేసి, దీనికింద రుణ పరిమితిని 2025-26 బడ్జెట్లో ₹3 లక్షల నుంచి ₹5 లక్షలకు పెంచింది.

**7.7** కోట్ల మందికిపైగా రైతులు, మత్స్య కార్మికులు, పాడి రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా లబ్ధి పొందుతున్నారు.

**₹10** లక్షల కోట్లకుపైగా రుణాలుసహా 2024-25లో వడ్డీ రాయితీ రూపంలో మరో ₹1.62 లక్షల కోట్లకు పైగా నిధులు కూడా ఈ కార్డుదారులకు అందాయి.

### రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్పీఓ)

- దేశవ్యాప్తంగా 10,000కుపైగా 'ఎఫ్పీఓ'లు రైతు సాధికారతకు తోడ్పడ్డాయి. ఇక 2025 అక్టోబరు నాటికి 52 లక్షల మంది రైతులు ఈ సంస్థలలో చేరారు.
- 'ఎఫ్పీఓ'లలో 1,100 సంస్థలు రూ.1 కోటి వ్యాపార స్థాయిని సాధించగా, మొత్తం వార్షిక వ్యాపార పరిమాణం ₹15,000 కోట్లకు పైగా నమోదైంది. ఈ సంస్థలకు 2027-28 ఆర్థిక సంవత్సరం దాకా ₹6,800 కోట్ల బడ్జెట్ను ప్రభుత్వం కేటాయించింది.




### పీఎం మాన్ధన్

- దేశంలో 14 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్కులైన రైతులకు 'ప్రధానమంత్రి కిసాన్ మాన్ధన్ యోజన' పేరిట స్వచ్ఛంద-సహకార పెన్షన్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తద్వారా వారికి 60 ఏళ్లు నిండిన తర్వాత ₹3,000 దాకా కనీస నెలవారీ పెన్షన్ లభిస్తుంది.
- ఈ పథకం కింద 2025 జూలై వరకూ 24.88 లక్షల మంది రైతులు పేరు నమోదు చేసుకున్నారు.

## శ్రీ అన్న (చిరుధాన్యాల) మార్కెటింగ్... ప్రగతి

- ఐక్యరాజ్య సమితి 2023ను అంతర్జాతీయ చిరుధాన్య సంవత్సరంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 2025-26 మార్కెటింగ్ సీజన్ కోసం 2025 మే నెలలో రాగి పంటకు కనీస మద్దతు ధరను క్వింటాలుకు ₹596 వంతున పెంచేందుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. ఇది రెండో అత్యధిక పెంపు కావడం గమనార్హం.
- భారత్ 2024-25లో 180.15 లక్షల టన్నుల చిరుధాన్యాలను ఉత్పత్తి చేసి, అందులో 89,000 టన్నులకు పైగా ఎగుమతి చేసింది. ఉత్పాదనలో రాజస్థాన్ అగ్రస్థానం సాధించగా- మహారాష్ట్ర, కర్ణాటక తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



రెట్టింపయ్యాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి దాదాపు 900 లక్షల టన్నులకు, పండ్లు-కూరగాయలఉత్పత్తి 640 లక్షల టన్నులకు పైగా పెరిగింది. పాడి ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానం సాధించింది. చేపల ఉత్పత్తిలో రెండో అతిపెద్ద దేశంగా నిలవగా- 11 ఏళ్ల కిందటితో పోలిస్తే తేనె ఉత్పత్తి దాదాపు రెట్టింపైంది. తేనె ఎగుమతి విలువ 6 లేదా 7 సంవత్సరాల కిందట దాదాపు ₹450 కోట్లు కాగా, ఇటీవల ₹1,500 కోట్లు దాటింది. అంటే- పెరుగుదల మూడు రెట్లు అధికం కావడంతో పూర్తి ప్రయోజనం రైతులకే దక్కింది.

దేశవ్యాప్తంగా గడచిన 11 ఏళ్లలో గుడ్ల ఉత్పత్తి కూడా రెట్టింపైంది. మరోవైపు 6 పెద్ద ఎరువుల కర్మాగారాలు ఏర్పాటవగా, రైతులకు 25 కోట్లకు పైగా భూసార కార్డులు పంపిణీ అయ్యాయి. సూక్ష్మ సాగు సదుపాయం 100 లక్షల హెక్టార్లకు విస్తరించింది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద రైతులకు దాదాపు రూ.2 లక్షల కోట్లు అందాయి. ఇదే పదకొండేళ్లలో దేశమంతటా 10,000కు పైగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు ఏర్పడ్డాయి.

### నవ భారత ప్రస్థానం: రైతుకు సౌభాగ్యం

దేశానికి 1947లో స్వాతంత్ర్యం లభించినపుడు ఎదురైన అతిపెద్ద సవాళ్లలో ప్రజలందరికీ ఆహార లభ్యతపై భరోసా, ఏ ఒక్కరూ క్షుద్బాధకు గురికాకుండా సరిపడా ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రధానం.



## సంప్రదాయ.. ప్రకృతి వ్యవసాయంపై పెరిగిన శ్రద్ధ

### జాతీయ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం

- ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2024 నవంబరు 25న ప్రకటించింది. దేశవ్యాప్తంగా 15,000 సముదాయాలలో 7.5 లక్షల హెక్టార్ల మేర ప్రకృతి వ్యవసాయం చేపట్టడం దీని లక్ష్యం కాగా, మొత్తం కోటి మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

**14.3** లక్షల మందికి పైగా రైతులు 2025 ఆగస్టు నాటికి జాతీయ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం కింద నమోదు చేసుకున్నారు.

- ప్రస్తుతం 5.45 లక్షల హెక్టార్లకు పైగా భూమిలో ప్రకృతి వ్యవసాయం సాగుతుండగా, ప్రతి రైతుకూ (ఒక్కొక్కరికి ఎకరా) రెండేళ్లపాటు ఎకరాపై ఏటా ₹4,000 వంతున ప్రోత్సాహకం లభిస్తుంది.

### ఈశాన్య ప్రాంతం కోసం 'మిషన్ ఆర్గానిక్ వాల్యూ చెయిన్ డెవలప్మెంట్'

- ఈశాన్య రాష్ట్రాల్లో సేంద్రియ సాగుకు ప్రోత్సాహం, ఉత్పాదక క్లస్టర్ల ఏర్పాటు లక్ష్యంగా 2015-16లో ఈ పథకం ప్రారంభమైంది. దీనికింద రైతులకు మూడేళ్లపాటు హెక్టారుకు ₹46,500 వంతున ప్రోత్సాహకం లభిస్తుండగా, 2024-25లో 2.69 లక్షల మంది లబ్ధి పొందారు.

### సంప్రదాయ వ్యవసాయాభివృద్ధి పథకం (పీకేవీవై)

- దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన తొలి కీలక పథకం 'పరంపరాగత్ కృషి వికాస్ యోజన' (పీకేవీవై) 2015-16లో ప్రారంభమైంది.

**28.34 లక్షల** మంది రైతులు 2025 అక్టోబరు 31 నాటికి లబ్ధి పొందగా, సేంద్రియ వ్యవసాయం కోసం 16.90 లక్షల హెక్టార్ల భూమిని 58,155 సముదాయాల కింద ఈ పథకం పరిధిలోకి తెచ్చారు.

### జాతీయ వెదురు కార్యక్రమం

- దేశంలోని 23 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం (జమ్ముకశ్మీర్)లో జాతీయ వెదురు కార్యక్రమం కింద వెదురు సాగు, కోత, క్రయవిక్రయాలకు ప్రోత్సాహం.
- దేశవ్యాప్తంగా అత్యధిక (13.96 మిలియన్ హెక్టార్లు) విస్తీర్ణంలో వెదురు సాగవుతోంది. వెదురు వైవిధ్యంలో చైనా తర్వాత భారత్ రెండో సుసంపన్న దేశం కాగా- వెదురు, వెదురు ఉత్పత్తుల పరిశ్రమ విలువ ₹28,005 కోట్లుగా ఉంది.



హరిత విప్లవం ద్వారా మన రైతులు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చి, ఏడు దశాబ్దాలు దాటినా వారి సమస్యలకు పరిష్కారం లభించ లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వ్యవసాయాన్ని ఒక పరిశ్రమలా తీర్చిదిద్ది, దళారుల నుంచి రైతుకు విముక్తినిస్తూ చట్టపరమైన రక్షణ కల్పించింది. దీనివల్ల పంటలను గిట్టుబాటు ధరతో విక్రయించుకునే వెసులుబాటు వారికి లభించింది. తద్వారా రైతు సౌభాగ్యం సాకారమై, స్వయంసమృద్ధ భారత్లో వ్యవసాయం కీలక అంతర్భాగం అవుతోంది.

రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2014 నుంచే అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటూ వచ్చింది. ఈ మేరకు 2016లో ఎర్రకోట పైనుంచి ప్రధానమంత్రి ప్రకటించిన 'ఒకే దేశం-ఒకే విపణి' భావన ప్రాతిపదికగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టింది. ఇటువంటి సంస్కరణ కోసమే స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ రైతులు ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ ప్రకటనకన్నా ముందుగానే ప్రభుత్వం దశలవారీ కృషికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా 'ఒకే దేశం-ఒకే విపణి' కింద 2016 ఏప్రిల్ 14న 'ఇ-నామ్' వేదిక ఏర్పాటైంది. సమతుల, సమాన అభివృద్ధి ఫలాలు దేశంలో రైతులందరికీ అందాలన్నదే ప్రధానమంత్రి మోదీ ఆలోచన.

## పంటల రక్షణతో సౌభాగ్యానికి బాట

### ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పీఎంఎఫ్బీవై)

ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరి 18న ప్రభుత్వం ప్రారంభించింది. తాజాగా వన్యప్రాణుల వల్ల, పొలాల్లో వరదనీరు నిలిచిపోవడం కారణంగా వాటిల్లే నష్టంపైనా పరిహారం చెల్లించేలా నిబంధనలను సవరించింది. ఇది 2026 ఖరీఫ్ సీజన్ నుంచి దేశవ్యాప్తంగా అమలవుతుంది.

**92.92 కోట్ల** మందికి పైగా రైతులు 55.48 కోట్ల హెక్టార్ల విస్తీర్ణంలో 2026 జనవరి 8 నాటికి పంటల బీమా రక్షణ పొందారు. వీరిలో 50 శాతానికి పైగా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారే.

**₹1,91,620** కోట్ల మేర రైతులకు పరిహారం పంపిణీ కాగా, పంటల బీమా రుసుము కింద రైతులు చెల్లించింది ₹39,446 కోట్లు మాత్రమే.

### ఎరువులు

నేడు 45 కిలోల యూరియా బస్తా అసలు ధర ₹1,633కాగా, ఆ భారం రైతులపై పడకుండా ప్రభుత్వం రాయితీ ధర ₹266కే అందిస్తోంది. అలాగే ₹3,100 ధరగల 50 కిలోల 'డీఏపీ' బస్తాను రాయితీతో ₹1,350కే సరఫరా చేస్తోంది.

**₹14.6** నేడు 45 కిలోల యూరియా బస్తా అసలు ధర ₹1,633కాగా, ఆ భారం రైతులపై పడకుండా ప్రభుత్వం రాయితీ ధర ₹266కే అందిస్తోంది. అలాగే ₹3,100 ధరగల 50 కిలోల 'డీఏపీ' బస్తాను రాయితీతో ₹1,350కే సరఫరా చేస్తోంది.

దాదాపు **525** లక్షల టన్నుల మేర 2025లో యూరియాను ఉత్పత్తి చేశారు.



### భూసారం

భూసారం-మట్టి సామర్థ్య నిర్వహణ పథకం ద్వారా ప్రభుత్వం ఎరువుల సముచిత వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి కమతానికీ కనీసం మూడేళ్లకు ఒకసారి భూసార కార్డు జారీ చేస్తోంది.

**25.61** కోట్ల భూసార కార్డులను 2014-15 నుంచి 2025 డిసెంబరు 9 వరకూ పంపిణీ చేశారు. అలాగే ఇప్పటిదాకా 40 ఆకాంక్షిత జిల్లాల్లో 290 లక్షల హెక్టార్ల భూమిపై మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయింది.

### పంటల వైవిధ్యీకరణ కార్యక్రమం

అధిక నీటి వినియోగంగల వరి వంటి పంటల సాగు నుంచి పప్పుధాన్యాలు, నూనెగింజలు, ముతక ధాన్యాల వంటి ప్రత్యామ్నాయాల సాగు వైపు మళ్లే విధంగా రైతును ప్రోత్సహించడం ఈ పథకం లక్ష్యం.

- విభిన్న వ్యవసాయ-వాతావరణ పరిస్థితులు, నేల రకాలు, సాగు పద్ధతుల రీత్యా భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు 25 పంటల సంబంధిత 184 కొత్త వంగడాలను రూపొందించారు. వీటిద్వారా పంటల వైవిధ్యీకరణ వేగం పుంజుకుంటుంది.



ఎందుకంటే- స్వల్ప సంఖ్యలోగల సంపన్న రైతులు మాత్రమే అన్నిరకాల ప్రయోజనాలను పొందుతుండగా, 86 శాతంగాగల చిన్న-సన్నకారు రైతులు వీటన్నిటికీ దూరమయ్యారు. ఈ దుస్థితిని రూపుమాపేందుకు ప్రభుత్వం గత 11 ఏళ్లుగా కృషి చేస్తోంది. ఇందులో భాగంగా విత్తనం చల్లే ముందు, నాట్ల సమయాన, ఆ తర్వాత కూడా దశలవారీగా చేయూతనిస్తూ రైతుకు సాధికారతనిచ్చింది. విధానాల్లో ప్రాథమిక మార్పుచేర్పులద్వారా కనీస మద్దతు ధరను పెంచింది. ఉదాహరణకు॥ ఖరీఫ్ లేదా రబీ సీజన్లలో కనీస మద్దతు ధరతో అత్యధిక స్థాయిలో ఆహార ధాన్యాలను కొనుగోలు చేసింది. ప్రభుత్వం-రైతుల మధ్య ఈ భాగస్వామ్యం వల్ల దేశంలోని ధాన్యాగారాలు నేడు నిండుగా కళకళలాడుతున్నాయి.

### రైతు జీవితంలో పరిణామశీల మార్పులు

రైతుల జీవితంలో పరిణామశీల మార్పుల దిశగా కేంద్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేనిరీతిలో భారీ కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు దేశంలోని రైతులకు ఏటా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మూడు వాయిదాలలో ₹6,000 వంతున సాయం అందిస్తోంది.



## పొలం చేరిన సాగు నీరు...
## రైతు భారం తగ్గిన తీరు

### పీఎం కృషి సించాయీ యోజన (పీఎంకేఎస్వై)

- ప్రధానమంత్రి సాగునీటి పథకం (పీఎంకేఎస్వై)లో భాగమైన 'ప్రతి బొట్టు జలానికి అధిక ఫలం' (పర్ డ్రాప్ మోర్ క్రాప్) కార్యక్రమం 2015-16 నుంచి అమలవుతోంది. దీనికింద దేశవ్యాప్తంగా 96.97 లక్షల హెక్టార్లకు పైగా వ్యవసాయ భూమికి సాగునీరందింది. బిందు, పిచికారీ (స్ప్రింక్లర్) సేద్యం వంటి సూక్ష్మసాగు పద్ధతుల ద్వారా పొలాల్లో జల వినియోగ సామర్థ్యం పెంపు దీని లక్ష్యం.
- ఈ పథకం కింద 63 ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టులకు ఆమోద ముద్ర పడటంతో 2 కోట్ల మందికి పైగా రైతులకు సాగునీటి పారుదల సదుపాయం మెరుగుపడింది
- 'పీఎంకేఎస్వై' కింద 2025-2026కు గాను ఉప పథకంగా 'ఆయకట్టు ప్రాంత అభివృద్ధి-జల నిర్వహణ ఆధునికీకరణ'కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

### పీఎం-కుసుమ్ పథకం

- ఈ పథకాన్ని 2019 మార్చి నెలలో ప్రారంభించగా, దీన్ని 2026 మార్చి 31వరకూ పొడిగిస్తున్నట్లు 2024 జనవరిలో ప్రభుత్వం ప్రకటించింది.

**34,800**

**మెగావాట్ల సౌర విద్యుత్ సామర్థ్యాన్ని 2026 మార్చి నాటికి సాధించాలన్నది లక్ష్యం కాగా, దీనికి కేంద్ర ప్రభుత్వం రూ.34,422 కోట్ల మేర ఆర్థిక సహాయం అందిస్తోంది.**

## జీఎస్టీ సంస్కరణల ప్రయోజనం

వ్యవసాయ రంగం పరంగా వస్తుసేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలతో రైతుకు ప్రయోజనం కల్పించే మార్పులు వచ్చాయి. గ్రామీణ సంక్షేమం, సుస్థిరతలో ఈ సంస్కరణలు ఒక మలుపు. దీనివల్ల రైతులకు సాగు వ్యయం తగ్గటమేగాక సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారు సంస్థలు కూడా లబ్ధి పొందుతాయి.

- దేశంలో 1800 సీసీ కన్నా తక్కువ సామర్థ్యంగల ట్రాక్టర్లపై 12 నుంచి 5 శాతానికి, విడిభాగాలపై 18 నుంచి 5 శాతానికి 'జీఎస్టీ'ని తగ్గించారు.
- వాణిజ్య రవాణా వాహనాలపై పన్ను 28 నుంచి 18 శాతానికి తగ్గింది.
- శుద్ధి-నిల్వ చేసిన కూరగాయలు, పండ్లు, గింజలపై పన్ను 12 నుంచి 5 శాతానికి తగ్గించడంతో ఎగుమతులు పెరిగి, ప్రపంచ వ్యవసాయ ఎగుమతుల కూడలిగా భారత్ స్థానం బలపడుతోంది.
- ఎరువుల తయారీకి వాడే అమ్మోనియా, సల్ఫ్యూరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్ వంటి ముడి పదార్థాలపై పన్ను 18 నుంచి 5శాతానికి తగ్గించడం వల్ల ఉత్పాదక వ్యయం తగ్గి, ఎరువులు సరసమైన ధరకు లభిస్తాయి.



అలాగే రుణమాఫీకి పరిమితం కాకుండా, రైతు సాధికారతకు ప్రాధాన్యమిస్తోంది. తద్వారా రుణం కోసం వారు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంది. ఇక 2008లో రైతులకు రూ.72,000 కోట్ల రుణమాఫీ పథకాన్ని ప్రకటించగా, ఆ తర్వాత అది రూ.52,000 కోట్లకు పరిమితమని తేలింది. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 2025 నాటికి 21 విడతలలో రైతుల బ్యాంకు ఖాతాలకు ₹4 లక్షల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం జమచేసింది. ఇందులో సుమారు ₹1 లక్ష కోట్లదాకా సొమ్ము కోవిడ్-19 సంక్షోభం సందర్భంగా చిన్న-సన్నకారు రైతులకు చేరింది. అంతేగాక మహమ్మారి సమయంలో రెండు కోట్లకు పైగా జారీచేసిన

> “
> **దేశంలోని అనేక గ్రామాల్లో 'నమో డ్రోన్ దీదీ' పేరిట ఎరువులు, పురుగుమందుల పిచికారీలో ఆధునిక విధానాల అనుసరణకు నేడు మహిళలు సారథ్యం వహిస్తున్నారు.**
>
> **నరేంద్ర మోదీ,** ప్రధానమంత్రి

## పశుసంవర్ధక.. మత్స్య.. ఉద్యాన రంగాలకు ప్రభుత్వ చేయూత

### ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన


ఈ పథకాన్ని 2020 సెప్టెంబరు 10న ప్రభుత్వం ప్రారంభించింది. దీనివల్ల ఉత్పత్తిలో కొత్త రికార్డులు నమోదు కాగా, ఎగుమతులు పెరగడంతోపాటు సమ్మిళిత-సుస్థిర అభివృద్ధి ద్వారా మత్స్యకారులకు సాధికారత లభించింది. భారత్ నేడు ప్రపంచంలో రెండో అతిపెద్ద చేపల ఉత్పత్తిదారుగా ఎదిగింది.

**58**

**58 లక్షల మందికి ఈ పథకం ద్వారా జీవనోపాధి లభించగా, వీరిలో 99,018 మంది మహిళలున్నారు.**

**గడచిన 11 ఏళ్లలో చేపల ఉత్పత్తి రెట్టింపును మించి పెరిగింది**






### గోకుల్ మిషన్

ప్రపంచంలోని ఆవులలో 14 శాతం, గేదెలలో 57 శాతం వంతున పశుసంపదలో భారత్ ప్రపంచంలోనే అగ్ర స్థానంలో నిలిచింది. దేశీయ పశుజాతుల అభివృద్ధి, సంరక్షణ, పాల దిగుబడి-ఉత్పాదకత పెంపు లక్ష్యంగా 2014 డిసెంబరు 16న జాతీయ గోకుల్ మిషన్ ప్రారంభమైంది.

- లింగ నిర్దిష్ట వీర్య విభజన కేంద్రాల ద్వారా దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో 1.28 కోట్ల డోసుల వీర్యకణోత్పత్తి చేయడంతో ప్రతి డోసు ధర ₹800 నుంచి ₹250కి తగ్గింది.

**14.56**

కోట్ల పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి ప్రక్రియ కింద వీర్యనిక్షేపం చేశారు. ఈ పథకం కింద 9.36 కోట్ల పశువులు నమోదు కాగా, 5.62 కోట్ల మందికిపైగా రైతులకు ప్రయోజనం చేకూరింది.



### వ్యవసాయ వనాల పెంపకం



జాతీయ సుస్థిర వ్యవసాయ కార్యక్రమం కింద పంటలు-పంట విధానాలతోపాటు పొలాల్లో వ్యవసాయ వనాల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఉప-కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

**3.93 కోట్ల**

హెక్టార్ల భూమి దేశవ్యాప్తంగా వ్యవసాయ వనాల పెంపకం కిందకు వచ్చింది. భారత్, ఇండోనేషియా దేశాల సంయుక్త వ్యవసాయ వన విస్తీర్ణం ఆసియా దేశాలన్నిటిలోని దాదాపు 100 శాతం విస్తీర్ణంతో సమానం కాగా, అంతర్జాతీయ స్థాయిలో సుమారు 70 శాతంగా ఉంది.

### జాతీయ తేనెటీగల పెంపకం... తేనె కార్యక్రమం

స్వయంసమృద్ధ భారత్ కార్యక్రమంలో భాగంగా 'మధుర విప్లవం' (స్వీట్ రివల్యూషన్) లక్ష్యం దిశగా జాతీయ తేనెటీగల పెంపకం... తేనె కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

- తేనె ఎగుమతిలో 2020 నాటికి భారత్ 9వ స్థానంలో ఉండగా, 2025 జూలై నాటికి చైనా తర్వాత ప్రపంచంలో రెండో అతిపెద్ద ఎగుమతిదారుగా ఆవిర్భవించింది.

**1.07**

**లక్షల టన్నుల మేర 2023-24లో సహజ తేనెను భారత్ ఉత్పత్తి చేసింది.**



కిసాన్ క్రెడిట్ కార్డులలో (కేసీసీ) అధికశాతం చిన్న రైతులకు లభించాయి. ఈ కార్డుల ద్వారా రైతులు ₹వేల కోట్ల రుణాలు పొందగలిగారు. ఈ శతాబ్దపు అనూహ్య కోవిడ్ సంక్షోభ సమయాన చేయూత లభించకపోతే చిన్న రైతుల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉండేదో ఊహించుకోవచ్చు. కనీస అవసరాలు తీర్చుకోవడానికి కూడా వారు నానా అగచాట్లూ పడాల్సిన దుస్థితి దాపురించేది. ఇప్పుడు కిసాన్ క్రెడిట్ కార్డుల సదుపాయాన్ని పశుపోషకులకు, మత్స్యకారులకూ వర్తింపజేశారు. దీంతో తాజా గణాంకాల ప్రకారం 'కేసీసీ' పథకం ద్వారా 2025లో రైతులకు ₹10 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సహాయం లభించింది.

వ్యవసాయ ఎగుమతుల రీత్యా ప్రపంచంలో అగ్రస్థానంలోని 10 దేశాల జాబితాలో భారత్ నేడు తొలిసారి స్థానం సంపాదించింది. ముఖ్యంగా కోవిడ్-19 పీడించిన వేళ వ్యవసాయ ఎగుమతులలో భారత్ రికార్డులను తిరగరాసింది. మన దేశంలోని రైతులలో 80 శాతానికి పైగా 2 హెక్టార్లకన్నా తక్కువ భూకమతాలు ఉన్నవారే. అయితే, దేశం 2047 నాటికి వికసిత భారత్గా రూపొందాలన్న లక్ష్యం నెరవేరే దిశగా వ్యవసాయ రంగాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్రధారులు ఈ చిన్న రైతులే!



## సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతులు

కేంద్ర ప్రభుత్వం డిజిటల్ వ్యవసాయ మిషన్ ప్రారంభించింది. ఈ మిషన్ కింద డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టిస్తోంది. ఇందులో అగ్రిస్టాక్, వ్యవసాయ నిర్ణయ సహాయ వ్యవస్థలు, సమగ్ర భూసార, వివరాల నమోదు వ్యవస్థ, ఐటీ కార్యక్రమాలు ప్రధానమైనవి.

**15,000**

డ్రోన్ల కొనుగోలు ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలుపగా, వీటిలో ఇప్పటికే 1,094 పంపిణీ చేయడంతోపాటు 'డ్రోన్ దీదీ'లకు సమగ్ర శిక్షణ కూడా పూర్తిచేశారు.



**75%**

రాయితీతో డ్రోన్ల కొనుగోలుకు ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారు సంస్థలకు చేయూతనిస్తోంది. రైతులకు అద్దె ప్రాతిపదికన డ్రోన్లను సమకూర్చే సహకార సంఘాలు, 'ఎఫ్పీఓ'లు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు వాటిని కొనుగోలు చేయడం కోసం ధరలో 40 శాతం దాకా రాయితీతో, గరిష్ఠంగా ₹4 లక్షల వరకు ఆర్థిక సహాయం కూడా లభిస్తుంది.

**7.68**

కోట్లమంది రైతులకు 14 రాష్ట్రాల్లో 2025 డిసెంబరు 4 నాటికి గుర్తింపు లభించింది. 'పీఎం కిసాన్ యోజన' కింద రాష్ట్రాల పరిధిలో రైతులకు గుర్తింపు ఇవ్వడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది.

**2,096**

వ్యవసాయ అంకుర సంస్థలకు జాతీయ వ్యవసాయ అభివృద్ధి పథకం కింద 2019-20 నుంచి 2025-26 మధ్య సాంకేతిక-ఆర్థిక సహాయం అందుతోంది. తద్వారా వ్యవసాయ పారిశ్రామికవేత్తలతోపాటు ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభిస్తుంది.

- దేశంలోని 1.82 లక్షల గ్రామాలలో 2.76 కోట్ల స్వామిత్వ పథకం కార్డులు జారీ చేయగా, 3.28 లక్షల గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తయింది. ఈ నేపథ్యంలో 2026 మార్చి నాటికి 3.44 లక్షల గ్రామాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేయాలని లక్ష్యనిర్దేశం చేశారు.

- **వ్యవసాయ యంత్రీకరణ:** దేశంలో వివిధ పంటలు - వాటి సాగు కార్యకలాపాలలో వ్యవసాయ యంత్రీకరణ సగటు స్థాయి మారుతూంటుంది. నారు మడులు సిద్ధం చేయడంలో యంత్రీకరణ స్థాయి 70 శాతం కాగా- విత్తడం-నాట్లలో 40 శాతం, కలుపు తీతలో 33 శాతం, కోత-నూర్పిడిలో 34 శాతంగా ఉంది. ఈ ప్రక్రియలన్నిటా మొత్తం మీద సగటు యంత్రీకరణ స్థాయి 45 శాతంగా ఉంది.



### సంపద.... శ్రేయస్సు దిశగా ధనధాన్య కృషి యోజన

వికసిత భారత్ స్వప్న సాకారం దిశగా ప్రతి రంగంలో పురోగమనానికి అవిరళ కృషి కొనసాగుతోంది. ఇందులో భాగంగా రైతులకు మద్దతునిస్తూ 'పీఎం ధనధాన్య కృషి యోజన' సహా 2025లో ₹35,000 కోట్ల విలువైన 2 కొత్త పథకాలు అమలులోకి వచ్చాయి. ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమ విజయం ప్రాతిపదికగా ఈ పథకానికి రూపమిచ్చారు. దేశంలోని 112 వెనుకబడిన జిల్లాలపై దృష్టి సారించిన తరహాలోనే ప్రభుత్వం నేడు వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యంతో అటువంటి జిల్లాలను గుర్తించింది. ఆయా జిల్లాల్లో నిర్దిష్ట అవసరాల మేర అమలుకు వీలుగా 'పీఎం ధనధాన్య కృషి యోజన' నిబంధనలను రూపొందించారు. రెండో కార్యక్రమం కింద చేపట్టిన 'పప్పుధాన్యాల స్వావలంబన మిషన్' కింద వాటి ఉత్పత్తి పెంపు సహా భావి తరాలకు సాధికారత కల్పన లక్ష్యాన్ని కూడా నిర్దేశించారు.

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతోపాటు ఇతర రంగాల్లోనూ అనేక అవకాశాల కల్పన ద్వారా మద్దతిస్తోంది. ఈ మేరకు పశుపోషణ నుంచితేనెటీగల పెంపకం దాకా, మత్స్య సాగు నుంచి సేంద్రియ వ్యవసాయం వరకూ... కేంద్ర ప్రభుత్వం రైతులకు కొత్త బాటలు పరచింది. కిసాన్ రైలు ప్రారంభం, జాతీయ వెదురు మిషన్ వంటివి రైతుల ఆర్థిక


## వంట నూనెలు.. పప్పుధాన్యాలలో స్వావలంబన దిశగా చర్యలు

### జాతీయ వంట నూనెల మిషన్ - పామాయిల్ మిషన్

ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని 2021లో ₹11,040 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదించింది.

**6.5 లక్షల** హెక్టార్ల భూమిని 2025-26 కల్లా పామాయిల్ సాగు కిందకు తేవాలన్నది దీని లక్ష్యం. అలాగే, 2029-30 నాటికి ముడి పామాయిల్ ఉత్పత్తిని 28 లక్షల టన్నులకు పెంచాలని ప్రభుత్వం సంకల్పించింది.

**1.89** లక్షల హెక్టార్ల మేర భూమిని 2025 మార్చి నాటికి ఈ మిషన్ పరిధిలోకి తెచ్చారు. దీంతో దేశవ్యాప్తంగా పామాయిల్ సాగు విస్తీర్ణం 5.56 లక్షల హెక్టార్లకు చేరింది.






### జాతీయ వంటనూనెల మిషన్ - నూనెగింజలు

- వంట నూనెల ఉత్పత్తిలో స్వావలంబన దిశగా జాతీయ వంట నూనెల మిషన్ - నూనెగింజలకు 2024లో ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది.
- దేశంలో వీటి సాగు విస్తీర్ణాన్ని (2022-23నాటి) 29 మిలియన్ హెక్టార్ల స్థాయి నుంచి 2030-31కల్లా 33 మిలియన్ హెక్టార్లకు పెంచాలన్నది ఈ మిషన్ లక్ష్యం.
- అలాగే 2030-31 నాటికి 25.45 మిలియన్ టన్నుల వంట నూనెల ఉత్పత్తి సాధనకు లక్ష్య నిర్దేశం చేసుకోగా, దీని ద్వారా దేశీయ అంచనా అవసరాల్లో దాదాపు 72 శాతం తీరుతుంది.

### పప్పుధాన్యాల స్వావలంబన మిషన్

- ప్రధానమంత్రి 2025 అక్టోబరు 11న ₹11,440 కోట్ల బడ్జెట్తో (2025-26 నుంచి 2030-31 వరకు) పప్పుధాన్యాల స్వావలంబన మిషన్ను ప్రారంభించారు.
- దీనికింద మొత్తం 88 లక్షల ఉచిత విత్తన కిట్లు, 126 లక్షల క్వింటాళ్ల ధ్రువీకృత విత్తనాల పంపిణీ ద్వారా దాదాపు 2 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభిస్తుంది.

**దేశీయంగా 2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల టన్నులకు, సాగు విస్తీర్ణాన్ని 310 లక్షల హెక్టార్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ నేపథ్యంలో నాలుగేళ్లపాటు కనీస మద్దతు ధరతో కంది, మినుము, ఎర్ర కంది 100 శాతం కొనుగోలుకు ఈ పథకం హామీ ఇస్తోంది.**



స్థితితోపాటు జీవన నాణ్యత మెరుగుదల కృషిలో భాగమే. ఈ నేపథ్యంలో భారత్ నేడు ఓ కొత్త దశ వైపు సాగుతోంది. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల సమీపాన సముదాయాల ఏర్పాటు ద్వారా ఆహార తయారీ పరిశ్రమలతోపాటు పరిశోధన కేంద్రాలను కూడా వాటిలో నెలకొల్పుతారు. ప్రభుత్వం ఈ దిశగా చేపడుతున్న చర్యలను మనం “జై కిసాన్.. జై విజ్ఞాన్.. జై అనుసంధాన్”గా వ్యవహరించవచ్చు. ఈ మూడింటి బలంతో దేశంలోని రైతులజీవితాల్లో గణనీయ మార్పులు తథ్యం. మరోవైపు చిరుధాన్యాల (శ్రీ అన్న) సాగును ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం రైతులకు మరో మార్గం చూపుతోంది.

> “పప్పుధాన్యాల స్వావలంబన మిషన్ లక్ష్యం కేవలం దానికి మాత్రమే పరిమితం కాదు... అది భావి తరాలకు సాధికారతనిచ్చే ఉద్యమం కూడా. ఇందులో ‘పీఎం ధనధాన్య కృషి యోజన కీలక పాత్ర పోషిస్తుంది.”
>
> **నరేంద్ర మోదీ,** ప్రధానమంత్రి



చిరుధాన్యాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకిగల వ్యక్తిగత అనుబంధం వాటికి అంతర్జాతీయ ప్రాధాన్యం లభించేలా చేసింది. భవిష్యత్తులో రైతుల ఆదాయం పెరగడానికి 'శ్రీ అన్న' సాగు ఎంతగానో దోహదం చేస్తుంది. అలాగే, 21వ శతాబ్దపు వ్యవసాయ రంగానికి ప్రకృతి వ్యవసాయ విధానం విస్తరణ అత్యావశ్యకం. కాబట్టి, మన రైతులను ఈ విధానం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో లక్షలాది రైతులు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్లో భాగస్వాములయ్యారు. దేశవ్యాప్తంగా కొన్నేళ్ల వ్యవధిలో 10,000 రైతు ఉత్పత్తిదారు సంఘాలు ఏర్పడ్డాయి. మొత్తం మీద గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో విశేష మార్పులు వచ్చాయి. వంట నూనెలు, పామాయిల్ సంబంధిత కార్యక్రమం కూడా ప్రారంభమైంది. వంట నూనెల విషయంలో ఇది దేశాన్ని స్వయంసమృద్ధం చేయడగమేగాక రైతుల ఆదాయం కూడా పెంచుతుంది.

### కనీస మద్దతు ధరకు 1.5 రెట్లు: పంటకు గిట్టుబాటు ధర

దేశంలో వ్యవసాయ ఉత్పాదన పెంపు, సాగు వ్యయం తగ్గింపు, పంటకు గిట్టుబాటు ధరపై భరోసా దిశగా ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడు కీలక చర్యలు చేపట్టింది. వీటన్నిటి ఏకైక లక్ష్యం, సూత్రం రైతు సంక్షేమమే! ఈ మేరకు ఉత్పత్తి వ్యయానికి 50 శాతం లాభదాయకతను జోడించి కనీస మద్దతు ధర ప్రకటించాలని 2019లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కంది, మినుము, ఎర్ర కంది పంటలను కనీస మద్దతు ధరతో రైతుల నుంచి 100 శాతం కొనుగోలు చేస్తుంది. అయితే, మద్దతు ధరను ఉత్పత్తి వ్యయంపై 50 శాతం పెంచితే మార్కెట్ ప్రభావితం కాగలదన్న వాదన లోగడ వినిపించింది. అయినప్పటికీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు కట్టుబడుతూ, మొత్తం వ్యయంపై 50 శాతం లాభదాయకతతో కనీస మద్దతు ధరకు ప్రభుత్వం పంటలను కొనుగోలు చేస్తోంది.

### రైతు: దేశ పురోగమనంలో బలమైన భాగస్వామి

**దేశ పురోగమనంలో అన్నదాత బలమైన భాగస్వామి.. కాబట్టే, ఆరుగాలం శ్రమించే వారి నిబద్ధత స్వయంసమృద్ధ భారత్ కార్యక్రమ విజయానికి గణనీయంగా దోహదం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా రైతుల సాధికారతకు నిరంతరం శ్రమిస్తోంది. ఈ నేపథ్యంలో భావి తరాల కోసం భూసార పరిరక్షణ, జల సంరక్షణ, వనరుల వివేచనాత్మక వినియోగం అత్యంత కీలకం. 'మిషన్ లైఫ్', 'ఏక్ పేడ్ మా కే నామ్', 'అమృత సరోవర్' వంటి కార్యక్రమాలు ఈ స్ఫూర్తిని ప్రోదిచేస్తాయి. వ్యవసాయాన్ని మరింత సుస్థిరం, పర్యావరణ హితంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోంది. రానున్న కాలంలో సుస్థిర వ్యవసాయ పద్ధతులు, జల నిర్వహణ, 'ప్రతి బొట్టు జలానికీ అధిక ఫలం', ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ-సాంకేతికత వంటివి విలువ జోడింపులో కీలక పాత్ర పోషిస్తాయి. ఇందుకు అనుగుణంగా ఈ రంగాలన్నిటా యువత నవ్య దృక్పథంతో కదం తొక్కుతున్నారు. న్యూఢిల్లీలో 'పొంగల్' వేడుకలు నిర్వహించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ- ప్రకృతి వ్యవసాయంలో తమిళనాడు యువత కృషి అద్భుతమని ప్రశంసించారు. సుస్థిర వ్యవసాయ విప్లవం దిశగా ఆ రంగంలోగల రాష్ట్ర యువతరం ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు. మన జేబులు, కంచాలు నిండుగా ఉండటమే కాకుండా భూగోళం సురక్షితంగా ఉండటం కూడా అంతిమ లక్ష్యంలో ఒక భాగంగా ఉండాలని ఆయన సూచించారు.**

కొన్ని సందర్భాల్లో 50 శాతానికన్నా ఎక్కువగానూ రైతుకు లాభం చేకూరుస్తోంది. అయితే, కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అందువల్ల, రాష్ట్రాలు తక్కువగా కొనుగోలు చేసినా అసలు కొనకున్నా 'నాఫెడ్' వంటి సంస్థల ద్వారా స్వయంగా ఆ బాధ్యత స్వీకరించి, రైతుకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

దేశవ్యాప్తంగా 2004-2014 మధ్య కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేసిన ఖరీఫ్ పంటల పరిమాణం 46 కోట్ల 89 లక్షల టన్నులు మాత్రమే. అయితే, ప్రధానమంత్రి మోదీ నాయకత్వాన కొత్త ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి 81 కోట్ల 86 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. ఇక రబీ విషయానికొస్తే- ఆనాడు కొనుగోళ్లు 23 కోట్ల 2 లక్షల టన్నులకు పరిమితం కాగా, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 35 కోట్ల 40 లక్షల టన్నులు సమీకరించింది. నూనె గింజల పరంగానూ గతంలో 47,75,000 టన్నులు కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం 1.28 కోట్ల టన్నులు సమీకరించింది. పప్పు ధాన్యాల కొనుగోలు ఆనాడు 6 లక్షల టన్నులకు పరిమితం కాగా, నేడు 1.89 కోట్ల టన్నులకు పెరిగింది. మొత్తం మీద కనీస మద్దతు ధరకింద పంటల కొనుగోలు గత దశాబ్దంలో ₹7,41,000 కోట్లు కాగా, ఇప్పుడు ₹24,49,000 కోట్లకు చేరింది.

## జీఎస్టీ 2.0... రైతులు

నిరుడు (2025) దీపావళి పండుగకు కొద్ది రోజుల ముందు 'జీఎస్టీ 2.0' ద్వారా రైతులకు, పశుపోషకులకు ఖర్చులు తగ్గి, అదనపు ప్రయోజనం చేకూరింది. ట్రాక్టర్లు చౌకగా లభించడం వల్ల దాదాపు ₹40,000 దాకా ప్రత్యక్ష పొదుపు లభిస్తుంది. అలాగే రైతులు వాడే ఇతర వ్యవసాయ యంత్రాలపైనా పన్ను గణనీయంగా తగ్గింది. ఉదాహరణకు॥ వరి నాటు యంత్రాలపై ₹15,000, పవర్ టిల్లర్లపై ₹10,000, నూర్పిడి యంత్రాలపై ₹25,000 వరకు ఆదా అవుతుంది. బిందు, పిచికారీ సేద్య పరికరాలు, కోత యంత్రాలపైనా పన్ను గణనీయంగా తగ్గింది

.

## స్వర్ణ ప్రణాళికతో 2047 నాటి నవ భారత్‌కు రూపం

ప్రధానమంత్రి మోదీ ఎర్రకోట పైనుంచి ప్రసంగిస్తూ- వికసిత భారత్కు నాలుగు బలమైన మూలస్తంభాల గురించి ప్రస్తావించారు. ఈ నాలుగింటిలో రైతులు కూడా అంతర్భాగం. గత 11 ఏళ్లుగా రైతు సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. తదనుగుణంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెంచేందుకు నిరంతరం శ్రమిస్తోంది. ఇందులో భాగంగా వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖకు 2013-14 బడ్జెట్లో ₹21,933.50 కోట్ల కేటాయింపులతో పోలిస్తే 2025-26 బడ్జెట్లో 6 రెట్లు పెంచి, ₹1,27,290.16 కోట్లుగా ప్రకటించింది. బడ్జెట్లో ఈ పెరుగుదల వల్ల చిన్న రైతులకు అత్యధిక లబ్ధి చేకూరింది. ఉదాహరణకు॥ ఎరువుల రాయితీ కింద 2004–2014 మధ్య వారికి దక్కింది ₹5 లక్షల కోట్లు మాత్రమే కాగా, 2014–2024 మధ్య ₹13 లక్షల కోట్లు దాటింది.



**తమిళుల జీవనంలో పొంగల్ ఒక అమితానందదాయక పర్వదినం. అన్నదాతల కఠోర శ్రమతోపాటు భూమి, సూర్యుని పట్ల కృతజ్ఞతా భావానికి ఈ పండుగ ప్రతీక. ప్రకృతిలో, కుటుంబంలో, సమాజంలో సమతౌల్య పరిరక్షణ దిశగా మనకు మార్గనిర్దేశం చేసే పర్వదినమిది. ఈ నేపథ్యంలో 'లోహ్రీ, మకర సంక్రాంతి, మాఘ బిహు' వంటి పలురకాల పేర్లతో ఈ పండుగ సంబరాల ఉత్సాహం సందడి చేస్తోంది.**

**నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

రైతుల ఆదాయం పెంపు దిశగానూ సంప్రదాయ వ్యవసాయం సహా ప్రత్యామ్నాయాలను ప్రభుత్వం సూచిస్తోంది. ఆ మేరకు రైతులు ఇప్పుడు పశుపోషణ, మత్స్య సాగు, తేనెటీగల పెంపకంపై దృష్టి సారించి అదనపు ఆదాయం పొందుతున్నారు. ముఖ్యంగా చిన్న రైతులతోపాటు భూమిలేని కుటుంబాలకు సాధికారత కల్పించడం వల్ల దేశంలోని రైతులందరికీ ప్రయోజనం లభిస్తోంది.

వ్యవసాయం, రైతు సంక్షేమంపై శ్రద్ధ వహించగల ప్రభుత్వం కేంద్రంలో ఉన్నపుడే ఈ విజయాలన్నీ సాధ్యమని గత 11 ఏళ్లలో చేపట్టిన సమగ్ర కార్యక్రమాలు నిరూపిస్తున్నాయి. ఈ మేరకు విత్తనం నుంచి విపణి దాకా... పొలం నుంచి గిడ్డంగి వరకూ కొత్త విధానంతో ప్రభుత్వం సరికొత్త వ్యవస్థలను రూపుదిద్దుతోంది. తద్వారా దేశం వికసిత భారత్గా రూపొందడంలో వ్యవసాయం మూలస్తంభంగా మారుతోంది. ●



# విధానం నుంచి ఆవిష్కరణ దాకా

## యువతరం నిర్ణయాత్మక భాగస్వామ్యం

***వికసిత భారత్‌కు యువశక్తి ఒక అమూల్య సంపద. నవ్యోత్తేజం, ఆవిష్కరణాత్మకత, నాయకత్వ సామర్థ్యం నిండిన నేటి యువత తమ భవితకు తామే రూపమిస్తూ దేశానికీ దిశానిర్దేశం చేస్తోంది. ఈ నేపథ్యంలో యువత మేధోమథనంతోపాటు నాయకత్వ లక్షణాలను ప్రోదిచేస్తూ వికసిత భారత్ సాకారానికి వారిని సిద్ధం చేసే శక్తిమంతమైన వేదికగా "వికసిత భారత్ యువ సారథుల చర్చగోష్ఠి-2026"ను నిర్వహించారు. దేశ ప్రగతి ప్రణాళికలో వారు భాగస్వాములు కాగలరు కాబట్టే, "మీ సామర్థ్యం, ప్రతిభ, శక్తి నుంచి నేను నవ్యోత్తేజం పొందుతుంటాను" అని ఈ గోష్ఠి ముగింపు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.***

దేశం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే సందర్భం భారత్కు, యువతరానికి ఒక నిర్ణయాత్మక దశ. ఈ నేపథ్యంలో స్వామి వివేకానంద జయంతి నాడు ఈ కార్యక్రమం నిర్వహించడాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. "స్వామి వివేకానందను గుర్తుచేసుకుంటూ మనం ఏటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం నిర్వహిస్తాం. ఆయన ఆదర్శాల స్ఫూర్తితోనే "వికసిత భారత్ యువ సారథుల చర్చాగోష్ఠి" నిర్వహణకు ఇదే తేదీని ఎంచుకున్నారు. ఆయన జీవితం మనందరికీ మార్గనిర్దేశం చేసే కరదీపిక. ఆయన చూపిన బాటలో భారత ప్రగతి ప్రణాళికను రూపొందించడంలో యువతకు ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించే శక్తిమంతమైన వేదికగా దీన్ని ప్రధానమంత్రి అభివర్ణించారు. వికసిత భారత్ యువ సారథుల చర్చా గోష్ఠి కార్యక్రమం ఏటికేడు మరింత శక్తిమంతమైన వేదికగా రూపొందడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ కార్యక్రమంతో కోట్లాది యువత అనుసంధానం, 50 లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు, 30 లక్షల మందికిపైగా 'వికసిత భారత్ ఛాలెంజ్'లో పాల్గొనడం, దేశ పురోగమనం కోసం తమ ఆలోచనలను పంచుకోవడం వంటి ఎన్నో విశేషాల సమాహారమైన యువశక్తి భాగస్వామ్యం అసాధారణం" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ఈ గోష్ఠి ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ– లక్షలాదిగా యువత ఒక నిర్దిష్ట అంశం-లక్ష్యంపై తమ ఆలోచనలను మేళవిస్తూ మేధామథనం చేయడాన్ని మించిన గొప్ప కసరత్తు మరేముంటుంది? అన్నారు. మహిళల సారథ్యాన అభివృద్ధి, ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సదస్సులో వారు పంచుకున్న ఆలోచనలు ప్రధానమంత్రి మోదీని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

దేశ రూపాంతరీకరణలో అంకురావరణ వ్యవస్థ ఎంతో కీలకమైనదని ఆయన ఉదాహరించారు. ప్రపంచంలో అంకుర సంస్కృతి దశాబ్దాలుగా విస్తరిస్తున్నా, 2014కు ముందు దీనిపై భారత్ దృష్టి చాలా పరిమితంగా ఉండేదని గుర్తుచేశారు. ఈ మేరకు "మన దేశంలో 2014 వరకూ నమోదిత అంకుర సంస్థల సంఖ్య 500కన్నా తక్కువే. ఈ సంస్కృతి వేగం పుంజుకోవడానికి ముందు ప్రతి రంగంలోనూ ప్రభుత్వ జోక్యం అపరిమితంగా ఉండేది. మన యువతరం ప్రతిభాసామర్థ్యాలకు గుర్తింపు లేకపోవడమేగాక తమ కలలను నెరవేర్చుకునే అవకాశం వారికి లభించలేదు" అని పేర్కొన్నారు. ఈ సదస్సులో అంకుర సంస్థలపై వివరణాత్మక ప్రదర్శనల గురించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ... ప్రపంచంలో 50–60 ఏళ్ల కిందటే అంకుర సంస్కృతి మొదలై, క్రమేణా భారీ కార్పొరేషన్ల యుగంగా రూపాంతరం చెందిందని తెలిపారు. కానీ,








## వికసిత భారత్ యువ సారథుల చర్చాగోష్ఠి-2026 ముఖ్యాంశాలు...

- డిజిటల్ ఇండియా కార్యక్రమం దేశంలో సృజనకర్తల కొత్త తరాన్ని సృష్టించింది. సంస్కృతి, కంటెంట్, సృజన సహిత 'సృజనార్థిక వ్యవస్థ' (ఆరెంజ్ ఎకానమీ)లో భారత్ అద్భుత వృద్ధిని సాధిస్తోంది.
- మీడియా, చలనచిత్ర, గేమింగ్, సంగీతం, డిజిటల్ కంటెంట్ సహా వీఆర్-ఎక్స్ఆర్ తదితర రంగాల్లో భారత్ ప్రధాన ప్రపంచ కూడలిగా మారుతోంది.
- దేశంలోని యువ సృజనకర్తలకు 'వరల్డ్ ఆడియో-విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్' (వేవ్స్) ప్రయోజనకర వేదికగా మారింది.
- మరో పదేళ్లలో మెకాలే దురుద్దేశపూరిత విధానాలకు 200 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో 200 ఏళ్ల కిందటి ఆ పాప ప్రక్షాళన బాధ్యత ఈ తరంపై ఉంది. కాబట్టి, రాబోయే దశాబ్ద కాలంలో మనం ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.
- బానిస మనస్తత్వం నుంచి విముక్తితోపాటు మన వారసత్వానికి, మన ఆలోచనలకు సదా ప్రాధాన్యం ఇవ్వాలని స్వామి వివేకానందుని జీవితం మనకు బోధిస్తుంది.
- రామాయణ, మహాభారత ఇతిహాసాల నుంచి స్ఫూర్తిదాయక కథలను దేశ యువత గేమింగ్ ప్రపంచంలో భాగం చేయగలరు.
- దేశం ప్రారంభించిన తర్వాతి తరం సంస్కరణలన్నీ ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లా దూసుకుపోతున్నాయి. వీటికి మన యువశక్తే కేంద్రకం.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

## మన భక్తాంజనేయుడు అంతర్జాతీయ గేమింగ్ రంగాన్ని శాసించగలడు

గేమింగ్ ఇవాళ ఒక భారీ అంతర్జాతీయ మార్కెట్. భారత్ తన పురాణేతిహాసాలు ప్రాతిపదికగా ఆ ప్రపంచంలో ప్రవేశించడమే కాదు... మన భక్తాంజనేయుడు దాన్ని శాసించగలడని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తద్వారా భారత సంస్కృతి ఆధునిక రూపంలో ఎగుమతి కావడమేగాక సాంకేతికతను కూడా సద్వినియోగం చేసుకుంటుంది. దేశంలోని అనేక అంకుర సంస్థలు భారతీయ గాథలకు గేమింగ్ ప్రపంచంలో ఇప్పటికే అద్భుత ప్రాచుర్యం కల్పిస్తున్నాయి. పిల్లలు ఈ ఆటలు ఆడుతూ, భారత్ను చక్కగా అర్థం చేసుకోగలరు.

ఈ సందర్భంగా భారత్‌లో అంకుర సంస్థలపై చర్చ చాలా స్వల్పం. దేశవ్యాప్తంగా ఈనాడు ప్రతి రంగంలోనూ పెద్ద సంఖ్యలో అంకుర సంస్థలు పనిచేస్తున్నాయి. యువత సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటూ అంకుర సంస్థల విప్లవం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వ్యాపార సౌలభ్యం దిశగానూ సంస్కరణలు తెచ్చింది.

అంకుర భారత్, డిజిటల్ భారత్ సహా పన్నుల వ్యవస్థ నిబంధనానుసరణను సరళం చేసింది. ఐదారేళ్ల కిందటి దాకా అంతరిక్ష రంగాన్ని ముందుకు నడిపించే బాధ్యత ఒక్క 'ఇస్రో' భుజాలపైనే ఉండేది. ప్రభుత్వం ఈ రంగంలో ప్రైవేట్ సంస్థలకు ద్వారాలు తెరవడమే కాకుండా తదనుగుణ చట్టాన్ని, వ్యవస్థలను సిద్ధం చేసింది. ఫలితంగా నేడు 300కుపైగా అంకుర సంస్థలు ఈ రంగంలో పనిచేస్తున్నాయి. రక్షణ రంగం కూడా లోగడ ప్రభుత్వ కంపెనీలపైనే ఆధారపడి ఉండేది. ఇప్పటి ప్రభుత్వం ఈ పరిస్థితిని కూడా చక్కదిద్ది, అంకుర సంస్థలకు బాటలు వేసింది. దీనివల్ల రక్షణ రంగంలో నేడు 1,000కిపైగా అంకుర సంస్థలు పనిచేస్తున్నాయి. ఓ యువకుడు డ్రోన్లు తయారు చేస్తుంటే, మరొకరు యాంటీ-డ్రోన్ వ్యవస్థలను రూపొందిస్తున్నారు. ఇంకొకరు 'ఏఐ' కెమెరాలను సృష్టిస్తే, మరికొందరు రోబోటిక్స్ రంగంలో కృషి చేస్తూ దేశ పురోగమనానికి తమవంతు తోడ్పాటునిస్తున్నారు.

# భారత్‌కు ప్రపంచ సంస్థలన్నీ సానుకూలం
# పెట్టుబడులకు ఇదే సరైన సమయం



*ప్రపంచ నిపుణులు సహా అంతర్జాతీయ సంస్థలన్నీ నేడు భారత్‌పై 'సానుకూలత' ప్రదర్శిస్తున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) భారత్‌ను ప్రపంచ వృద్ధికి చోదక శక్తిగా అభివర్ణించింది. 'ఎస్ అండ్ పి' సంస్థ 18 ఏళ్ల తర్వాత భారత్ రేటింగ్‌ను ఉన్నతీకరించింది. 'ఫిచ్' తన రేటింగ్స్‌లో భారత స్థూల ఆర్థిక స్థిరత్వం, ద్రవ్య విశ్వసనీయతను ప్రశంసించింది. ఈ నెల 11నాటి వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీటన్నిటినీ ప్రస్తావిస్తూ- ఈ అవకాశాల సద్వినియోగానికి ఇదే సరైన సమయమని ఆత్మవిశ్వాసంతో పునరుద్ఘాటించారు....*

> వికసిత భారత్‌గా రూపొందాలనే లక్ష్యం వైపు దేశం దీక్షతో కృషి చేస్తోంది. ఈ దిశగా ప్రయాణంలో సంస్కరణల ఎక్స్‌ప్రెస్ కీలక పాత్ర పోషిస్తుంది. సంస్కరణ-సామర్థ్యం-సాఫల్యాల విజయ గాథే భారత్ వృద్ధిని చాటే శ్వేతపత్రం.
>
> **నరేంద్ర మోదీ,** *ప్రధానమంత్రి*

ప్రపంచం మొత్తం ఇవాళ భారత్‌ను విశ్వసిస్తోంది... అంతర్జాతీయ అనిశ్చితి నడుమ దేశంలో మునుపెన్నడూ లేనంత స్థిరత్వం కనిపించడమే ఇందుకు కారణం. దేశంలో నేడు రాజకీయ స్థిరత్వం, విధానాల కొనసాగింపు ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి కూడా ఇనుమడిస్తోంది. ఈ పరిణామాలు భారత్‌ను అపార అవకాశాల గనిగా మార్చాయి. ఈ నేపథ్యంలో సౌరాష్ట్ర-కచ్ ప్రాంతంలో పెట్టుబడులకు ఇదే సరైన సమయమనే సందేశాన్ని ఈ సదస్సు పంపుతున్నదని ప్రధానమంత్రి మోదీ వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సులో పేర్కొన్నారు. దేశం వికసిత భారత్గా రూపొందాలనే లక్ష్యం వైపు వేగంగా పరుగు తీస్తోంది. ఈ ప్రయాణంలో 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' కీలక పాత్ర పోషిస్తోంది. అందుకే, గమ్యం దిశగా ఈ ప్రస్థానం ఇక ఆగేది కాదని ప్రధానమంత్రి మోదీ పెట్టుబడిదారులకు హామీ ఇచ్చారు. ఈ పయనం సంస్థాగత రూపాంతరీకరణ వైపు సాగిందని, పెట్టుబడులలో ప్రతి పైసా అద్భుత రాబడి ఇవ్వగలదని వాగ్దానం చేశారు.

సౌరాష్ట్ర-కచ్ సంబంధిత రెండు రోజుల వైబ్రంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రధానమంత్రి మోదీ రాజ్‌కోట్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా 14 గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్టేట్ల నిర్మాణాన్ని ఆయన ప్రకటించారు. మరోవైపు 'జీఐడీసీ' వైద్య పరికరాల పార్కుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సదస్సులో జపాన్, దక్షిణ కొరియా, రువాండా, ఉక్రెయిన్ భాగస్వామ్య దేశాలుగా పాల్గొన్నాయి. మౌలిక సదుపాయాలు, పరిశ్రమ సంసిద్ధ శ్రామిక శక్తి నేడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత అవసరమైన వనరులని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ



## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్ సానుకూల ప్రభావం

- సంస్కరణల ఎక్స్‌ప్రెస్ అంటే ప్రతి రంగంలోనూ భావితరం సంస్కరణల అమలు. వీటిలో 'జీఎస్టీ' సంస్కరణలు అన్ని రంగాల మీద... ముఖ్యంగా వాటివల్ల ఎంతో లబ్ధి పొందిన 'ఎంఎస్ఎంఈ'లపై సానుకూల ప్రభావం చూపాయి. బీమా రంగంలో 100 శాతం 'ఎఫ్డీఐ'ని అనుమతించడం ద్వారా భారత్ భారీ సంస్కరణ తెచ్చింది. ఇది దేశంలోని ప్రతి పౌరుడికీ సార్వత్రిక బీమా రక్షణనిచ్చే కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తుంది.
- ఆదాయపు పన్ను చట్టాన్ని దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత ఆధునికీకరించగా, లక్షలాది పన్ను చెల్లింపుదారులకు గణనీయ ఉపశమనంతోపాటు సౌలభ్యం కూడా కలిగింది.
- చారిత్రక కార్మిక సంస్కరణలు ఇప్పుడు పరిశ్రమలు, వేతనాలు, సామాజిక భద్రతను ఏకీకృత చట్రంలోకి తెచ్చాయి. కార్మిక సంక్షేమం, పరిశ్రమల పురోగతి మధ్య సమతౌల్యం మెరుగుపడింది.
- అణు విద్యుత్ రంగంలోనూ భావితరం సంస్కరణలు అమలయ్యాయి. గత పార్లమెంటరీ సమావేశాల్లో ఆమోదం పొందిన 'శాంతి' చట్టం ద్వారా పౌర అణుశక్తి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి బాటలు పడ్డాయి. పెట్టుబడిదారులకు ఇదొక భారీ అవకాశం.

## గడిచిన దశాబ్దంలో అగ్రదేశాల సరసన చేరిన భారత్

- భారత్- వేగంగా పురోగమిస్తూ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు సిద్ధమవుతోంది.
- భారత్- 10 మొబైల్ ఫోన్లలో తొమ్మిదింటిని దిగుమతి చేసుకునే రోజులను అధిగమించి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఎదిగింది.
- భారత్- 'యూపీఐ' నేడు ప్రపంచంలోనే అగ్రస్థానంలోగల ప్రత్యక్ష డిజిటల్ లావాదేవీల వేదికగా మారింది.
- భారత్- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద అంకుర వ్యవస్థగా ఆవిర్భవించింది.
- భారత్- సౌర విద్యుదుత్పాదనలో ప్రపంచంలోని 3 అగ్ర దేశాలలో ఒకటిగా ఉంది.
- భారత్- పౌర విమానయాన రంగంలో మూడో అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది.
- భారత్- ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో నెట్వర్క్ గల తొలి మూడు దేశాల జాబితాలో చేరింది.
- భారత్- పాలు, జనరిక్ ఔషధ ఉత్పత్తిలో తొలి స్థానంలో ఉంది.
- భారత్- టీకాల తయారీలో ప్రపంచ ప్రధాన వాటాదారుగా ఉంది.

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా చూడటానికి 'క్యూఆర్' కోడ్‌ను స్కాన్ చేయండి.*



*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సెక్టార్ '10ఎ' నుంచి మహాత్మా మందిర్ వరకు అహ్మదాబాద్ మెట్రో రెండో దశలో మిగిలిన విభాగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత మాట్లాడుతూ- అహ్మదాబాద్లో మౌలిక సదుపాయాల బలోపేతంపై తమ నిబద్ధత వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ విభాగం పూర్తయితే అహ్మదాబాద్, గాంధీనగర్ ప్రజల 'జీవన సౌలభ్యం' గణనీయంగా మెరుగవుతుంది.*

విషయంలో గుజరాత్ పూర్తి భరోసా ఇస్తుంది. విద్య, నైపుణ్యాభివృద్ధికి తగిన అద్భుత అంతర్జాతీయ వ్యవస్థ ఇక్కడుంది. ఆస్ట్రేలియా, సింగపూర్ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా ఇక్కడి కౌశల్య స్కిల్ యూనివర్సిటీ యువతరాన్ని భవిష్యత్ సంసిద్ధులుగా రూపుదిద్దుతోంది. దేశంలో తొలి జాతీయ రక్షణ విశ్వవిద్యాలయం, గతిశక్తి విశ్వవిద్యాలయం ఇక్కడ ఇప్పటికే పనిచేస్తున్నాయి. రహదారులు, రైల్వే, గగన, జల మార్గాలు సహా రవాణా రంగాలన్నిటికీ తగిన నిపుణ మానవశక్తిని ఇవి సిద్ధం చేస్తున్నాయి.

# పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం
# భారతదేశంలో సౌర విప్లవం

*భారత్ సౌరశక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ కాలుష్య రహిత భవిష్యత్తు వైపు వేగంగా ప్రయాణిస్తోంది. నిర్దేశిత గడువుకు ముందే 100 గిగావాట్ల సౌరశక్తి సామర్థ్య సాధన లక్ష్యాన్ని అధిగమించింది. అలాగే, 2030 నాటికి 500 గిగావాట్ల కాలుష్య రహిత విద్యుత్తు ఉత్పాదనను, 2070 నాటికి నికర శూన్య ఉద్గార లక్ష్యాన్ని సాధించాలని లక్ష్యనిర్దేశం చేసుకుంది. ఇంధన రంగంలో దేశాన్ని, కుటుంబాలను స్వయంసమృద్ధం చేసే కృషిలో భాగంగా ప్రారంభించిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ఫిబ్రవరి 13న రెండో వార్షికోత్సవం నిర్వహించుకోనుంది. భారత సౌర విప్లవానికి ఈ పథకం సారథిగా రూపొందింది...*

పునరుత్పాదక ఇంధన స్వావలంబన వైపు పయనంలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం ఒక విప్లవాత్మక కార్యక్రమం. దీన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024 ఫిబ్రవరి 13న ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌరశక్తి పురోగమనాన్ని సదా ప్రోత్సహించాలని ఆయన అందర్నీ కోరారు. "నివాస వినియోగదారులు... ముఖ్యంగా యువతరం 'pmsuryaghar.gov.in' ద్వారా దరఖాస్తు చేసుకుని, ఈ పథకాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను" అని ప్రధానమంత్రి తన ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. అలాగే, "ఈ పథకం ప్రజలకు ప్రయోజనం కల్పించడంతోపాటు విద్యుత్తు బిల్లుల భారం తగ్గించి, ఉద్యోగాల సృష్టికి తోడ్పడుతుంది" అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి నేపథ్యంలో ₹75,021 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ పథకం కింద 55 లక్షలకుపైగా దరఖాస్తులు రావడంతోపాటు 21 లక్షలకుపైగా ఇంటి పైకప్పు సౌర వ్యవస్థలు కూడా ఏర్పాటయ్యాయి. ఇందుకోసం 8 లక్షల మందికిపైగా దరఖాస్తుదారులకు ₹11,000 కోట్లకుపైగా రుణాలు మంజూరయ్యాయి. ఈ పథకం ద్వారా లక్షలాది గృహాలకు సౌరశక్తి చౌకగా అందుబాటులోకి రావడమే కాకుండా



**భారత్‌లో వేగంగా పెరుగుతున్న ఇంటి పైకప్పు సౌర విద్యుత్ వ్యవస్థలు**
(గణాంకాలు 2026 జనవరి 9 వరకు..)

**55,48,468** దరఖాస్తులు అందాయి.

**21,36,142** ఇంటి పైకప్పు సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు.

**26,76,432** కుటుంబాలు ఈ పథకంలో భాగమయ్యాయి.

**7,879** మెగావాట్ల స్థాపిత సామర్థ్యం సాధించాం.

**₹15,153** కోట్ల మేర సబ్సిడీ కింద పంపిణీ అయింది.



## ఆదర్శ సౌర గ్రామ పథకం

**ఈ పథకంలో భాగమైన 'ఆదర్శ సౌర గ్రామం' కింద దేశంలోని ప్రతి జిల్లాలో ఒక గ్రామాన్ని సౌరశక్తి సమన్వితంగా తీర్చిదిద్దాలి. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాలను ఇంధన స్వయంసమృద్ధం చేయడం దీని లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం ₹800 కోట్లు కేటాయించగా, ఎంపికైన ప్రతి ఆదర్శ సౌర గ్రామానికీ ఈ నిధుల నుంచి ₹1 కోటి వంతున లభిస్తుంది. ఒక రెవెన్యూ గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక కావాలంటే అందులో జనాభా 5,000కు పైగా ఉండాలి. ప్రత్యేక హోదాగల రాష్ట్రాల్లో గ్రామ జనాభా 2,000కు పైగా ఉండాలి. గ్రామాల ఎంపిక కోసం పోటీ ప్రక్రియ నిర్వహిస్తారు. ఈ ఆదర్శ గ్రామాలన్నీ సౌరశక్తి వైపు విజయవంతంగా మళ్లాలని, దేశంలోని ఇతర గ్రామాలకు వాటిని ఆదర్శంగా నిలపాలని ప్రభుత్వం లక్ష్యనిర్దేశం చేసుకుంది.**

### పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం: ఆదాయం.. ఉపాధి.. పర్యావరణ పరిరక్షణ మార్గం

- **గృహ పొదుపు... ఆదాయ సృష్టి:** విద్యుత్ బిల్లులపై గణనీయ పొదుపుతో కుటుంబాలు ప్రయోజనం పొందుతాయి. ఇంటి పైకప్పు మీద 3 కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థతో నెలకు సగటున 300 యూనిట్లకు పైగా విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. కాబట్టి, సొంత సౌర వ్యవస్థల ద్వారా ఒనగూడే మిగులు విద్యుత్తును వారు పంపిణీ సంస్థలకు విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చు.
- **సౌర సామర్థ్యం విస్తరణ:** నివాస రంగంలో ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థను ఏర్పాటు చేస్తే దేశంలో అదనంగా 30 గిగావాట్ల సౌర విద్యుత్తు సామర్థ్యం సమకూరుతుందని అంచనా. ఇది భారత పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనకు గణనీయంగా దోహదం చేస్తుంది.
- **పర్యావరణ ప్రయోజనాలు:** ఈ రూఫ్టాప్ వ్యవస్థల జీవిత కాలం 25 ఏళ్లు కాగా, దాదాపు 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దీంతో 720 మిలియన్ టన్నుల మేర కర్బన ఉద్గారాలు తగ్గి, పర్యావరణంపై సానుకూల ప్రభావం ఉంటుంది.
- **ఉపాధి సృష్టి:** దేశవ్యాప్తంగా తయారీ రంగం సహా రవాణా, సరఫరా వ్యవస్థ, విక్రయాలు, వ్యవస్థాపన, కార్యకలాపాలు-నిర్వహణ వంటి వివిధ రంగాలతోపాటు ఇతరత్రా సేవల రంగాల్లో సుమారు 1.7 మిలియన్ల ప్రత్యక్ష ఉద్యోగాల సృష్టికి ఈ పథకం తోడ్పడుతుందని అంచనా.

## ఎంత రాయితీ లభిస్తుంది?

ఇంటి పైకప్పు సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుపై రాయితీ కోసం https://pmsuryaghar.gov.in జాతీయ పోర్టల్ ద్వారా ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏ పరిమాణంగల వ్యవస్థ అవసరమో, దాని ఏర్పాటు ద్వారా ఎంత ప్రయోజనం పొందగలరో కూడా ఈ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ వెబ్ సైట్లో నమోదు చేసుకున్న తర్వాత మీకు ఇచ్చిన వినియోగదారు సంఖ్య, మొబైల్ నంబరును ఉపయోగించి అందులో లాగిన్ కావచ్చు. అటుపైన ఫారం నింపి, విద్యుత్ పంపిణీ సంస్థ నుంచి ఆమోదం పొందాలి. అనంతరం ఒక నమోదిత డీలర్ ద్వారా సౌర వ్యవస్థను అమర్చుకుని, సంబంధిత సమాచారంతో నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేయాలి. విద్యుత్ సంస్థ దాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ధ్రువీకరిస్తుంది. చివరి దశలో మీ బ్యాంకు ఖాతా వివరాలను ఆన్లైన్లో సమర్పిస్తే, 30 రోజుల్లోగా రాయితీ సొమ్ము అందులో జమ అవుతుంది..

- వ్యక్తిగత గృహాలకు 'కిలోవాట్ పీక్' సామర్థ్యం ప్రకారం తొలి 2 కిలోవాట్లకు రూ.30,000, ఆ పైన ప్రతి అదనపు 'కిలోవాట్ పీక్'కు రూ.18,000 వంతున రాయితీ లభిస్తుంది. అయితే, మొత్తం మీద ప్రతి వ్యక్తిగత గృహానికి రాయితీ 3 కిలోవాట్ల స్థాయి వరకూ మాత్రమే వర్తిస్తుంది.
- గ్రూప్ హౌసింగ్ లేదా 'ఆర్‌డబ్ల్యుఏ'లకు, 500 కిలోవాట్ పీక్ సామర్థ్యం వరకు ప్రతి కిలోవాట్ పీక్కు రూ.18,000 మేర కేంద్ర ఆర్థిక సహాయం లభిస్తుంది. అయితే, ప్రత్యేక హోదాగల ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లదాఖ్, ఈశాన్య రాష్ట్రాలు సహా అండమాన్-నికోబార్, లక్షద్వీప్ వంటి కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో కేంద్ర ఆర్థిక సహాయం 10 శాతం అధికంగా లభిస్తుంది.
- కేంద్ర సహాయంతో పాటు పైకప్పు సౌర వ్యవస్థల ఏర్పాటుకు 5.75 శాతం వడ్డీతో హామీరహిత రుణం లభిస్తుంది.



సౌరశక్తి చోదిత గృహాల సంఖ్య వేగంగా పెరుగుతూ 1 కోటి ప్రతిష్ఠాత్మక లక్ష్య సాధనకు చేరువవుతోంది. ఈ పథకం విద్యుత్తు బిల్లుల భారం తగ్గించడంతోపాటు ఇంధన స్వావలంబన, పర్యావరణ సుస్థిరత, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తోంది. కాలుష్య రహిత ఇంధన లక్ష్యం సాధనలో భారత్ కృషికి ఈ పథకం కీలక మూలస్తంభంగా నిలుస్తోంది.

# ఆత్మనిర్భర భారత్ దిశగా పయనిస్తున్న
## వందే భారత్ ఎక్స్‌ప్రెస్

***వందే భారత్ రైలు ప్రయాణాన్ని మరింత వేగవంతంగా, సౌకర్యవంతంగా మాత్రమే కాకుండా, మరింత సురక్షితంగా కూడా తీర్చిదిద్దడం జరిగింది. ప్రస్తుతం, రెండు కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లతో సహా మొత్తం 166 వందే భారత్ రైళ్లు దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలను అనుసంధానిస్తున్నాయి. వందే భారత్ రైళ్లు 15 ఫిబ్రవరి 2019న ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటికే 7.5 కోట్లకు పైగా ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. ఇంతమంది ఈ అత్యాధునిక రైలులో ప్రయాణ అనుభూతిని పొందిన విషయం దాని ప్రజాదరణకు నిదర్శనంగా చెప్పవచ్చు...***



వందే భారత్ రైలులో ప్రయాణించిన ప్రయాణికుడు శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ, తన పట్నా నగర ప్రయాణం కోసం ఎప్పుడూ వందే భారత్‌లో ప్రయాణించేందుకే తాను ప్రాధాన్యత చూపుతానని చెప్పారు. ఈ రైలు ఎలాంటి అలసట లేకుండా, అత్యంత సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణమే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకత. ఈ రైలులో ప్రయాణించిన మరో ప్రయాణికుడు సంతోష్ గుప్తా తన అనుభవాన్ని తెలుపుతూ, ప్రయాణం ఎంతో సౌకర్యంగా ఉందని చెప్పారు. సౌకర్యవంతమైన సీట్లు, రైలు వేగం, ఆధునిక సదుపాయాలు ప్రయాణాన్ని అద్భుతంగా మార్చాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజు శ్రీధర్ కుమార్, సంతోష్ గుప్తా వంటి 7.5 కోట్లకు పైగా ప్రయాణికులు వందే భారత్ రైలులో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అనుభవించారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో తయారైన ప్రతీ రైలులో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. వీటిలో ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, తిరిగే సీట్లు,



ఇటీవల విదేశీయులు భారతీయ మెట్రోలు, రైళ్లపై వీడియోలు రూపొందించి, భారతీయ రైల్వేల్లో జరుగుతున్న విప్లవాన్ని ప్రపంచానికి తెలియజేస్తున్న విషయాన్ని నేను గమనించాను. ఇది 'మేడ్ ఇన్ ఇండియా'' వందే భారత్ రైలు. దీనిని నిర్మించడంలో మన భారతీయుల స్వేదం దాగి ఉంది. దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు కాళీ మాత నేల నుంచి కామాఖ్య మాత నేల వరకు అనుసంధానిస్తోంది. రాబోయే కాలంలో ఈ ఆధునిక రైలును దేశమంతటా విస్తరించనున్నారు. ఈ అత్యాధునిక స్లీపర్ రైళ్లను ప్రారంభించిన సందర్భంగా బెంగాల్, అసోం ప్రజలతో పాటు దేశ ప్రజానీకం అంతటికీ అభినందనలు తెలుపుతున్నాను.

**నరేంద్ర మోదీ**, *ప్రధానమంత్రి*





## హౌరా-గువాహటి మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు

నూతన సంవత్సర కానుకగా, 17 జనవరి 2026న భారతీయ రైల్వే దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించింది. హౌరా-గువాహటి మధ్య నడిచే ఈ తొలి వందే భారత్ స్లీపర్ రైలు అస్సాంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్, బోంగైగావ్ జిల్లాలు, అలాగే పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బిహార్, జల్పాయిగుడి, మాల్దా, ముర్షిదాబాద్, ఈస్ట్ బర్ద్వాన్, హుగ్లీ, హౌరా జిల్లాల గుండా ప్రయాణించి ఆ ప్రాంత ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలుకు సంబంధించిన పూర్తి స్థాయి పరీక్షలు, తనిఖీలు, ధ్రువీకరణలు విజయవంతంగా పూర్తయ్యాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

- ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. వాటిలో 11 త్రీ టియర్ ఏసీ కోచ్‌లు, నాలుగు 2-టియర్ ఏసీ కోచ్‌లు, 1 ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఈ రైలులో మొత్తం సుమారు 823 మంది ప్రయాణికులను తీసుకెళ్లే సామర్థ్యం ఉంటుంది.
- వందే భారత్ స్లీపర్ రైలులో ప్రయాణికులు ప్రాంతీయ వంటకాలను ఆస్వాదించనున్నారు.
- గువాహటి నుంచి ప్రారంభమయ్యే రైలులో అస్సామీ సంప్రదాయ వంటకాలు, కోల్‌కతా నుంచి ప్రారంభమయ్యే రైలులో బెంగాలీ సంప్రదాయ వంటకాలు అందిస్తారు.

### అందుబాటు ధరల్లో వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం

2025 డిసెంబర్ నాటికి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో **164** వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.

2025 సంవత్సరంలో భారతీయ రైల్వేలు **15** వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించాయి.

కొత్త వందే భారత్ స్లీపర్ రైలు రాత్రి ప్రయాణ అనుభూతిని పూర్తిగా మార్చివేయనుంది. దీర్ఘదూర ప్రయాణికుల కోసం వేగం, సౌకర్యం, ఆధునిక సదుపాయాలను ఇవి అందించనున్నాయి.

## 164 దేశవ్యాప్త వ్యవస్థగా రూపుదిద్దుకున్న 164 వందే భారత్ రైళ్లు

ప్రపంచంలోని అన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థిక అభివృద్ధికి మౌలిక వసతులు ప్రధాన ప్రేరక శక్తిగా నిలిచాయి. గణనీయమైన పురోగతి, అభివృద్ధి సాధించిన ప్రతి దేశంలో మౌలిక వసతుల అభివృద్ధే కీలక పాత్ర పోషించింది. భారతదేశం కూడా ఈ దిశలోనే వేగంగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో, 2019లో భారతదేశ ఆధునిక రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా ఒక్క రైలుతో ప్రారంభమైన వందే భారత్ రైలు, ఇప్పుడు 164 రైళ్ల నెట్‌వర్క్‌గా రూపాంతరం చెందింది. ఈ రైళ్లు ప్రతి నెలా లక్షలాది మంది ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. రైల్వే అభివృద్ధి వేగాన్ని మరింత పెంచేందుకు, 2021 ఆగస్టు 15న ఎర్రకోట ప్రాంగణం నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ప్రతి ప్రాంతాన్ని కలిపేలా 75 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపనున్నట్లు ప్రకటించారు.

- వందే భారత్ రైళ్లు వ్యాపారస్తుల ఉత్పాదకతను పెంచుతాయి.
- ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయి.
- రోడ్డు, విమాన ప్రయాణాలతో పోలిస్తే కర్బన ఉద్గారాలను కూడా తగ్గిస్తాయి.

### 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్'కు ప్రతీక..

వందే భారత్ ఎక్స్‌ప్రెస్ భారతీయ రైల్వేల సాంకేతిక సామర్థ్యానికి మాత్రమే కాదు, దేశ ఆధునిక రవాణా వ్యవస్థకు బలమైన పునాదిగా కూడా నిలుస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ, బిహార్ సహా దేశవ్యాప్తంగా ఈ రైలు అభివృద్ధి, అనుసంధానం, ప్రయాణికుల సౌకర్యాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది.



బయో-వ్యాక్యూమ్ శౌచాలయాలు ఉన్నాయి. ఇందులో జీపీఎస్ ఆధారిత ప్రయాణికుల సమాచార వ్యవస్థ నెలకొల్పారు. పూర్తిగా సీసీటీవీ కవరేజీని కలిగి ఉంది.

భారత్‌లో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019 వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఇది గంటకు 160 కిలో

## వందే భారత్ స్లీపర్ రైలు
### అత్యాధునిక సౌకర్యాలు, భద్రతా లక్షణాలు

**గరిష్టంగా గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సెమీ-హైస్పీడ్ రైలు**

- మెరుగైన కుషనింగ్‌తో ఎర్గోనామిక్ బెర్తుల రూపకల్పన
- సులభ ప్రవేశానికి ప్రవేశ ద్వారాల వద్ద సహా స్వయంచాలక తలుపులు
- మెరుగైన సస్పెన్షన్, తక్కువ శబ్దం వచ్చేలా మెరుగైన ప్రయాణ నాణ్యత
- 'కవచ్' భద్రతా సాంకేతికతతో సన్నద్ధం.
- పరిశుభ్రతను సమర్థవంతంగా నిర్వహించేందుకు డిస్ఇన్‌ఫెక్టెంట్ సాంకేతికత
- అధునాతన నియంత్రణ, భద్రతా వ్యవస్థలతో డ్రైవర్ కేబిన్
- ఏరోడైనమిక్ బాహ్య రూపకల్పన
- దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికుడు, ట్రైన్ మేనేజర్ / లోకో పైలట్ మధ్య కమ్యూనికేషన్ కోసం ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్
- అన్ని కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు.
- మెరుగైన అగ్ని భద్రత కోసం ఎలక్ట్రికల్ క్యాబిన్లు, మరుగుదొడ్లలో ఏరోసాల్ ఆధారిత అగ్ని గుర్తింపు సస్పెన్షన్ వ్యవస్థ





అమృత్ భారత్ రైలు

- అమృత్ భారత్ రైళ్లు పూర్తిగా నాన్-ఏసీ రైళ్లు. ప్రస్తుతం ఇవి 12 స్లీపర్ కోచ్‌లు, 8 జనరల్ కోచ్‌లతో ప్రయాణికులకు అత్యున్నత నాణ్యత గల సేవలను అందిస్తున్నాయి.
- 2026 ప్రారంభంలోనే 7 కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. 2025లో 13 రైళ్లు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 37 అమృత్ భారత్ రైళ్లు నడుస్తున్నాయి.



నమో భారత్ ర్యాపిడ్ రైల్

- నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవలు అధిక ఫ్రీక్వెన్సీ, ప్రాంతీయ అనుసంధానానికి రూపకల్పన చేయబడ్డాయి. ఇవి అధిక డిమాండ్ ఉన్న మార్గాల్లో తక్కువ, మధ్య దూర ప్రయాణాలను మరింత సులభతరం చేస్తాయి.
- ప్రస్తుతం దేశంలో భుజ్–అహ్మదాబాద్, జయనగర్–పాట్నా మధ్య రెండు నమో భారత్ ర్యాపిడ్ రైల్ సేవలు కొనసాగుతున్నాయి.

మీటర్ల వేగంతో ప్రయాణించింది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులు, పర్యాటకులకు ఒక గొప్ప వరంగా నిలిచింది. ఇది భారతదేశంలోని సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ఆర్థిక కేంద్రాలను అనుసంధానిస్తోంది. ఈ రైళ్లు దేశవ్యాప్తంగా 274కు పైగా జిల్లాలకు సేవలందిస్తున్నాయి. ఈ విస్తృత నెట్‌వర్క్ దేశమంతటా ప్రయాణం, పర్యాటకం, ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరుస్తోంది. ●



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# వాలీబాల్

## సమతుల్యతకు ప్రతీకైన ఆట

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.**

***భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతున్న తీరుపై ప్రపంచమంతా చర్చిస్తోంది. ఈ పురోగతి కేవలం ఆర్థిక రంగానికే పరిమితం కాకుండా, క్రీడా మైదానాల్లో ఆత్మవిశ్వాసం రూపంలో కూడా ప్రతిబింబిస్తోంది. గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వం ప్రతీ స్థాయిలో క్రీడా వ్యవస్థను బలోపేతం చేస్తూ రావడం వల్ల భారత క్రీడా రంగం నిరంతరంగా మెరుగుపడుతోంది. ఈ నిర్ణయాల్లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి 4న వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు...***

72వ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ జనవరి 4 నుంచి 11 వరకు వారణాసిలో నిర్వహించారు. 28 రాష్ట్రాలు, వివిధ సంస్థలను ప్రాతినిధ్యం వహిస్తున్న 58 జట్లకు చెందిన వెయ్యి మందికి పైగా క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, వాలీబాల్ సాధారణ క్రీడ కాదని, ఇది సమతుల్యత, సహకారానికి ప్రతీక అయిన ఆట అని పేర్కొన్నారు. బంతిని ఎప్పటికీ పైకి ఉంచే ప్రయత్నంలో దృఢ సంకల్పం ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. వాలీబాల్ ఆటగాళ్లను జట్టు భావనతో అనుసంధానిస్తుందని, ప్రతి ఆటగాడు 'టీమ్ ఫస్ట్' అనే మంత్రంతో ముందుకు సాగుతాడని చెప్పారు. ప్రతి ఆటగాడికి వేర్వేరు నైపుణ్యాలు ఉండవచ్చు, కానీ అందరూ జట్టు విజయం కోసమే ఆడతారు. భారత అభివృద్ధి కథనాన్ని వాలీబాల్‌తో పోలుస్తూ, ఏ విజయం ఒంటరిగా సాధ్యపడదనీ.. సమన్వయం, నమ్మకం, జట్టు సంసిద్ధతపై ఆధారపడి ఉంటుందని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి ఒక్కరికీ తనదైన పాత్ర, బాధ్యత ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని బుద్ధికుశలతతో నిర్వర్తించినప్పుడే విజయం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వం బడ్జెట్‌లో క్రీడల వాటాను గణనీయంగా పెంచిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నేడు భారత్‌లో క్రీడాకారుడే కేంద్రంగా క్రీడా నమూనా మారిందని, ప్రతిభ గుర్తింపు, శాస్త్రీయ శిక్షణ, పోషణ, పారదర్శక ఎంపికలపై దృష్టి సారించిందని తెలిపారు. జాతీయ క్రీడా పాలన చట్టం, ఖేలో భారత్ విధానం 2025 వంటి ప్రధాన సంస్కరణలను ప్రభుత్వం క్రీడారంగంలో అమలు చేసిందని చెప్పారు. ఖేలో ఇండియా, టాప్స్ వంటి కార్యక్రమాలు భారత్‌లో క్రీడా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకువస్తోందని ఆయన పేర్కొన్నారు.

*2030 కామన్‌వెల్త్ గేమ్స్ భారత్ వేదికగా నిర్వహించనున్నారు. అంతేకాకుండా, మరింత ఎక్కువ మంది క్రీడాకారులకు పోటీలో పాల్గొనే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి దేశం బలమైన ప్రయత్నాలు చేస్తోంది.*



**భారత్ అభివృద్ధి కథనానికి, వాలీబాల్ క్రీడకు మధ్య ఎంతో సారూప్యత ఉందని నేను భావిస్తున్నాను. వాలీబాల్ మనకు ఏ విజయం ఒంటరిగా సాధ్యం కాదని నేర్పుతుంది. సమన్వయం, నమ్మకం జట్టు సంసిద్ధతపై మన విజయం ఆధారపడి ఉంటుంది.**

**నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

# పూర్వోదయ మంత్రానికి చోదక శక్తి

# పశ్చిమ బెంగాల్

***కేంద్ర ప్రభుత్వపు 'పూర్వోదయ' నినాదం ఇప్పుడు కేవలం ఒక నినాదంగా మాత్రమే కాకుండా, పశ్చిమ బెంగాల్ అభివృద్ధి కోసం దిశానిర్దేశం చేసే మార్గదర్శక సూత్రంగా మారింది. భారతీయ రైల్వేలను ఆధునికీకరించేందుకు చేపట్టిన వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభం నుంచి ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల వరకు, పశ్చిమ బెంగాల్ పురోగతికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. జనవరి 17-18 తేదీలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాల్దాలో రూ.3,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను, అలాగే హుగ్లీ జిల్లా సింగూర్‌లో రూ.830 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.***







భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తూర్పు భారతదేశ సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ సంకల్పాన్ని మరింత బలపరుస్తూ, జనవరి మధ్యలో జరిగిన ప్రత్యేక పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్‌కు రూ.4,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కానుకగా అందించారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఈ అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ప్రధాని నరేంద్ర మోదీ 'పూర్వోదయ' మంత్రం రాష్ట్ర అభివృద్ధికి ఎలా కొత్త అధ్యాయాలను జోడిస్తున్నదో స్పష్టంగా చూపుతోంది. ఈ పవిత్రమైన పశ్చిమ బెంగాల్ నేల నుంచే భారతీయ రైల్వే ఆధునికీకరణ దిశగా మరో కీలక అడుగు పడింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో తయారైన వందే భారత్ స్లీపర్ రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభించారు. ఈ తొలి వందే భారత్ స్లీపర్ రైలు కాళీమాత నేల నుంచి కామాఖ్యమాత భూమితో కలుపుతోంది.

పశ్చిమ బెంగాల్‌కు దాదాపు ఆరు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా లభించాయి. ఇవి వారణాసి, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలకు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనున్నాయి. ప్రధాని రెండురోజుల పర్యటనలో పశ్చిమ బెంగాల్‌లో రైలు ప్రారంభోత్సవం అపూర్వమైనదిగా నిలిచింది. ప్రధాని మోదీ స్వయంగా, "గత 100 ఏళ్లలో 24 గంటల్లో ఇంత పని జరగలేదు" అని అన్నారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రచారం మరింత ఉధృతమైంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రజలకు ప్రయాణాలను, వ్యాపారాలను మరింత సులభతరం చేస్తాయి. రాష్ట్ర యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. ఈ రాష్ట్రానికి జలమార్గాల విషయంలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇది పశ్చిమ బెంగాల్ అభివృద్ధికే కాకుండా భారతదేశ అభివృద్ధికి కూడా అత్యంత కీలకం. తయారీ,

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

> **భారతదేశాన్ని అనుసంధానించడం మా ప్రాధాన్యం, దూరాలను తగ్గించడం మా లక్ష్యం.**
>
> **నరేంద్ర మోదీ,**
> *ప్రధాన మంత్రి*





## అభివృద్ధి మార్గంలో పశ్చిమ బెంగాల్

**₹4,080** కోట్ల విలువైన వివిధ రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులకు మాల్దాలో ప్రారంభోత్సవం, శంకుస్థాపన జరిగాయి.

- హౌరా-గువాహటి (కామాఖ్య) మధ్య దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.
- అంతర్గత జల రవాణా, ప్రాంతీయ అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడానికి బాలాగఢ్‌లో విస్తరించిన పోర్ట్ గేట్ వ్యవస్థకు శంకుస్థాపన జరిగింది.
- కోల్‌కతాలో అత్యాధునిక ఎలక్ట్రిక్ క్యాటమరాన్‌ను ప్రారంభించారు. ఇది కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మించిన అంతర్గత జల రవాణా కోసం రూపొందించిన ఆరు స్వదేశీ ఎలక్ట్రిక్ క్యాటమరాన్‌లలో ఒకటి.
- పశ్చిమ బెంగాల్ రైలు అనుసంధానాన్ని ఇతర రాష్ట్రాలతో మరింత బలోపేతం చేస్తూ 7 అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు.
- ఇందులో ఉన్న రైళ్లు: న్యూ జల్పాయిగుడి-నాగర్‌కోయిల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, న్యూ జల్పాయిగుడి–తిరుచిరాపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, అలీపూర్‌ద్వార్-ఎస్ఎంవీటీ బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, అలీపూర్‌ద్వార్-ముంబై (పన్వేల్) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, కోల్‌కతా (హౌరా)-ఆనంద్ విహార్ టెర్మినల్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, కోల్‌కతా (సీల్దా)-బనారస్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, కోల్‌కతా (సాంత్రాగాచి)-తాంబరం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.
- పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగింది. వీటిలో బాలుర్‌ఘాట్-హిలీ మధ్య కొత్త రైలు మార్గం, న్యూ జల్పాయిగుడిలో తదుపరి తరం ఫ్రైట్ మెయింటెనెన్స్ సదుపాయాలు, సిలిగురి లోకో షెడ్ అప్‌గ్రేడేషన్, జల్పాయిగుడి జిల్లాలో వందే భారత్ రైళ్ల నిర్వహణ సదుపాయాల ఆధునీకరణ ఉన్నాయి.
- న్యూ కూచ్ బెహార్-బామన్‌హాట్, న్యూ కూచ్ బెహార్-బోమన్‌హాట్ మధ్య రైలు మార్గాల విద్యుదీకరణను దేశానికి అంకితం చేశారు. ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతో కూడిన రెండు కొత్త రైలు సేవలను కూడా ప్రారంభించారు.
- జయరాంబాటి-బరోగోపీనాథ్‌పూర్-మయనాపూర్ కొత్త రైలు మార్గాన్ని ప్రారంభించారు.
- జాతీయ రహదారి-31డి లోని ధూప్‌గురి-ఫలకటా విభాగం పునర్నిర్మాణం, నాలుగు లైన్లుగా విస్తరించేందుకు శంకుస్థాపన జరిగింది.

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాల్లో పశ్చిమ బెంగాల్‌ను ప్రధాన కేంద్రంగా మార్చే నిర్ణయాలు ఇవే. నేడు భారత్ బహుళ విధ అనుసంధానం, హరిత గమనశీలతపై విశేషంగా దృష్టి సారిస్తోంది. రవాణాను సులభతరం చేయడానికి నౌకాశ్రయాలు, అంతర్గత జలమార్గాలు, జాతీయ రహదారులు, విమానాశ్రయాలను పరస్పరం అనుసంధానిస్తున్నారు. దీని వల్ల లాజిస్టిక్స్ ఖర్చులు, ప్రయాణ సమయం రెండూ తగ్గుతున్నాయి. మత్స్యకార, సముద్ర ఆహార ఉత్పత్తి, ఎగుమతులలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. ఈ రంగంలో పశ్చిమ బెంగాల్ దేశానికి నాయకత్వం వహించాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టి.

### ఆధునికత, స్వావలంబన

భారతీయ రైల్వే వ్యవస్థ ఆధునికంగా, స్వావలంబనతో ముందుకు సాగుతోంది. రైల్వే మార్గాలన్నింటినీ విద్యుదీకరిస్తున్నారు. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. భారతదేశంలో తయారైన లోకోమోటివ్‌లు, రైల్వే కోచ్‌లు, మెట్రో కోచ్‌లు భారత సాంకేతికతకు ప్రతీకలుగా మారుతున్నాయి. నేడు అమెరికా, యూరోప్ కంటే ఎక్కువ లోకోమోటివ్‌లు భారత్‌లో తయారవుతున్నాయి. ప్రయాణికుల రైలు కోచ్‌లు, మెట్రో కోచ్‌లను ప్రపంచంలోని అనేక దేశాలకు భారత్ ఎగుమతి చేయడం ప్రారంభించింది. దీని ద్వారా ఆర్థిక వ్యవస్థకు లాభం చేకూరుతూ, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడుతున్నాయి. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌ను కూడా కలుపుకొని దేశవ్యాప్తంగా 150కు పైగా వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వీటితో పాటు ఆధునిక, హైస్పీడ్ రైళ్ల సంపూర్ణ నెట్‌వర్క్ అభివృద్ధి చెందుతోంది. ఇది పశ్చిమ బెంగాల్‌లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోంది.




ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# ఆర్థిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణలో సమతుల్యత సాధిస్తున్న అసోం

***భారత్ నేడు ప్రకృతి, ప్రగతిని సమన్వయంగా ముందుకు తీసుకెళ్తూ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలుస్తోంది. దీనికి ప్రతీకగా, జనవరి నెలలో అసోంలోని కలియాబోర్‌లో సుమారు రూ.7,000 కోట్ల వ్యయంతో కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. భారతదేశ జీవ వైవిధ్యానికి అమూల్యమైన ఆభరణంగా భావించే కాజిరంగాను కాపాడేందుకు ఈ ప్రత్యేక ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. అదే సమయంలో అసోంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ఆయన ప్రశంసించారు.***

భారత అభివృద్ధికి చోదక శక్తి లాంటి ఈశాన్య ప్రాంతం ఎన్నో దశాబ్దాల పాటు అనేక అభివృద్ధి సమస్యను ఎదుర్కొంది. దేశం పట్ల అక్కడి ప్రజల మనసుల్లో నెలకొన్న మానసిక దూరం, ప్రాంతాల మధ్య దూరం కారణంగా, దేశ అభివృద్ధి ఇతర ప్రాంతాల్లోనే జరుగుతోందన్న భావన నెలకొంది. దీని ప్రభావం ఆర్థిక వ్యవస్థపైనే కాకుండా నమ్మకంపైన కూడా పడింది. ఈశాన్య భారతాన్ని 70 సార్లకు పైగా స్వయంగా సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ భావనను మార్చేందుకు కృషి చేశారు. ఈశాన్య అభివృద్ధిని ఆయన ప్రాధాన్యతగా తీసుకున్నారు. రహదారులు, రైల్వేలు, విమాన మార్గాలు, జలమార్గాల ద్వారా అస్సాంను అనుసంధానించే పనులను ఒకేసారి ప్రారంభించారు. నేడు ఆ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈశాన్య భారతం, దాని ద్వారంగా ఉన్న అస్సాం ఇప్పుడు అభివృద్ధి గాథను లిఖిస్తున్నాయి. కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు ఈ ప్రయత్నాల కొనసాగింపే. కాజిరంగా, అక్కడి వన్యప్రాణులను రక్షించడం కేవలం పర్యావరణ

> ఈ అనుసంధాన విస్తరణ, ఈశాన్య ప్రాంతం ఇకపై అభివృద్ధికి దూరంగా లేదనే విశ్వాసాన్ని కలిగిస్తుంది. ఈశాన్య ప్రాంతం ఇక దూరం కాదు. ఈ ప్రాంతం ఇప్పుడు మన హృదయాలకు దగ్గరగా ఉంది, ఢిల్లీకి సైతం దగ్గరగా ఉంది.
>
> **నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*

పరిరక్షణ మాత్రమే కాదు, అస్సాం భవిష్యత్తుపట్ల, రాబోయే తరాల పట్ల ఉన్న బాధ్యత కూడాకాజిరంగా కేవలం ఒక జాతీయ పార్క్



## అసోం రాష్ట్రానికి అభివృద్ధి కానుకలు

- రూ. 6,950 కోట్లకు పైగా వ్యయంతో కలియాబోర్‌లో 86 కిలోమీటర్ల పొడవైన కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.
- ఈ ప్రాజెక్టులో కాజిరంగా జాతీయ పార్క్ గుండా వెళ్లే 35 కిలోమీటర్ల ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్, 21 కిలోమీటర్ల బైపాస్ విభాగం, అలాగే ప్రస్తుత జాతీయ రహదారి-715లోని 30 కిలోమీటర్ల విభాగాన్ని రెండు లేన్ల నుంచి నాలుగు లేన్లకు విస్తరించడం కూడా ఉన్నాయి.
- గువాహటి (కామాఖ్య)-రోహ్‌టక్, దిబ్రూగఢ్-లక్నో (గోమతి నగర్) మధ్య నడిచే రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు.
- బోడో వర్గానికి చెందిన చారిత్రక సాంస్కృతిక ఉత్సవం "బాగురుంబా దూహౌ 2026" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడో సమాజానికి చెందిన 10,000 మందికి పైగా కళాకారులు బాగురుంబా నృత్యాన్ని ప్రదర్శించారు.
- బాగురుంబా నృత్యం శాంతి, సౌభాగ్యం, ఆనందం, సామూహిక సౌహార్ద్రానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇది బోడో నూతన సంవత్సర పండుగలైన బ్విసాగు, డొమాసితో సన్నిహితంగా అనుసంధానమై ఉంది.

### రికార్డు సృష్టించిన బాగురుంబా దూహౌ

ఈశాన్య భారతం ఇప్పుడు ఢిల్లీ గుండెల్లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హృదయంలో ఉంది. జనవరి మధ్యలో అసోంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా ఈ ఆప్యాయత మరోసారి స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో బోడో సమాజానికి చెందిన బిడ్డలు బాగురుంబా ప్రదర్శనతో కొత్త రికార్డును నెలకొల్పారు. పది వేల మందికి పైగా కళాకారుల ఉత్సాహం, ఖామ్ డప్పుల లయ, సిఫుంగ్ వాయిద్యపు మధుర స్వరంతో ఆ ఆకట్టుకునే క్షణాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. బాగురుంబా అనుభూతి నలువెల్లా ప్రతిధ్వనించి, "అభివృద్ధి, వారసత్వం" అనే మంత్రాన్ని మరింత బలపరిచింది. "బాగురుంబా దూహౌ" కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. గొప్ప బోడో సంప్రదాయాన్ని గౌరవించే ఒక మాధ్యమం.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

మాత్రమే కాదు; అది అసోం అంతరాత్మ. ఇది భారతదేశ జీవ వైవిధ్యానికి అమూల్యమైన ఆభరణం కూడా. యునెస్కో దీనికి ప్రపంచ వారసత్వ స్థల హోదాను కల్పించింది.

### ఈ ప్రాజెక్టు ఎందుకు అవసరమైంది?

కాజిరంగా ఒంటి కొమ్ము ఖడ్గమృగానికి నివాసం. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నది ఉప్పొంగినప్పుడు అతిపెద్ద సవాలును ఎదుర్కొంటుంది. ఆ సమయంలో వన్యప్రాణులు ఎత్తైన ప్రాంతాలను ఆశ్రయించడానికి ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలో అవి జాతీయ రహదారిని దాటాల్సి వస్తుంది. అప్పుడు ఖడ్గమృగాలు, ఏనుగులు, జింకలు రహదారి పక్కన చిక్కుకుపోతాయి. రహదారి నిరంతరం పనిచేస్తూనే, అడవులను, అక్కడి వన్యప్రాణులు సురక్షితంగా ఉండేలా చూడాలన్నదే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నం. ఈ దృక్పథంతో కలియాబోర్ నుంచి నుమాలిగఢ్ వరకు సుమారు 90 కిలోమీటర్ల పొడవునా ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.7,000 కోట్లు. ఇందులో సుమారు 35 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్ ఉంటుంది. ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు, ఏనుగులు, పులులు వంటి జంతువుల సంప్రదాయ కదలిక మార్గాలను దృష్టిలో ఉంచుకుని ఈ కారిడార్ రూపకల్పన చేశారు. ఈ కారిడార్ ఎగువ అసోం, అరుణాచల్ ప్రదేశ్ మధ్య అనుసంధానాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

### ఈశాన్య భారత అభివృద్ధికి ద్వారంగా అసోం

అసోం అభివృద్ధి మొత్తం ఈశాన్య భారత అభివృద్ధికి కొత్త ద్వారాలను తెరుస్తోంది. రైల్వే అనుసంధానం పెరగడం సామాజికంగానూ, ఆర్థికంగానూ లాభాలను అందిస్తోంది. అందుకే ఈశాన్య ప్రాంతానికి అనుసంధానతను పెంచడం అత్యంత కీలకం. గతంలో అసోంకు రైల్వే బడ్జెట్‌లో కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే లభించేవి. ఇప్పుడు అది రూ.10,000 కోట్లకు పెరిగింది. ఈ పెరిగిన పెట్టుబడులు విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడ్డాయి. 2026 జనవరిలో కలియాబోర్ నుంచి ప్రారంభించిన మూడు కొత్త రైలు సేవలు అసోం రైల్వే అనుసంధానంలో ఒక ముఖ్యమైన విస్తరణకు ప్రతీకగా నిలుస్తున్నాయి.





# సర్వ మానవాళికి బుద్ధుని జ్ఞానం

*భారతదేశం सर्वजन हिताय, सर्वजन सुखाय (అందరి సంక్షేమం, ఆనందం కోసం) అనే సూత్రానికి కట్టుబడి ఉంది. ఇదే భగవాన్ గౌతమ బుద్ధుడు మనకు బోధించాడు. బుద్ధ భగవానుడి జ్ఞానం, ఆయన చూపిన మార్గం సమస్త మానవాళికి చెందినది. అది కాలాతీతం, కాలానుగుణంగా మారనటువంటిది. ఈ ఏడాది జనవరి 3 వ తేదీన న్యూఢిల్లీలోని రాయ్ పిథోరా సాంస్కృతిక సముదాయంలో పిప్రాహ్వా నుంచి తీసుకొచ్చిన బుద్ధ భగవానుడి పవిత్ర అవశేషాలపై నిర్వహించిన అంతర్జాతీయ ప్రదర్శనను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు...*

భారతదేశం బుద్ధ భగవానుడి పవిత్ర అవశేషాలను సంరక్షించే దేశమే కాకుండా, ఆయన సంప్రదాయాన్ని కాపాడుతూ, కొనసాగిస్తూ ఉంది. పిప్రాహ్వా, వైశాలి, దేవ్ని మోరి, నాగార్జునకొండల్లో లభించిన బుద్ధ భగవానుడికి సంబంధించిన అవశేషాలు బుద్ధుని సందేశానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. శాస్త్రం, ఆధ్యాత్మికత, ఈ రెండు అంశాల్లో భారతదేశం ఈ అవశేషాలను కాపాడుతూ సంరక్షిస్తోంది. బుద్ధ భగవానుడి బోధనలు తన జీవితంపై ఎంతో లోతైన ప్రభావం చూపాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన జన్మస్థలం వాడ్‌నగర్ ఒకప్పుడు బౌద్ధ విద్యకు ప్రధాన కేంద్రంగా ఉండేది. బుద్ధ భగవానుడు తన తొలి ఉపదేశం ఇచ్చిన సారనాథ్ ఇప్పుడు తన కార్యస్థలమని ప్రధానమంత్రి చెప్పారు. ప్రభుత్వ బాధ్యతల నడుమ విరామ సమయాల్లో కూడా, ఒక యాత్రికుడిగా బౌద్ధ తీర్థస్థలాలను సందర్శిస్తూ వస్తున్న విషయాన్ని ప్రధానమంత్రి పేర్కొన్నారు.ప్రధాన మంత్రిగా తనకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ తీర్థస్థలాలను

> బుద్ధ భగవానుడి సంఘర్షణ, ఆధిపత్యం మార్గం కాకుండా సమన్వయంతో నడిచే మార్గాన్ని ప్రపంచానికి చూపించారు. ఇదే భారతదేశం మూల తత్వం. ఆలోచనల శక్తి, భావోద్వేగాల లోతుతో మానవాళి హితాన్ని దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ సంక్షేమ మార్గాన్ని భారత్ స్వీకరించింది. ఇదే దృక్పథంతో 21వ శతాబ్దపు ప్రపంచానికి భారత్ తన వంతు సహకారం అందిస్తోంది.
>
> **నరేంద్ర మోదీ,** *ప్రధాన మంత్రి*



## శతాబ్దం తర్వాత పిప్రహ్వా అవశేషాల పునరాగమనం

- పిప్రహ్వాకు సంబంధించిన అసలైన పవిత్ర అవశేషాలు, పురాతన వస్తువులతో కూడిన ఈ ప్రదర్శనను తొలిసారిగా ప్రజల ముందుకు తీసుకువచ్చారు.
- 1898లో కనుగొన్న పిప్రహ్వా అవశేషాలు ప్రాథమిక బౌద్ధ ధర్మంపై జరిగే పురావస్తు అధ్యయనాల్లో ప్రధాన స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఇవి బుద్ధ భగవానుడి నేరుగా సంబంధం ఉన్న అత్యంత పురాతనమైన, చారిత్రకంగా అత్యంత ప్రాముఖ్యత గల అవశేష సమాహారాలలో ఒకటి.
- పురావస్తు ఆధారాలు పిప్రహ్వా స్థలాన్ని ప్రాచీన కపిలవస్తుతో అనుసంధానిస్తున్నాయి. ఈ ప్రదర్శన ద్వారా బుద్ధ భగవానుడి బోధనలతో భారతదేశానికి ఉన్న లోతైన, నిరంతర నాగరిక సంబంధాన్ని ప్రతిబింబింపజేస్తున్నారు.
- ప్రభుత్వ నిరంతర ప్రయత్నాలు, సంస్థల మధ్య సహకారం, ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఈ అవశేషాల తాజా పునరాగమనం సాధ్యమైంది.
- ఇతర విభాగాలలో 'పిప్రహ్వా పునర్దర్శనం', 'బుద్ధ భగవానుడి జీవితం – దృశ్యాలు' వంటి అంశాలు ఉన్నాయి.
- ఈ ప్రదర్శనకు సమగ్ర ఆడియో–విజువల్ అంశాలను కూడా పొందుపర్చారు. ఇవి బుద్ధ భగవానుడి జీవితంపై సులభంగా అర్థమయ్యే అవగాహనను అందిస్తాయి.

## ప్రపంచవ్యాప్తంగా బౌద్ధ స్థలాల అభివృద్ధికి భారత్ నాయకత్వం

- నేపాల్‌లో భూకంపం సంభవించి ప్రాచీన స్తూపాలు దెబ్బతిన్నప్పుడు, వాటి పునర్నిర్మాణానికి భారత్ సహాయం అందించింది.
- మయన్మార్‌లోని బగాన్‌లో భూకంపం తర్వాత, 11కి పైగా పగోడాల సంరక్షణకు భారత్ సహకరించింది.
- జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లాలో బౌద్ధ కాలానికి చెందిన ఒక ప్రధాన బౌద్ధ స్థలం కనుగొనబడింది. అక్కడ సంరక్షణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.
- శ్రావస్తి, కపిలవస్తు, కుశీనగర్‌లలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.
- బోధ్ గయలో ఒక కన్వెన్షన్ సెంటర్‌తో పాటు ధ్యానం, లౌకికజ్ఞాన కేంద్రం (ఎక్స్‌పీరియన్స్ సెంటర్) స్థాపించబడింది.
- శ్రావస్తి, కపిలవస్తు, కుశీనగర్‌లలో ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.
- సాంచి, నాగార్జున సాగర్, అమరావతిలో యాత్రికుల కోసం అధునాతన సదుపాయాలు అభివృద్ధి చేశారు.
- భారతదేశంలోని అన్ని బౌద్ధ యాత్రా స్థలాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించేందుకు దేశంలో బౌద్ధ సర్క్యూట్‌ను రూపొందిస్తున్నారు.
- అభిధమ్మ, బుద్ధ భగవానుడి బోధనలు పాలి భాషలో ఉన్నందున, విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం పాలి భాషకు శాస్త్రీయ భాష హోదాను కల్పించింది.

సందర్శించే సౌభాగ్యం లభించిందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 125 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారత వారసత్వం తిరిగి స్వదేశానికి చేరిందని, భారత సాంస్కృతిక సంపద మళ్లీ మనకు లభించిందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. నేటి నుంచి భారత ప్రజలు భగవాన్ బుద్ధుని పవిత్ర అవశేషాలను దర్శించి, ఆయన ఆశీస్సులు పొందగలుగుతారని చెప్పారు. ప్రధాని విదేశీ పర్యటనల్లో భాగంగా ఏ దేశానికైనా వెళ్లినప్పుడు, అక్కడి ప్రజల మధ్యకు భగవాన్ బుద్ధుని వారసత్వానికి సంబంధించిన ఒక ప్రతీకను తీసుకురావడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. చైనా, జపాన్, కొరియా, మంగోలియా దేశాలకు వెళ్లినప్పుడు అక్కడికి బోధివృక్షం మొక్కలను తీసుకెళ్లిన విషయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

### ఖిలా రాయ్ పిథోరా – భారత గౌరవవంతమైన చరిత్రకు ఆది పీఠం

ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన ప్రదేశం స్వయంగా ఎంతో విశిష్టమైనదిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఖిలా రాయ్ పిథోరా ప్రాంతం భారతదేశపు ఘనమైన చరిత్రకు సాక్ష్యమని, దాదాపు వెయ్యేళ్ల క్రితం అప్పటి పాలకులు బలమైన గోడలతో చుట్టుముట్టిన ఒక నగరాన్ని ఇక్కడ స్థాపించారని ఆయన తెలిపారు. ఇదే చారిత్రక నగర సముదాయంలో, ఆధ్యాత్మికతతో నిండిన, సద్గుణాలతో కూడిన ఒక విశిష్టమైన చరిత్రాత్మక అధ్యాయం కూడా అవతరించిందని ఆయన పేర్కొన్నారు.




# వైవిధ్యాన్ని ప్రజాస్వామ్య బలంగా మార్చుకున్న భారత్

***భారతదేశంలో ప్రజాస్వామ్యం అంటే చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందడం. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ భావనతో, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి వ్యక్తి కోసం పాటుపడుతోంది. దీని ఫలితంగా గత కొన్ని సంవత్సరాల్లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, 2026 జనవరి 15న పార్లమెంట్ భవన సముదాయంలోని సెంట్రల్ హాల్‌లో కామన్వెల్త్ స్పీకర్లు ప్రిసైడింగ్ అధికారుల 28వ సదస్సు (CSPOC)ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు.***

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయంలో, ఇంతటి వైవిధ్యం ఉన్న దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ భారత్ అదే వైవిధ్యాన్ని తన ప్రజాస్వామ్య బలంగా మలచుకుంది. భారతదేశంలో ప్రజలే సర్వోన్నతులు కాబట్టే ఇక్కడ ప్రజాస్వామ్యం అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలు, కలలకు ప్రాధాన్యం ఇచ్చామని, వాటి మార్గంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా వివిధ ప్రక్రియల నుంచి సాంకేతికత వరకూ అన్నింటినీ ప్రజాస్వామ్యీకరించామని ఆయన అన్నారు. ఈ ప్రజాస్వామ్య భావనే భారతదేశం రక్తంలో, మనసుల్లో, సంస్కృతిలో ప్రవహిస్తోందని తెలిపారు. ప్రజా ప్రయోజనం, శ్రేయస్సు, సంక్షేమమే మన విలువలు... ఈ విలువలను మనకు ప్రజాస్వామ్యమే ప్రసాదించిందని ఆయన స్పష్టం చేశారు.

> భారతదేశం ప్రజాస్వామ్య సంస్థలు, ప్రజాస్వామ్య ప్రక్రియలు.. ప్రజాస్వామ్యానికి స్థిరత్వాన్ని, వేగాన్ని, విస్తృతి అందిస్తాయని నిరూపించింది.
>
> **నరేంద్ర మోదీ**
> *ప్రధాన మంత్రి*






## సవాళ్లను ఎదుర్కొన్న భారత ప్రజాస్వామ్య విలువలు

తమిళనాడులో లభించిన 10వ శతాబ్దానికి చెందిన ఒక శాసనం, ప్రజాస్వామ్య విలువలతో విధులు నిర్వర్తించిన గ్రామ సభను వివరిస్తుంది. అందులో బాధ్యత, నిర్ణయాలు తీసుకునే విధానాలకు స్పష్టమైన నియమాలు ఉన్నాయి. భారత ప్రజాస్వామ్య విలువలు పదేపదే పరీక్షించబడ్డాయి. వైవిధ్యం వాటికి మద్దతుగా నిలిచింది. ప్రతి తరం వాటిని మరింత బలపరిచింది. ప్రపంచం భారత్‌ను అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తిస్తోంది. దీనిని ప్రజాస్వామ్యానికి తల్లిగా కూడా పిలుస్తారు. చర్చ, సంభాషణ, సమష్టి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం భారత్‌లో ఎంతో పురాతనమైనది. 5 వేల సంవత్సరాలకు పైగా ప్రాచీనమైన భారత పవిత్ర గ్రంథాలు, వేదాల్లో, ప్రజలు సమావేశమై సమస్యలను చర్చించి, సమాలోచనలు చేసి, సమ్మతితో నిర్ణయాలు తీసుకున్న సభల గురించి ప్రస్తావనలు ఉన్నాయి.

### పలు పార్లమెంటరీ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ సమావేశాల్లో భాగంగా పలువురు ప్రముఖ పార్లమెంటరీ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. వీరిలో కెనడా హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్, శ్రీలంక పార్లమెంట్ స్పీకర్, సీషెల్స్ జాతీయ అసెంబ్లీ స్పీకర్, మాల్దీవుల పీపుల్స్ మజ్లిస్ స్పీకర్, కెన్యా జాతీయ అసెంబ్లీ స్పీకర్, గ్రెనడా సెనేట్ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ప్రావిన్సెస్ డిప్యూటీ ఛైర్‌పర్సన్, అలాగే దక్షిణాఫ్రికా జాతీయ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఉన్నారు.

*ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

*భారత పార్లమెంట్ గతంలో 1971, 1986, 2010 సంవత్సరాల్లో కామన్‌వెల్త్ దేశాల స్పీకర్లు, అధ్యక్షుల సదస్సుకు ఆతిథ్యం ఇచ్చింది.*

### ప్రపంచ వేదికపై భారత్ పెరుగుతున్న గౌరవం

- భారత్ అమలు చేస్తున్న యూపీఐ ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ చెల్లింపు వ్యవస్థ.
- భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద టీకాల ఉత్పత్తిదారు.
- భారత్ ప్రపంచంలోనే అత్యధికంగా పాలు ఉత్పత్తి చేసే దేశం.
- భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు.
- భారత్‌కు ప్రపంచంలో మూడవ అతిపెద్ద అంకుర వ్యవస్థ ఉంది.
- భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్.
- భారత్‌కు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ ఉంది.
- భారత్‌కు ప్రపంచంలో మూడవ అతిపెద్ద మెట్రో రైల్ నెట్‌వర్క్ ఉంది.

కామన్వెల్త్ దేశాల మొత్తం జనాభాలో సుమారు 50 శాతం భారత్‌లోనే నివసిస్తోంది. కామన్వెల్త్ దేశాల సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పట్ల భారత్ పూర్తి బాధ్యతతో తన కట్టుబాట్లను నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈరోజు ప్రపంచం అసాధారణ మార్పుల దశను ఎదుర్కొంటున్న సమయంలో, గ్లోబల్ సౌత్ ఒక కొత్త మార్గాన్ని రూపొందించుకోవాల్సిన సమయం ఇదేనని అన్నారు. ప్రతి అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్ ప్రయోజనాల కోసం భారత్ బలంగా వాదిస్తోంది. భారత్‌లో జరిగే ఏ వినూత్న ఆవిష్కరణ అయినా గ్లోబల్ సౌత్, కామన్వెల్త్ దేశాలన్నింటికీ ఉపయోగపడాలనే నిరంతర ప్రయత్నమే భారతదేశానిదని ఆయన స్పష్టం చేశారు. ●



జాతీయ అంకుర సంస్థల దినోత్సవం — జనవరి 16

# "స్టార్టప్ ఇండియా కేవలం ఒక పథకం కాదు, రంగురంగుల స్వప్నం"

***నేడు భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా ఎదిగింది. స్టార్టప్ ఇండియా ప్రారంభించిన తర్వాత గత దశాబ్దంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలే దీనికి ప్రధాన కారణం. ప్రభుత్వ విధానాలు అంతరిక్షం, రక్షణ వంటి రంగాల్లోకి కూడా అంకుర సంస్థలు ప్రవేశించేందుకు అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేశాయి. జాతీయ స్టార్టప్ దినోత్సవం సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంకుర వ్యవస్థకు చెందిన పలువురు ఔత్సాహిక వ్యవస్థాపకులతో సంభాషించారు...***

ఉద్యోగాలను కోరుకునే దేశం నుంచి ఉద్యోగాలను సృష్టించే దేశంగా భారత్‌ను మారుస్తూ, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, వ్యాపారస్ఫూర్తిని పెంపొందించడం, పెట్టుబడుల ఆధారిత వృద్ధికి దారి వేయడం అనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 జనవరి 16న స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత దశాబ్దంలో స్టార్టప్ ఇండియా భారత్ యొక్క ఆర్థిక, ఆవిష్కరణల వ్యవస్థలో విడదీయరాని భాగంగా మారింది. ఇది సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేసి, మూలధనం, మార్గదర్శకత్వానికి ప్రాప్యతను పెంచింది. గత పది సంవత్సరాల్లో భారత్ అంకుర వ్యవస్థ అపూర్వమైన వృద్ధిని సాధించింది.

జాతీయ అంకుర సంస్థల దినోత్సవం సందర్భంగా స్టార్టప్ ఇండియా దశాబ్ది వేడుకల కోసం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "సరికొత్త, అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క భవిష్యత్తును చూస్తున్నాను." అని పేర్కొన్నారు.

> పిల్లల్లో ఆవిష్కరణల సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. యువత దేశ సమస్యలకు పరిష్కారాలు అందించేందుకు హ్యాకథాన్‌లను ప్రారంభించాం. వనరుల లోపం వల్ల ఆలోచనలు మరుగున పడిపోకుండా ఉండేందుకు ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశాం.
>
> **నరేంద్ర మోదీ**, ప్రధానమంత్రి

## ప్రధానమంత్రి మోదీ మంత్రం...కఠోర శ్రమ అనే శిఖరాన్ని అధిరోహించి కొత్త గమ్యస్థానాలను చేరుకోవడం

అయితే కొత్త గమ్యస్థానాలు ఎలా చేరుకుంటాం? అందుకోసం మనం కఠోర శ్రమ అనే శిఖరాన్ని చేరుకున్నట్టు నిరూపించాలి. అందుకే ఇలా అంటారు: उद्यमेन हि सिद्ध्यन्ति, कार्याणि न मनोरथैःఅంటే కేవలం కోరికలతో కాదు, పరిశ్రమతోనే కార్యాలు సిద్ధిస్తాయి. పరిశ్రమకు తొలి అర్హత ధైర్యం. ఈ రోజు మీరు ఉన్న స్థాయికి చేరుకోవడానికి అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించి ఉంటారు. అతి పెద్ద సంకటాన్ని తీసుకుని ఉంటారు. గతంలో దేశంలో తెగింపు తీసుకోవడం నిరుత్సాహపరచబడేది. కానీ నేడు అది తీసుకోవడం ప్రధాన అంశంగా మారింది. నెలవారీ జీతం దాటి ఆలోచించే వారిని ఇప్పుడు కేవలం అంగీకరించడమే కాదు, గౌరవించడమూ జరుగుతోంది. ఒకప్పుడు మూసగా ఉన్నాయని భావించిన ఆలోచనలు నేడు ఫ్యాషన్‌గా మారుతున్నాయి.

తనకు కూడా యువతలాగే రిస్క్ తీసుకోవడం ఇష్టమని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. కొన్ని పనులు రాజకీయంగా పెద్ద ప్రమాదం కలిగినవని ప్రజలు చెప్పినప్పటికీ, వాటిని తన కర్తవ్యంగా భావించి తాను చేయడానికి ముందుకు వెళ్లేవాడినని చెప్పారు. దేశానికి అవసరమైనది ఏదైనా ఎవరో ఒకరు చేయాల్సిందే అన్నది తన విశ్వాసమని ఆయన అన్నారు. నష్టం జరిగితే అది తన నష్టమే అవుతుంది. కానీ లాభం జరిగితే అది నా దేశంలోని కోట్లాది కుటుంబాలకు లాభం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు.




ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఈ మాటలు స్టార్టప్ ఇండియా 10 సంవత్సరాల విజయగాథను సారాంశంగా తెలియజేస్తున్నాయి. పది సంవత్సరాల క్రితం, స్టార్టప్ ఇండియాను విజ్ఞాన్ భవన్‌లో 500–700 మంది యువత సమక్షంలో ప్రారంభించారు. కానీ 2026 జనవరి 16న, ఈ ప్రయాణానికి పదేళ్లు పూర్తైన సందర్భంగా జరిగిన వేడుకలకు అంతటి ఉత్సాహంతో ప్రజలు తరలివచ్చారు. భారత్ మండపంలో స్థలం కూడా మిగలలేదు.

2025 సంవత్సరంలో దాదాపు 44,000 కొత్త అంకుర సంస్థలు భారత్‌లో నమోదు అయ్యాయి. స్టార్టప్ ఇండియా ప్రారంభమైనప్పటి నుంచి ఒకే సంవత్సరంలో ఇది అతిపెద్ద పెరుగుదల. ఈ గణాంకాలు మన స్టార్టప్ ఎకోసిస్టమ్ ఆవిష్కరణలు, వృద్ధికి ఎలా దోహదపడుతోందో స్పష్టంగా చూపిస్తున్నాయి. గతంలో కొత్త వ్యాపారాలు లేదా పరిశ్రమలు ప్రధానంగా పెద్ద పారిశ్రామిక కుటుంబాల పిల్లల ద్వారానే ప్రారంభించబడేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. నేడు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచే కాకుండా గ్రామాల నుంచి కూడా యువత తమ స్వంత అంకుర సంస్థలను ప్రారంభిస్తున్నారు. ఈ రోజు 45 శాతానికి పైగా స్టార్టప్‌లలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు. అలాగే మహిళలు నేతృత్వం వహించే స్టార్టప్‌లకు నిధుల సమకూర్పులో భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద వ్యవస్థగా నిలిచింది.

అంకుర సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి సంభాషిస్తూ, స్టార్టప్ ఇండియా కేవలం ఒక పథకం మాత్రమే కాదని, అది ఒక "రెయిన్‌బో విజన్" అని అన్నారు. ఇది వివిధ రంగాలను కొత్త అవకాశాలతో అనుసంధానించే ఒక సాధనం. ముందుకు సాగుతున్నప్పుడు, మన ఆకాంక్షలు భాగస్వామ్యాలకే పరిమితం కాకూడదు. ప్రపంచ నాయకత్వాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి. కొత్త ఆలోచనలపై పనిచేసి సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలి. ఇప్పుడు మన అంకుర సంస్థలు తయారీ రంగంపై మరింత దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చింది. సాంకేతిక రంగంలో ప్రత్యేకమైన ఆలోచనలతో ముందంజ వేయాలి. వచ్చే పది సంవత్సరాల్లో కొత్త స్టార్టప్ ధోరణులు, సాంకేతికతల్లో భారత్ ప్రపంచానికి నాయకత్వం వహించాలన్న లక్ష్యాన్ని మనం నిర్దేశించుకోవాలి అని ప్రధాని పేర్కొన్నారు.



గణతంత్ర దినోత్సవం

# స్వేచ్ఛకు ప్రతీక,
## రాజ్యాంగానికి.. ప్రజాస్వామిక విలువలకు ప్రతిరూపం

*ప్రజాస్వామ్యం బలోపేతం, రాజ్యాంగ విలువల పరిరక్షణతోపాటు వికసిత భారత్ రూపకల్పనలో మన నిబద్ధతను పునరుద్ఘాటించడంలో గణతంత్ర దినోత్సవం స్ఫూర్తినిస్తుంది. దేశ పురోగమనం దిశగా సమష్టి సంకల్పంతో ముందడుగు వేయడానికి నవ్యోత్తేజమిచ్చే సందర్భమిది. ఈ 77వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆమె ప్రసంగంలోని కొన్ని ముఖ్యాంశాలు సంక్షిప్తంగా...*

### రాజ్యాంగం: ప్రపంచంలోనే అతిపెద్ద గణతంత్ర దేశానికి పునాది

ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద గణతంత్ర దేశానికి మూల పత్రం మన రాజ్యాంగం. ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంవంటి ఆదర్శాలు మన గణతంత్రాన్ని నిర్వచిస్తాయి. మన రాజ్యాంగ రూపకర్తలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ ఐక్యతా స్ఫూర్తికి, దేశ ఐక్యతకు పటిష్ఠమైన పునాది వేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ మన దేశాన్ని ఏకీకృతం చేశారు. ఉత్తరం నుంచి దక్షిణం దాకా... తూర్పు నుంచి పడమర వరకూ మన పూర్వికులు ప్రాచీన సాంస్కృతిక కలబోతతో ఐక్యతను ప్రోదిచేశారు. ఈ ఐక్యతా స్ఫూర్తిని ప్రోత్సహించే ప్రతి ప్రయత్నం అత్యంత ప్రశంసనీయం!

### వందేమాతరం గేయరచనకు 150 ఏళ్లు

మన జాతీయ గేయం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో నిరుడు నవంబరు 7వ తేదీ నుంచి వేడుకలు నిర్వహించుకుంటున్నాం. భరతమాత దివ్యసుందర మూర్తిని ప్రస్తుతించే ఈ ప్రార్థన గేయం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని నింపుతుంది. ప్రసిద్ధ జాతీయవాద కవి సుబ్రహ్మణ్య భారతి తమిళ భాషలో రాసిన ఓ గీతంలో "వందే మాతరం యెన్బోమ్" అని ప్రబోధించారు. "మనమంతా వందే మాతరం అందాం" అని దీనికి అర్థం. ఆయన రచించిన ఈ గీతం వందేమాతరం స్ఫూర్తితో ప్రజలను మరింతగా అనుసంధానించింది. ఇతర భారతీయ భాషలలోనూ ఈ గీయాన్ని అనువదించగా, విశేష ప్రాచుర్యం పొందింది. ఈ గేయాన్ని శ్రీ అరబిందో ఆంగ్లంలోకి అనువదించారు. గౌరవనీయులైన బంకించంద్ర చటోపాధ్యాయ రచించిన 'వందేమాతరం' మన

గేయాత్మక జాతీయ ప్రార్థన. ఇక నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి నుంచి పౌరులంతా... ముఖ్యంగా యువతరం స్ఫూర్తి పొందాలనే ధ్యేయంతో ఆయన జయంతిని మనం 2021 నుంచి 'పరాక్రమ దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నాం. నేతాజీ ఇచ్చిన 'జై హింద్' నినాదం మన జాతీయ ప్రతిష్ఠకు ప్రతీక.

## చైతన్యభరిత గణతంత్ర నిర్మాణం.. మరింత శక్తిమంతంగా రూపుదిద్దడం

మన త్రివిధ సాయుధ దళాల వీర సైనికులు మాతృభూమి రక్షణలో సదా అప్రమత్తంగా ఉంటూ తమ కర్తవ్యం నిర్వర్తిస్తున్నారు. ప్రజల, దేశ అంతర్గత భద్రతలో మన పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారు. మన రైతులు ఆరుగాలం కఠోరంగా శ్రమిస్తూ దేశ ప్రజానీకం కోసం ఆహారం సమకూరుస్తున్నారు. దేశంలోని అనేకమంది మార్గదర్శకులు, ప్రతిభావంతులైన మహిళలు అనేక రంగాల్లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నారు. అత్యంత ప్రవీణులైన మన వైద్యులు, నర్సులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది యావత్తూ చిత్తశుద్ధితో ప్రజారోగ్య పరిరక్షణలో తమవంతు పాత్ర పోషిస్తున్నారు. నిబద్ధతగల మన పారిశుధ్య కార్మికులు దేశ పరిశుభ్రత పరిరక్షణకు పాటుపడుతున్నారు. జ్ఞానఖనులైన ఉపాధ్యాయులు భావితరాలను తీర్చిదిద్దుతున్నారు. మన అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు దేశ ప్రగతికి కొత్త దిశను నిర్దేశిస్తున్నారు. చెమటోడ్చే మన కార్మికులు దేశ పురోగమనానికి బాటలు వేస్తున్నారు. నిపుణులైన చేతివృత్తుల వారు, ప్రతిభగల కళాకారులు, రచయితలు మన సుసంపన్న సంప్రదాయాలకు ఆధునిక రూపమిస్తున్నారు. వివిధ రంగాల నిపుణులు దేశ సర్వతోముఖాభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తున్నారు. శక్తిమంతులైన మన వ్యవస్థాపకులు దేశాన్ని స్వయంసమృద్ధం చేయడానికి అపారంగా శ్రమిస్తున్నారు.

## బేటీ బచావో... బేటీ పఢావో

దేశాభివృద్ధిలో మహిళల క్రియాశీల, సాధికార భాగస్వామ్యం అత్యంత కీలకం. వారి ఆరోగ్యం, విద్య, భద్రత, ఆర్థిక సాధికారత దిశగా జాతీయ స్థాయిలో సాగుతున్న కృషి అనేక రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ఎంతగానో పెంచింది. 'బేటీ బచావో.. బేటీ పఢావో' కార్యక్రమం బాలికా విద్యను విశేషంగా ప్రోత్సహించింది. 'ప్రధానమంత్రి జన్ధన్ యోజన' కింద ఇప్పటిదాకా 57 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరిస్తే– వీటిలో దాదాపు 56 శాతం మహిళలవే కావడం విశేషం. మన అక్కచెల్లెళ్లు, భరతమాత పుత్రికలు నేడు దుస్సంప్రదాయాల అడ్డుగోడలను బద్దలు కొడుతూ ముందడుగు వేస్తున్నారు. మన పంచాయతీ రాజ్ సంస్థలలో మహిళా ప్రతినిధులు దాదాపు 46 శాతంగా ఉన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' మహిళల రాజకీయ సాధికారతను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని లక్ష్యనిర్దేశం చేసుకుంది. మహిళల సారథ్యంలో అభివృద్ధి భావనకు ఇది అసాధారణ బలాన్నిస్తుంది.

### 'ఆది కర్మయోగి' కార్యక్రమం

**'ఆది కర్మయోగి' కార్యక్రమం ద్వారా గిరిజనులలో నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ దిశగా ఇటీవలి కాలంలో గిరిజన సామాజిక మహోజ్వల చరిత్రను దేశ ప్రజలకు పరిచయం చేయడం లక్ష్యంగా ప్రదర్శనశాలల నిర్మాణం వంటి అనేక చర్యలు చేపట్టింది. వారి సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా గిరిజన సమూహాల్లో సంప్రదాయాలు-ఆధునిక పురోగమనం మధ్య సామరస్యం దిశగా ఆరోగ్య, విద్యా రంగాలలో అమలు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయి.**

## డిజిటల్ చెల్లింపులు

డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మన ప్రజానీకం విశేషంగా అనుసరిస్తున్నారు. ప్రపంచ డిజిటల్ లావాదేవీలలో సగానికి పైగా భారత్లో నమోదు కావడం ఇందుకు నిదర్శనం. ఓ చిన్న దుకాణంలో వస్తువు కొనుగోలు నుంచి ఆటోరిక్షాలో ప్రయాణం దాకా డిజిటల్ చెల్లింపు విధానం అంతర్జాతీయ సమాజానికి ఒక అద్భుత ఉదాహరణగా మారింది.

## ఆపరేషన్ సిందూర్

మన దేశం నిరుడు ఆపరేషన్ సిందూర్ ద్వారా సరిహద్దుకు ఆవల ఉగ్రవాద మౌలిక సదుపాయాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసింది. ఉగ్రవాద ప్రధాన స్థావరాలు నుగ్గునూచ కాగా, అనేక మంది ఉగ్రవాదులు హతమయ్యారు. రక్షణ రంగంలో మన స్వావలంబనను ఆపరేషన్ సిందూర్ చారిత్రక విజయం నిరూపించింది. భరతభూమిలో జన్మించడం మనకు దక్కిన గొప్ప అదృష్టం.. మాతృభూమి గురించి కవి గురు రవీంద్రనాథ్ ఠాగూర్ ఇలా అన్నారు: "అమార్ దేశేర్ మాటీ, తోమార్ పోరే ఠెకాయ్ మాతా" అంటే–"పవిత్రమైన నా దేశపు నేలా! నీ పాదపద్మాలకు శిరసాభివందనం" అని అర్థం. బలమైన దేశభక్తి భావనను మరింత శక్తిమంతం చేయడానికి గణతంత్ర దినోత్సవం ఒక అవకాశమని నా విశ్వాసం. 'దేశమే ప్రధానం' తారకమంత్రంగా మనదైన గణతంత్రానికి మనమంతా సమష్టి కృషితో మరింత వైభవం తెద్దాం! ●



# వందేమాతరం

## పరాక్రమం.. సంస్కృతి స్ఫూర్తితో ప్రతిధ్వని

ఈ ఏడాది 77వ గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువల శక్తిని, దేశ ప్రగతిశీల ప్రయాణాన్ని ఘనంగా చాటింది. కర్తవ్యపథ్‌లో నిర్వహించిన అద్భుత భారత సైనిక బలాన్ని, సాంస్కృతిక వైవిధ్యాన్ని, స్వయంసమృద్ధ భారత్ దృక్కోణాన్ని కళ్లకు కట్టింది. రాష్ట్రపతి శుభాకాంక్షల సందేశం నుంచి త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన, అత్యాధునిక రక్షణ వ్యవస్థలు, వివిధ రాష్ట్రాల ఆకర్షణీయ శకటాల కవాతు వరకూ... అనుక్షణం జాతీయ ప్రతిష్ఠ ఉజ్వలమై ప్రకాశించింది. గణతంత్ర దినోత్సవ మరపురాని మధుర క్షణాలను ఈ చిత్రమాలిక కనువిందుగా ప్రదర్శిస్తూ- దేశ ఐక్యత, సమగ్రత, నిరంతర పురోగమన స్ఫూర్తిని మన ఎదుట సాక్షాత్కరింపజేస్తుంది.



77వ గణతంత్ర దినోత్సవ కవాతును పూర్తిగా వీక్షించడానికి 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి.





కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ప్రధాని మోదీ స్వాగతం.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి సహా త్రివిధ దళాల అధిపతులతో కలిసి జాతీయ యుద్ధ స్మారకం వైపు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.



కర్తవ్యపథ్‌లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పౌరులకు ప్రధాని మోదీ అభివాదం.




ఈ ఏడాది వేడుకల ఇతివృత్తం ‘150 వసంతాల వందేమాతరం’.





గణతంత్ర దినోత్సవం-2026 వేడుకల ముఖ్య అతిథులైన యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డ కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్తో కలిసి వేదిక వద్దకు చేరుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.




పాకిస్థాన్ భూభాగంలో ఉగ్రవాద నిరోధక సునిశిత దాడులను ప్రదర్శిస్తున్న ఆపరేషన్ సింధూర్ శకటం.



సీఆర్పీఎఫ్ పురుషుల బృందానికి తొలిసారి నాయకత్వం వహిస్తున్న జమ్మూకశ్మీర్ యువతి సిమ్రాన్ బాల.





దేశం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు కర్తవ్యపథ్‌లో భారతీయాత్మను సాక్షాత్కరింపజేసిన దృశ్యం.




సౌభాగ్య మంత్రం: తమిళనాడు రాష్ట్ర శకటం ప్రదర్శించిన స్వయంసమృద్ధ భారత్.




వాటర్ మెట్రో.. 100 శాతం డిజిటల్ అవగాహన: స్వయం సమృద్ధ భారత్ కోసం స్వావలంబిత కేరళ.



మోటారు సైకిల్‌పై సైనిక సిబ్బంది అద్భుత విన్యాసం.







స్వాతంత్ర్య ఉద్యమంలో బెంగాల్ పోషించిన పాత్రను ప్రదర్శిస్తున్న రాష్ట్ర శకటం.




కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ శకట

# కాశీ-తమిళ సంగమం

## ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్‌ను ప్రతిబింబించే సజీవ రూపం



నరేంద్ర మోదీ
ప్రధానమంత్రి


***ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన భాష, ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన నగరం.. ఈ రెండింటి సంగమం ఎప్పుడూ అసాధారణమే. శతాబ్దాలుగా భారతీయుల మనసుల్లో ముద్రించబడిన ఈ బంధాన్ని సంబరంగా జరుపుకునే కార్యక్రమమే కాశీ–తమిళ సంగమం. లేక్క లేనంత మంది యాత్రికులు, పండితులు, సాధకుల కోసం తమిళనాడు నుంచి కాశీకి చేసే ప్రయాణం కేవలం భౌతిక ప్రయాణం మాత్రమే కాదు.. అది ఆలోచనల, భాషల, సజీవ సంప్రదాయాల ప్రయాణం. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్‌కు సజీవ ప్రతీకగా నిలిచిన కాశీ–తమిళ సంగమంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ప్రత్యేక వ్యాసాన్ని చదవండి....***

తమిళనాడు ప్రజలకు కాశీ, ఆ సంస్కృతితో ఉన్న అనుబంధం ఎంతో లోతైనది. కాశీలో బాబా విశ్వనాథుడు కొలువై ఉంటాడు. అలాగే తమిళనాడులో రామేశ్వరం ఉంది. తమిళనాడులోని టెంకాసిని దక్షిణ కాశీగా పిలుస్తారు.

1026 సంవత్సరంలో సోమనాథ్‌పై జరిగిన తొలి దాడికి వెయ్యేళ్లు పూర్తైన సందర్భాన్ని గుర్తు చేస్తూ కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సోమనాథ్ స్వాభిమాన పర్వ్‌లో పాల్గొనడానికి నేను పవిత్రమైన సోమనాథ్ భూమికి వెళ్లాను. చరిత్ర, సంస్కృతి, భారత ప్రజల అజేయ ఆత్మపై ఉన్న ఉమ్మడి గౌరవంతో ఐక్యమై దేశం నలుమూలల నుంచి ప్రజలు ఈ స్మరణ ఘట్టంలో పాల్గొనడానికి వచ్చారు. ఆ కార్యక్రమంలో, గతంలో సౌరాష్ట్ర–తమిళ సంగమం సందర్భంగా సోమనాథ్‌కు వచ్చి, కాశీ–తమిళ సంగమం సందర్భంగా కాశీని దర్శించిన కొందరిని నేను కలిశాను. ఇలాంటి వేదికలపై వారు వ్యక్తం చేసిన ప్రశంసలు నా హృదయాంతరాలను తాకాయి. అందుకే ఈ అంశంపై కొన్ని ఆలోచనలు పంచుకోవాలని అనిపించింది.

ఒక మన్ కీ బాత్ కార్యక్రమంలో, తమిళం నేర్చుకోకపోవడం నా జీవితంలో ఒక పెద్ద లోటు అని నేను చెప్పాను. అదృష్టవశాత్తూ, గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశం అంతటా తమిళ సంస్కృతిని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేయడానికి మన ప్రభుత్వానికి అనేక అవకాశాలు లభించాయి. అటువంటి ప్రయత్నానికి కాశీ–తమిళ సంగమం ఒక ప్రధాన ఉదాహరణగా చెప్పవచ్చు. మన సంస్కృతిలో, సంగమం లేదా కలయికకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈ దృక్కోణంలో చూస్తే, కాశీ–తమిళ సంగమం ఒక నిజంగా విశిష్టమైన కార్యక్రమంగా నిలుస్తుంది. ఇది భారతదేశంలోని అనేక

ప్రధానమంత్రి రాసిన వ్యాసం చదవడం కోసం 'క్యూఆర్' కోడ్ను స్కాన్ చేయండి







సంప్రదాయాల ప్రత్యేక గుర్తింపులను గౌరవిస్తూనే, వాటి సజీవ ఐక్యతను చాటి చెబుతుంది.

మరి ఇటువంటి సంగమాన్ని నిర్వహించడానికి కాశీ కంటే మెరుగైన ప్రదేశం ఇంకేముంటుంది? కాశీ అనాది కాలం నుండి నాగరికతకు ఒక మూలస్తంభంగా నిలిచింది... వేలాది సంవత్సరాలుగా, జ్ఞానం, మోక్షం కోసం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడికి వస్తున్నారు.

కాశీకి తమిళ ప్రజల సంస్కృతితో చాలా లోతైన సంబంధం ఉంది. కాశీలో బాబా విశ్వనాథుడు కొలువై ఉండగా, తమిళనాడులో రామేశ్వరం ఉంది. తమిళనాడులోని టెంకాశీని దక్షిణ కాశీ అని పిలుస్తారు. సాధువు కుమారగురుపరర్ స్వామిగళ్ తన ఆధ్యాత్మికత, పాండిత్యం, సంస్థల స్థాపన ద్వారా కాశీకి, తమిళనాడుకు మధ్య ఒక శాశ్వత బంధాన్ని ఏర్పరిచారు. తమిళనాడు గొప్ప వ్యక్తుల్లో ఒకరైన మహాకవి సుబ్రహ్మణ్య భారతి, కాశీలో మేధో వికాసానికి, ఆధ్యాత్మిక జాగృతికి ఒక వేదికను కనుగొన్నారు. ఇక్కడే ఆయన జాతీయవాదం మరింత బలపడింది. ఆయన కవిత్వం మరింతగా రాశారు. భారతదేశ ఐక్యత, స్వేచ్ఛ పట్ల ఆయన దార్శనికత మరింత స్పష్టమైన రూపాన్ని సంతరించుకుంది. ఈ సన్నిహిత బంధాన్ని చాటిచెప్పే ఇటువంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి.

కాశీ-తమిళ సంగమం మొదటిసారి 2022లో జరిగింది. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నేను పాల్గొన్నది నాకు గుర్తుంది. తమిళనాడు నుండి పండితులు, కళాకారులు, విద్యార్థులు, రైతులు, రచయితలు, వృత్తి నిపుణులు, మరెందరో కాశీ, ప్రయాగరాజ్, అయోధ్యలో పర్యటించారు.

తదుపరి ఏడాది సంగమాలలో ఈ ప్రయత్నం పరిధిని విస్తరించాయి. కొత్త ఇతివృత్తాలను, వినూత్న రూపాలను, లోతైన భాగస్వామ్యాన్ని నిరంతరం పరిచయం చేస్తూ, సంగమం తన మూల స్ఫూర్తిని నిలుపుకుంటూనే నిరంతరం పరిణామం చెందేలా చూడటమే దీని లక్ష్యం. 2023లో జరిగిన రెండవ ఎడిషన్‌లో, ప్రజలకు భాష ఒక అవరోధంగా మారకుండా ఉండేందుకు సాంకేతికతను పెద్ద ఎత్తున ఉపయోగించారు. మూడవ ఎడిషన్‌లో, భారతీయ విజ్ఞాన వ్యవస్థలపై దృష్టి సారించారు. అదే సమయంలో, విద్యాపరమైన చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంభాషణలలో ప్రజల అధిక భాగస్వామ్యం కనిపించింది. ఈ కార్యక్రమాలలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

కాశీ తమిళ సంగమం యొక్క నాల్గవ ఎడిషన్ 2025 డిసెంబర్ 2వ తేదీన ప్రారంభమైంది. ఎంచుకున్న ఇతివృత్తం చాలా ఆసక్తికరంగా ఉంది – 'తమిళం నేర్చుకుందాం'. ఇది కాశీ, ఇతర ప్రాంతాల ప్రజలకు అందమైన తమిళ భాషను నేర్చుకోవడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. ఇందుకోసం తమిళనాడు నుండి ఉపాధ్యాయులు వచ్చారు. కాశీ విద్యార్థులు చాలా చిరస్మరణీయమైన అనుభవాన్ని పొందారు!

ఈసారి కాశీ తమిళ్ సంగమంలో మరెన్నో ప్రత్యేక కార్యక్రమాలు చోటుచేసుకున్నాయి.

ప్రాచీన తమిళ సాహిత్య గ్రంథమైన తొల్కాప్పియం 4 భారతీయ భాషల్లోకి, 6 విదేశీ భాషల్లోకి అనువదించబడింది.

టెంకాశీ నుండి కాశీ వరకు 'సేజ్ అగస్త్య వెహికల్ ఎక్స్‌పెడిషన్ (సేవ్)' అనే ఒక ప్రత్యేక యాత్ర చేపట్టబడింది. మార్గమధ్యంలో కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన శిబిరాలు, డిజిటల్ అక్షరాస్యత శిబిరాలు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యాత్ర సాంస్కృతిక ఏకత్వ సందేశాన్ని వ్యాపింపజేసిన గొప్ప పాండ్య పాలకుడైన ఆది వీర పరాక్రమ పాండ్యుడికి నివాళులర్పించింది. నమో ఘాట్‌లో ప్రదర్శనలు, బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యా సంబంధిత సమావేశాలు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిగాయి.

కాశీ-తమిళ సంగమం గురించి నాకు అత్యంత సంతోషం కలిగించే విషయాలలో ఒకటి వేలాది మంది యువత భాగస్వామ్యం. ఇది మన మూలాలతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవాలనే మన యువశక్తిలోని అభిరుచిని తెలియజేస్తుంది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల సమయంలో వారి ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇది వారికి ఈ కార్యక్రమంలో పాల్గొనేవారికి సంగమంతో పాటు,

కాశీ యాత్రను చిరస్మరణీయంగా మార్చడానికి కూడా ప్రయత్నాలు జరిగాయి. తమిళనాడు నుండి ఉత్తరప్రదేశ్‌కు ప్రజలను తీసుకెళ్లడానికి భారతీయ రైల్వే ప్రత్యేక రైళ్లను నడిపింది. ముఖ్యంగా తమిళనాడులోని అనేక రైల్వే స్టేషన్లలో వారికి ఘన స్వాగతం పలికారు. రైలు ప్రయాణం మధురమైన పాటలు, సంభాషణలతో నిండిపోయింది.

ఈ సందర్భంగా, వివిధ కాశీ-తమిళ సంగమాలకు వచ్చిన ప్రతినిధులకు కాశీ, ఉత్తరప్రదేశ్ సోదర సోదరీమణులు చూపిన ఆప్యాయత, ఆతిథ్యాన్ని కూడా నేను అభినందించాలనుకుంటున్నాను. చాలా మంది కాశీ ప్రాంత వాసులు తమ ఇళ్లను తమిళనాడు నుండి వచ్చిన అతిథుల కోసం స్వాగతించారు. అతిథులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా ఉండే అనుభవాన్ని అందించడానికి స్థానిక యంత్రాంగం రేయింబవళ్లు పనిచేసింది. వారణాసి పార్లమెంట్ సభ్యుడిగా, నేను ఇంతకంటే గర్వపడలేను!

ఈసారి, కాశీ-తమిళ సంగమం ముగింపు కార్యక్రమం రామేశ్వరంలో జరిగింది. దీనికి భారత ఉప రాష్ట్రపతి, తమిళనాడు గర్వించదగ్గ పుత్రుడు అయిన తిరు సి.పి. రాధాకృష్ణన్ గారు విచ్చేసి ప్రసంగించారు. భారతదేశం యొక్క ఆధ్యాత్మిక గొప్పతనాన్ని, అలాంటి వేదికలు జాతీయ సమైక్యతను ఎలా పెంచుతాయో తెలుపుతూ ఆయన స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.

కాశీ తమిళ సంగమం సాంస్కృతిక అవగాహనను బలోపేతం చేయడం, విద్యారంగం, ప్రజల మధ్య మార్పిడిని పెంపొందించడం, నాగరికత తత్వాన్ని పంచుకునే దేశంలోని కొన్ని ప్రాంతాల మధ్య శాశ్వత బంధాలను సృష్టించడం వంటి అర్థవంతమైన ఫలితాలను అందించింది. రాబోయే కాలంలో, ఈ వేదికను మరింత ఉత్సాహంగా మార్చాలని కోరుకుంటున్నాం. ముఖ్యంగా, ఇది 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని మరింతగా పెంచింది. ఈ స్ఫూర్తి శతాబ్దాలుగా మన పండుగలు, సాహిత్యం, సంగీతం, కళ, వంటకాలు, వాస్తుశిల్పం, జ్ఞాన వ్యవస్థలు మరిన్నింటి ద్వారా వర్ధిల్లింది.

సంవత్సరంలో ఈ సమయం భారతదేశం నలుమూలల ప్రజలకు చాలా పవిత్రమైనది. ప్రజలు సంక్రాంతి, ఉత్తరాయణం, పొంగల్, మాఘ బిహు వంటి వివిధ పండుగలను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగలు సూర్యుడు, ప్రకృతి, వ్యవసాయంతో ముడిపడి ఉన్నాయి. ఈ పండుగలు ప్రజలను ఏకం చేస్తాయి. మన సమాజంలో సామరస్య స్ఫూర్తిని పెంపొందిస్తాయి. ఈ పండుగల సందర్భంగా ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన వారసత్వం, సామూహిక భాగస్వామ్యం ద్వారా జాతీయ ఐక్యతను మరింతగా పెంపొందించుకోవడానికి ఇవి మనకు స్ఫూర్తినిస్తాయని ఆశిస్తున్నాను.






# భారత్-జర్మనీ భాగస్వామ్యానికి ఊతమిస్తున్న పరస్పర సహకారం

***భారత్ - జర్మనీల మధ్య సంబంధం ద్వైపాక్షిక సహకారం నుండి భాగస్వామ్యంగా పరిణామం చెందింది. ఈ భాగస్వామ్యం ప్రపంచ శాంతి, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక ఆవిష్కరణలలో ఒక కీలకమైన స్తంభంగా మారింది. ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, నియమాల ఆధారిత అంతర్జాతీయ వ్యవస్థ, బహుపాక్షికవాదంపై నమ్మకం వంటి అంశాలు ఈ రెండు దేశాలను సహజ భాగస్వాములుగా మార్చాయి. జర్మనీ ఛాన్సలర్ రెండు రోజుల భారత పర్యటన సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి భవిష్యత్తుకు సంబంధించి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు...***

భారత్-జర్మనీ సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ జనవరి 12 నుండి 13 వరకు భారత్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా, అనేక ముఖ్యమైన అంశాలపై ఇరు దేశాల అధికారులు చర్చించారు. రెండు దేశాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. ఈ పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లో జరిగిన భారత్-జర్మనీ సిఇఓ ఫోరం సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ, ఛాన్సలర్ మెర్జ్ తన మొదటి ఆసియా పర్యటనకు భారతదేశాన్ని తన గమ్యస్థానంగా ఎంచుకున్నారని అన్నారు. ఇది జర్మనీ యొక్క వైవిధ్యీకరణ వ్యూహంలో భారతదేశం యొక్క ప్రధాన పాత్రను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. రక్షణ రంగంలో రెండు పెద్ద ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థలైన భారత్, జర్మనీ కీలకమైన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో సహకారాన్ని మరింతగా పెంచుతాయి. రెండు దేశాలు సెమీకండక్టర్లలో పరస్పర భాగస్వాములు. పవర్ ఎలక్ట్రానిక్స్, బయోటెక్, ఫిన్‌టెక్, ఫార్మాస్యూటికల్స్, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ భద్రత వంటి రంగాలలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి. భారత్-జర్మనీ భాగస్వామ్యం పరస్పరం ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా ప్రపంచానికి కూడా మంచిది. గ్రీన్ హైడ్రోజన్, సౌర, వాయు, బయో ఇంధనాలలో భారతదేశం

## సమావేశంలో చర్చించిన అంశాలు

**రక్షణ- భద్రత, వాణిజ్యం -ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణ, సైన్స్ -పరిశోధన, హరిత, స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యం/పునరుత్పాదక శక్తి, ఇండో-పసిఫిక్, అనుసంధానత, ప్రపంచ సమస్యలు, విద్య, నైపుణ్య అభివృద్ధి, సంస్కృతి వంటి అంశాలను వివరంగా చర్చించారు.**

ప్రపంచ అగ్రగామిగా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. ఇది సౌర ఘటాలు, ఎలక్ట్రోలైజర్లు, బ్యాటరీలు, విండ్ టర్బైన్లు వంటి రంగాలలో జర్మనీ సంస్థలకు తయారీ రంగంలో పెద్దఎత్తున అవకాశాలను అందిస్తోంది. భారతదేశం కృత్రిమ మేధస్సు కోసం సమగ్ర దృష్టిని కలిగి ఉంది. జర్మన్ ఏఐ వ్యవస్థను దానితో అనుసంధానించబడినప్పుడు, మనం మానవ-కేంద్రీకృత డిజిటల్ భవిష్యత్తును నిర్ధారించుకోవచ్చు అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

జర్మనీ ఛాన్సలర్ మెర్జ్ తో సంయుక్త సమావేశం తరువాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జర్మనీతో తన స్నేహపూర్వక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి భారత్ పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. గత సంవత్సరం, భారత్, జర్మనీ

**క్లుప్తంగా...**

- క్రీడా రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి నిర్దిష్ట చర్యలు తీసుకున్నారు.
- విద్యా రంగంలో కొత్త భాగస్వామ్యాలను సృష్టించే ఉన్నత విద్య కోసం సమగ్ర రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేయడానికి ఒక ఒప్పందం కుదిరింది.
- జర్మన్ విశ్వవిద్యాలయాలు భారతదేశంలో తమ క్యాంపస్‌లను తెరవడానికి ఆహ్వానించారు.
- జర్మనీ భారతీయ పౌరులకు వీసా రహిత ప్రయాణాన్ని ప్రకటించింది.
- జర్మనీ గుజరాత్‌లోని లోథాల్‌లో నిర్మిస్తున్న నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌తో సహకరిస్తుంది.
- గుజరాత్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం సాంప్రదాయ వైద్య రంగంలో జర్మనీతో తన సహకారాన్ని విస్తరిస్తుంది.



*జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సబర్మతి ఆశ్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, పతంగుల పండుగలో పాల్గొన్నారు.*

తమ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సంవత్సరం, రెండు దేశాలు 75 సంవత్సరాల దౌత్య సంబంధాలను నిర్వహించాయి.

ఈ ఇరు దేశాలు సాధించిన మైలురాళ్ళు కేవలం కాలక్రమేణా సాధించిన విజయాలు మాత్రమే కాదు. అవి మన ఉమ్మడి ఆశయాలు, పరస్పర విశ్వాసం, నిరంతరం బలోపేతం అయ్యే సహకారానికి చిహ్నాలు. పెరుగుతున్న వాణిజ్యం, పెట్టుబడుల సంబంధాలు రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త శక్తినిచ్చాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఇదివరకు ఎప్పుడూ లేనంతగా అత్యున్నత స్థాయి చేరుకుని, $50 బిలియన్లను దాటింది.

పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్, జర్మనీ ఒకే విధమైన ప్రాధాన్యతలను పంచుకుంటున్నాయి. ఈ రంగంలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి రెండు దేశాలు ఇండో-జర్మన్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను స్థాపించాలని నిర్ణయించాయి. ఇది జ్ఞానం, సాంకేతికత, ఆవిష్కరణల కోసం ఒక సంయుక్త వేదికగా పనిచేస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ఇరు దేశాల సంస్థలు చేపట్టనున్న కొత్త మెగా ప్రాజెక్ట్ భవిష్యత్ ఇంధన రంగంలో గేమ్-చేంజర్‌గా నిలవనుంది. అలాగే, రక్షణ పరిశ్రమల మధ్య సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఒక రోడ్‌మ్యాప్‌పై కూడా రెండు దేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ఇది సహ అభివృద్ధి, సహ ఉత్పత్తికి కొత్త అవకాశాలను కల్పిస్తుంది.

భారతదేశ ప్రతిభావంతులైన యువత జర్మన్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నారు. గ్లోబల్ స్కిల్ పార్టనర్‌షిప్‌పై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన దీనికి నిదర్శనం. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ నిపుణులు సేవలందించే వ్యవస్థను సులభతరం చేస్తుంది. రెండు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రభావం ప్రపంచ వేదికపై కూడా కనిపిస్తుంది. ఘనా, కామెరూన్, మలావి వంటి దేశాలలోని ఉమ్మడి ప్రాజెక్టులు త్రైపాక్షిక అభివృద్ధి భాగస్వామ్యాలు ప్రపంచానికి విజయవంతమైన నమూనా అని నిరూపిస్తున్నాయి. గ్లోబల్ సౌత్‌లోని దేశాల అభివృద్ధి కోసం రెండు దేశాలు తమ ఉమ్మడి ప్రయత్నాలను కొనసాగించాలని నిర్ణయించాయి. దీని కోసం వారు సంప్రదింపుల యంత్రాంగాన్ని ప్రారంభించనున్నారు. ఉక్రెయిన్, గాజాతో సహా అనేక అంతర్జాతీయ ప్రాంతీయ అంశాలపై ఇరు దేశాలు కూలంకషంగా చర్చించాయి. భారతదేశం ఎల్లప్పుడూ అన్ని సమస్యలు, వివాదాల శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తుందని ప్రధాని అన్నారు. ఈ దిశలో జరుగుతున్న అన్ని ప్రయత్నాలకు మద్దతు కూడా ఇస్తుందని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి తీవ్రమైన ముప్పు అని ఇరు దేశాలు అంగీకరించాయి. భారత్- జర్మనీ పూర్తి ధృఢ సంకల్పంతో ఉగ్రవాదంపై పోరాడుతూనే ఉంటాయి. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచ సంస్థలలో సంస్కరణలు కీలకమని రెండు దేశాలు అంగీకరించాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణల కోసం జీ4 ద్వారా మా సంయుక్త ప్రయత్నాలు ఈ ఆలోచనకు నిదర్శనమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.



**Narendra Modi**
@narendramodi

अद्भुत जोश और बेमिसाल जज्बे से भरी हमारी युवा शक्ति सशक्त और समृद्ध राष्ट्र के लिए संकल्पबद्ध है। विकसित भारत यंग लीडर्स डायलॉग में देशभर के अपने युवा साथियों से संवाद को लेकर बेहद उत्सुक हूं। इस कार्यक्रम में 12 जनवरी को आप सभी से मिलने वाला हूं।



**Rajnath Singh**
@rajnathsingh

एक सुरक्षित और स्वच्छ समुद्र ही सुरक्षित व्यापार, सुरक्षित जीवन और सुरक्षित पर्यावरण की गारंटी देता है। ऐसे में 'समुद्र प्रताप' जैसे प्लेटफॉर्म समुद्री सुरक्षा को प्रभावी रूप से सुनिश्चित करते हैं।



**Amit Shah**
@AmitShah

BSL-4 लैब के बनने के बाद खतरनाक वायरस के सैंपल जांचने के लिए हमारी विदेशों पर निर्भरता खत्म होगी और इससे जांच में भी तेजी आएगी।



**Nitin Gadkari**
@nitin_gadkari

देश में जल्द ही शुरु होगी 'कैशलेस ट्रीटमेंट' योजना : रोड एक्सिडेंट घटना में जान बचाने के लिए होगी मददगार।

#RoadSafety #SadakSurakshaAbhiyaan #सड़कसुरक्षाअभियान



**Dharmendra Pradhan**
@dpradhanbjp

'विश्व हिंदी दिवस' पर सभी हिंदी प्रेमियों को हार्दिक शुभकामनाएं।

हिंदी केवल संवाद का माध्यम नहीं, भारत की आत्मा, संवेदना और सांस्कृतिक एकता की अभिव्यक्ति है। इसकी सरलता और व्यापकता ने सदैव विविधताओं से भरे भारत को भावनात्मक रूप से जोड़े रखा है।



**Giriraj Singh**
@girirajsinghbjp

माननीय प्रधानमंत्री जी के नेतृत्व में मज़बूत नीतिगत सुधार, बढ़ती खपत और बेहतर आर्थिक संकेतकों के असर से भारत की ग्रोथ तेज़ हुई है।

Q2 में शानदार प्रदर्शन के बाद पूरे साल की GDP ग्रोथ का अनुमान बढ़ाकर करीब 7.6%, और आगे भी रफ़्तार बने रहने की उम्मीद है।

# India, Germany to boost ties in defence, trade, critical tech

## Modi Hosts Merz In Guj, 19 Pacts Formalised

As PM Modi hosted German Chancellor Friedrich Merz for bilateral talks in Ahmedabad, the two countries agreed to significantly boost their defence, trade and critical and emerging technology ties with the formalisation of 19 agreements. There were eight other announcements meant to ramp up cooperation in areas ranging from people-to-people contact to Indo-Pacific and green development, including visa-free transit for Indian passport-holders through Germany.

Amongst the highlights was a joint declaration of intent on strengthening bilateral defence industrial cooperation with Modi saying both sides will also work on a roadmap to enhance cooperation between their defence industries, opening new opportunities for co-development and co-production.

"The growing cooperation in defence and security is a symbol of our mutual trust and shared vision. I express my heartfelt gratitude to Chancellor Merz for simplifying processes related to defence trade," said Modi. Four pacts were inked to boost cooperation in critical and emerging tech, including semiconductors and critical minerals. TNN



PM Modi and German Chancellor Friedrich Merz fly a kite during the International Kite Festival at Sabarmati riverfront in Ahmedabad

▶Slam terror attacks, P 14

# India's youth must resolve to free the nation from mindset of slavery: Modi

HT Correspondent
letters@hindustantimes.com

**NEW DELHI:** Every youth of the country must resolve to take the nation out of the mentality of slavery, Prime Minister Narendra Modi said on Monday as he urged the youth to rid the nation of colonial-era education policies and move towards meeting the goal of a Developed India.

Addressing the concluding session of Viksit Bharat Young Leaders Dialogue, Modi urged the youngsters to draw inspiration from the teachings of Swami Vivekananda, who spoke about the purpose of our life; the sentiment of nation first; and how our efforts should be oriented towards ensuring the best for the country.

"In all these aspects he showed us the way. While remembering him every year on January 12, we organise the National Youth Day and the day was chosen as the date for the Viksit Bharat young leaders dialogue...," he said.

He further slammed British reformer Thomas Macaulay's colonial-era policies for trying to sow the seeds of inferiority among Indians toward their own heritage, products, and capabilities. "We have to undo the sins from 200 years ago when Macaulay introduced an education system that instilled a sense of slavery in our people...," he said.



Prime Minister Narendra Modi

Recalling the period before 2014 as an era of policy paralysis, excessive red tape, and limited opportunities for youth, the PM highlighted how young people then faced cumbersome procedures for jobs, exams, and starting businesses, with delays in decision-making and poor implementation of policies.

"The chain of changes and reforms that we started in the past decade... has now become the Reform Express. At the centre of these reforms is our youth power. Therefore, every youth of the country must resolve to take the nation out of the mentality of slavery," he said.

"There were too many restrictions for the youth. They had to run around for signatures to get the certificates attested for taking exams... Banks sought guarantees for giving loans for small businesses and this was a reality till about a decade ago," he added.

The PM said while the world was focussing on start ups, there was no such discussion in India. "There were very few discussions in India about start-ups. There were less than 500 registered start-ups till 2014... the youth couldn't show their talent. We chose a different path because we have faith in the talent of the young..." he said.

The PM said there were places where only the government could operate till a few years ago.

"...Only Isro had the responsibility of taking the space sector ahead. However, we opened up the space sector to private companies, and today there are over 300 startups in this industry. Remarkably, in a short span of time, one such startup, Skyroot Aerospace, developed and launched their own rocket, Vikram S," he said.

Citing the example of the defence sector and said, "Defence Sector was earlier dependent on government companies. Our government changed this and doors were opened for startups in India's defence ecosystem. Youth benefited from this. Today, more than 1000 defence startups are operating in India. If one is building drones, the other is making an anti-drone system. If one is building an AI camera, the other is working on robotics. Digital India has built a new community of creators in India. India is witnessing the development of Orange Economy."



SOMNATH SWABHIMAN PARV

# India Will Raise its Glory to New Heights, says PM

History of Somnath is not a history of defeat, but one of victory and reconstruction: Modi

DP Bhattacharya

[illegible]

> Should we not remember the valour of our ancestors? Should we not draw inspiration from their deeds of courage? It is the history of the valour of our ancestors, of their sacrifice and dedication

# Gen Z is full of creativity: PM

PRESS TRUST OF INDIA
New Delhi, January 12

**PRIME MINISTER NARENDRA** Modi on Monday said India's Gen Z is full of creativity and with innovative ideas, energy and purpose, the country's youth is at the forefront of nation-building.

Addressing the concluding session of Viksit Bharat Young Leaders Dialogue (VBYLD) in New Delhi in which he interacted with youngsters from across India and abroad, Modi said this initiative, in a short span of time, has grown into a significant platform where young people actively engage in shaping the nation's direction.

"Every year on January 12, we celebrate the National Youth Day in honour of Swami Vivekananda, whose life and teachings continue to inspire




PM Narendra Modi addresses the concluding session of Viksit Bharat Young Leaders Dialogue 2026 on Monday ANI

Leaders Dialogue was established," he said.

Modi said the central government rolled out successive schemes with a clear focus on

momentum in India subsequently.

"With innovative ideas, energy and purpose, Yuva Shakti is at the forefront of nation-building," he said.

The prime minister said India is experiencing remarkable growth in the Orange Economy, rooted in culture, content and creativity.

"Over the past decade, the series of reforms we began has now turned into a Reform Express. At the heart of these reforms is our Yuva Shakti," he said.

The Viksit Bharat Young Leaders Dialogue is a national platform designed to facilitate structured engagement between India's youth and national leadership.

The dialogue, being held from January 9 to 12, has witnessed participation from over

# Stay united, defeat those trying to divide us: Modi

Vrinda Tulsian and Maulik Pathak
letters@hindustantimes.com

**VERAVAL/AHMEDABAD:** Prime Minister Narendra Modi on Sunday warned against appeasement politics and whitewashing history, saying those who opposed the reconstruction of the Somnath Temple were still active today, even as he asserted that India was witnessing an era of unprecedented certainty and political stability in an uncertain world.

The PM spoke at two separate events in his home state of Gujarat – first addressing the Somnath Swabhiman Parv at Prabhas Patan, where he said repeated attacks on the Somnath temple over centuries could not be explained as acts of economic plunder alone, arguing that if loot had been the sole motive, the assaults would have stopped after the first invasion a thousand years ago.



PM Narendra Modi at the Somnath Temple on Sunday. ANI

Kutch region in Rajkot city, saying the world's fastest-growing large economy was fast marching towards becoming the third-largest economy soon.

"Those forces which had opposed the reconstruction of the Somnath temple are still present in our country and they are very much active. Instead of

Prabhas Patan.

"That is why we need to remain alert and united. We have to make ourselves more powerful to defeat such forces which are conspiring to divide us," he added.

He was addressing a gathering of saints, priests, elected representatives and devotees

**భారత తీర రక్షక దళం 50వ వ్యవస్థాపక దినోత్సవం: 01 ఫిబ్రవరి 2026**

# సముద్ర ప్రతాప్

## సముద్రాల్లో భారత స్వావలంబన శౌర్యం

*భారత కోస్ట్ గార్డ్ ఫిబ్రవరి 1, 2026న తన 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సంవత్సరం నిర్వహించుకునే వేడుక ప్రత్యేకమైనది. ఎందుకంటే భారతదేశపు నమ్మకమైన సముద్ర బలగమైన భారత కోస్ట్ గార్డ్, తన అతిపెద్ద, దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన కాలుష్య నియంత్రణ నౌక 'సముద్ర ప్రతాప్'ను తన సేవల్లోకి చేర్చుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జనవరి 5, 2026న గోవాలో 'సముద్ర ప్రతాప్'ను భారత తీర రక్షక దళంలోకి ప్రవేశపెట్టారు. ఈ నౌక ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీక, భారత తీర రక్షక దళం యొక్క పెరుగుతున్న బలాన్ని ప్రదర్శిస్తుంది...*

### ఆధునిక సదుపాయాలతో మెరుగైన భారత సముద్ర సామర్థ్యం

'సముద్ర ప్రతాప్' అనేది సముద్ర కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి భారత తీర రక్షక దళం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొదటి నౌక.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంని బద్ధతనుఈ నౌకలో 30 మి.మీ. సీఆర్ఎన్-91 గన్, సమీకృత ఫైర్ కంట్రోల్ వ్యవస్థతో కూడిన రెండు 12.7 మి.మీ. స్థిరీకరించిన రిమోట్-కంట్రోల్డ్ గన్స్ ఉన్నాయి.

**114.5** మీటర్ల పొడవు | **16.5** మీటర్ల వెడల్పు

**22+** నాట్ల వేగం

**4,200** టన్నుల బరువు




భారత తీర రక్షక దళ నౌక 'సముద్ర ప్రతాప్' ప్రారంభించడం అనేక కారణాల వల్ల విశేషమైనది. ఇది స్వావలంబనపై మన దృష్టిని మరింత బలోపేతం చేయడమే కాకుండా, మన భద్రతా వ్యవస్థను పటిష్టం చేస్తుంది, స్థిరత్వం పట్ల మన కలిగిన ప్రతిబింబిస్తుంది.

నరేంద్ర మోదీ, *ప్రధానమంత్రి*




న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI NO.: DELTEL/2020/78829 FEBRUARY 1-15, 2026

RNI Registered No DELTEL/2020/78829 (Publishing Date: January 19,2026 Pages-56)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003